ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

fb/prajasakti | Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajamahendravaram, Srikakulam, ongole and Ananthapuramu | www.prajasakti.com

సంపుటి : 37 సంచిక : 226 | విజయవాడ, బుధవారం 16 ఆగస్టు 2017 | 12 + 14 పేజీలు వెల : 4.00

నాలుగు వేల ఎకరాలు వేలం

- రాజధానికి భూమే పెట్టుబడి
- సిద్ధమవుతున్న విధి విధానాలు
- అంతర్జాతీయ కంపెనీలకే అవకాశాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో నాలుగు వేల ఎకరాల అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమైంది. వేలం పద్ధతిలో అంతర్జాతీయ కంపెనీలకు వీటిని విక్రయించనుంది. విద్యా సంస్థలు, ఆస్పత్రులు ఏర్పాటైన తరువాత భూమి విలువ పెరిగితే, 2019కి ముందే భూములు అమ్మేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇలా వచ్చే ఆదాయాన్ని రాజధానికి ఖర్చు పెట్టాలని చూస్తోంది. రాజధాని నిర్మాణానికి రూ.30 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. వివిధ సంస్థలకు భూముల అమ్మకాల ద్వారా వచ్చే నిధులు పోను ఈ అంచనాలో ఇంకా రూ.7500 కోట్లు లోటు ఉంటుందని లెక్కతేల్చారు. ఈ లోటు భర్తీకి రాజధాని భూములనే వనరుగా ప్రభుత్వం వినియోగిస్తోంది. ఈ భూమిని దేశవాళీ సంస్థలకు కాకుండా అంతర్జాతీయ సంస్థలకే విక్రయించాలని నిర్ణయించారు. అంతర్జాతీయ సంస్థల అర్హతలుంటే దేశవాళీ సంస్థలైనా కొనుగోలు చేసుకోవచ్చనేది వేలంలో షరతుగా ఉంటుందంటున్నారు.

రాజధాని అమరావతికి ఇంతవరకు ప్రభుత్వం 29 వేల ఎకరాలను సమీకరించింది. మరో 15 వేల ఎకరాలు వివిధ దశల్లో ఉంది. ఇంకా రాజధానికి ఆనుకుని సిఆర్‌డిఏ పరిధిలోని 75 వేల ఎకరాలు తమకు ఇవ్వాలని కేంద్ర అటవీశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆ ఫైలును తిరస్కరించింది. అంత భూమిని బదలాయించడం సాధ్యం కాదని తేల్చి చెప్పేసింది. దీంతో 33 వేల ఎకరాలన్నా ఇవ్వాలని కోరుతూ మరో లేఖ రాసింది. కేంద్రం దాన్ని ఇచ్చేందుకు కొంత సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంతో భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని సిఆర్‌డిఏకు సూచించింది. రాజధాని నగరంలోకి పెద్ద పెద్ద సంస్థలన్నీ వస్తే భూమి విలువ అనూహ్యంగా పెరుగుతుందని, ఈ నేపథ్యంలో అమ్మకాలు సాగించడం ద్వారా ఆదాయం పెద్ద ఎత్తున సమకూరుతుందని సిఎం ఇటీవల జరిగిన రాజధాని ప్రాధికార అభివృద్ధి సంస్థ సమావేశంలో చర్చించారు. 2019 నాటికి పరిపాలన భవనాలను పూర్తి చేయాలని లక్ష్యంగా చేసుకుని, భూ వేలాన్ని ముందుకు తెచ్చారు. కేంద్రం నిధులిచ్చినా ఇవ్వకపోయినా ఈ నిర్మాణాలకు అడ్డులేకుండా ఆర్థిక వనరులు సమకూర్చుకునే ప్రయత్నంగా పలువురు ఈ వేలాన్ని భావిస్తున్నారు. భూ సమీకరణ (పూలింగు) మొదలుపెట్టిన సమయంలో రైతుల నుండి తీసుకునే ప్రతి సెంటునూ ప్రజావసరాలకోసం వినియోగిస్తామని సిఎం పదేపదే ప్రకటించారు. అయితే రైతుల భూములతో రియల్ ఎస్టేట్ మిగతా 11లో



తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రెండు నెలల్లో నిరుద్యోగ భృతి

71వ స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుపతి ప్రతినిధి

రాష్ట్రంలో రెండు నెలల్లో నిరుద్యోగ భృతిని కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. వివిధ కారణాల రీత్యా వాయిదా పడుతూ వస్తున్న 'అన్న' క్యాంటీన్లనూ దసరాకల్లా ప్రారంభిస్తామన్నారు. అయితే ఉపాధి వచ్చిన తర్వాత నిరుద్యోగ భృతిని నిలిపేస్తామని చెప్పారు. 71వ స్వాతంత్ర్య వేడుకలకు తిరుపతి తారకరామ స్టేడియం వేదికయ్యింది. మంగళవారం ఉదయం 9 గంటలకు జెండాను ఆవిష్కరించిన అనంతరం పోలీసు కవాతు, 74 మంది పోలీసులకు, 22 మంది ఉన్నతాధికారులకు మెడల్స్, పురస్కారాలు, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, శకటాల ప్రదర్శన అనంతరం దాదాపు గంటా 20 నిమిషాలపాటు చంద్రబాబుమాట్లాడారు. తొలుత మిగతా 11లో

స్ఫూర్తి నింపిన కవాతు

ప్రజాశక్తి - తిరుపతి ప్రతినిధి

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీసు శాఖతోపాటు ఎన్‌సిసి, సైనిక్ స్కూలు, స్కౌట్స్ అండ్ గైడ్స్, ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఎపిఎస్‌పి, ఎపి రెడ్‌క్రాస్, ఎపి సోషల్‌వెల్ఫేర్ సిబ్బంది నిర్వహించిన కవాతు స్ఫూర్తి నింపేలా సాగింది. కవాతు సాగుతున్నంత సేపూ కరతాళ ధ్వనులు మారుమ్రోగాయి. మొదటి విజయనగరానికి చెందిన 5వ బెటాలియన్ కమాండర్‌గా జె.చెన్నకేశవులు, 6వ బెటాలియన్ కమాండర్‌గా మంగళగిరికి చెందిన ఎ.గణేష్, 16వ బెటాలియన్ కమాండర్‌గా విశాఖపట్నానికి చెందిన గణపతి వ్యవహరించారు. తమిళనాడు స్టేట్ పోలీసు కమాండర్‌గా మిగతా 2లో



స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎర్రకోట నుండి ప్రసంగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

నవ భారత్ దిశగా అడుగులు

ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : నవ భారత్ నిర్మాణం దిశగా దేశం అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. నవ భారత్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవం దేశ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుందన్నారు. ఆ నాటికి అంటే 2022 నాటికి దేశం నవభారత్‌గా రూపుదిద్దుకుంటుందన్నారు. దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ వారినుద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయులను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. మనందరం కలిసి దేశంలో ఒక సానుకూల మార్పు తీసు కురావాలని చెప్పారు. సర్జికల్ దాడులను ప్రస్తావిస్తూ దేశ భద్రతకు ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. సర్జికల్ మిగతా 11లో

స్వాతంత్ర్య దినోత్సవాన స్వేచ్ఛకు సంకెళ్లు

- త్రిపుర సిఎం ప్రసంగ ప్రసారానికి దూరదర్శన్ నిరాకరణ
- అప్రకటిత ఎమర్జెన్సీ : సిపిఎం

అగర్తలా: అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సంపాదించిన స్వేచ్ఛకు స్వాతంత్ర్య దినోత్సవం నాడే సంకెళ్లు పడ్డాయి. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా త్రిపుర రాష్ట్ర ప్రజలనుద్దేశించి సిఎం మాణిక్ సర్కార్ చేసిన ప్రసంగాన్ని ప్రసారం చేసేందుకు దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలు నిరాకరించాయి. అదే సమయంలో కేరళలోని ఓ పాఠశాలలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ మిగతా 10లో

ప్రతి ఏడాదీ ఒక ప్రాజెక్టు

- పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రారంభ సభలో సిఎం

2

బియ్యం వదులుకోండి!

- లబ్ధిదారులపై సర్కారు ఒత్తిడి
- కుదరదంటే తెల్లకార్డు రద్దు
- సంక్షేమ పథకాలకే పరిమితం
- గుట్టుచప్పుడు కాకుండా ఆదేశాలు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

గ్యాస్ సబ్సిడీ వదులుకోవాలంటూ వినియోగదారులపై కేంద్ర సర్కారు ఒత్తిడి తెచ్చిన విధంగానే తెల్లకార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించనుంది. సంక్షేమ పథకాలు కావాలంటే తెల్లరేషన్‌కార్డుపై సరఫరా చేసే బియ్యంను వదులుకోవాలని లబ్ధిదారులకు షరతు విధించనుంది. రాష్ట్ర సర్కారు అనుసరించే ఈ వైఖరితో ఇప్పటిదాకా బియ్యం కార్డులుగా సాధారణ ప్రజానీకంలో చలామణీ అయిన తెల్లకార్డులు కేవలం సంక్షస్త్రమ పథకాలకే పరిమితం కానుంది. బడుగుల నెత్తిన మరో పిడుగులా మారనున్న ఈ నిర్ణయాన్ని గుట్టు చప్పుడు కాకుండా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. సబ్సిడీ భారాన్ని తగ్గించుకునేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం లేవీని పూర్తిగా ఎత్తేసింది. దీంతో రాష్ట్ర మిగతా 11లో



బాలుడుని రక్షించేందుకు ప్రత్యామ్నాయ బావిని తవ్వుతున్న అధికారులు. (ఇన్‌సెట్లో) బోరుబావిలో పడ్డ చంద్రశేఖర్

మళ్లీ నోరు తెరిచిన బోరు

- బావిలో పడ్డ బాలుడు
- గుంటూరు జిల్లా ఉమ్మడివరంలో ఘటన

ప్రజాశక్తి-వినుకొండ/గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇటీవల తెలంగాణలో బోరుబావిలో పడి ప్రాణాలు వదిలిన చిన్నారి ఉదంతం మరవక ముందే గుంటూరు జిల్లాలో మరో బోరు బావి నోరు తెరిచింది. తల్లి చిన్నపాటి ఏమరుపాటు కారణంగా రెండేళ్ల కుమారుడు బోరుబావిలో పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. దాదాపు 15 అడుగుల లోతులో చిక్కుకుపోయాడు. చిన్నారిని రక్షించడానికి రాత్రి ఒంటి గంట ప్రాంతంలో కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. వర్షం రావడం, సమాంతరంగా తవ్విన బావిలో రాయి అడ్డం రావడం సహాయచర్యలకు ఆటంకంగా మారాయి. వినుకొండ మండలం ఉమ్మడివరంలో మంగళవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన అనుమూల మూడి మలికార్జునరావు భార్య అనూష తన రెండేళ్ల కుమారుడు చంద్రశేఖర్‌ను మిగతా 11లో

శుభ్రంగా ఉండరు... చదువురాదు

దళితులపై మంత్రి ఆదినారాయణ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు



ప్రజాశక్తి-జమ్మలమడుగు టౌన్

'దళితులు శుభ్రంగా ఉండరు ... వారికి చదువు కూడా రాదు ... కానీ వారే సూపరింటెండెట్లు అయిపోతారు' అని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కడప జిల్లా జమ్మలమడుగులోని ప్రభుత్వాసుపత్రిని ఆయన సందర్శించారు. సూపరింటెండెంట్ రామేశ్వరుడు అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల నుద్దేశించి ఒక్కసారిగా అనుచిత వ్యాఖ్యలు చేశారు. దళితులు శుభ్రంగా ఉండరు. వారికి చదువురాదు అంటూ మాట్లాడిన ఆయన అంతటితో ఆగలేదు. రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రస్తావించారు. 'ఏదోలే వెనుకబడ్డారని అప్పట్లో ఓ పదేళ్లు అంబేద్కర్ వల్ల రిజర్వేషన్లు వచ్చాయి. పదేళ్లు పోయాయి. 70 ఏళ్లు పూర్తయ్యాయి. అయినా ఇంకా రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. ఎన్ని వసతులు కల్పించినా దళితులు మారరు.' అని అన్నారు. దళితులనుద్దేశించి ఇన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తరువాత చివర్లో దళితుల్లో మార్పు రావాలని, వారిలో మార్పు వచ్చేంతవరకు సమాజం అభివృద్ధి చెందదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారిలో ఎస్సీ, ఎస్టీలే అధికంగా ఉన్నారని తెలిపారు.

విలేకరులపైనా చిందులు!

దళితులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆది విలేకరులపైనా తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. అరకొర చదువులు చదువుకుని విలేకరులుగా వస్తారన్నారు. మేము చెప్పేది రాయరని, మిడిమిడి జ్ఞానంతో వార్తలు రాస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షనేత జగన్‌మోహన్‌రెడ్డి ఒక మూర్ఖుడని, ఆయన చెప్పిన మాటలు వినొద్దని విలేకరులకు సూచించారు. కోతులు చెప్పే మాటలు పాత్రికేయులు రాయవద్దన్నారు. దళితులు చదువుకోవాలని, మారాలని, అప్పుడే వారు అభివృద్ధి చెందుతారని చివర్లో పేర్కొనడం గమనార్హం.

నోరు అదుపులో పెట్టుకోవాలి : కెవిపిఎస్

రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యాలను కెవిపిఎస్ ఖండించింది. దళితులకు చదువు రాదని, వారికి శుభ్రత తెలియదని, అందుకే వారు వెనుకబడ్డారన్నారని మాట్లాడటం సరికాదని, మంత్రి నోరు అదుపులో పెట్టుకోవాలని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి నోటిని ఫినాయిల్‌తో శుభ్రం చేసుకోవాలన్నారు. జర్నలిస్టుల పట్ల చేసిన వ్యాఖ్యాలను ఆయన ఖండించారు. ఇంత అహంకార మంత్రిని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యాలకు నిరసనగా ఆయన దిష్టి బొమ్మలను అన్ని జిల్లా పట్టణ, మండల కేంద్రాల్లో దహనం చేయాలని పిలుపునిచ్చారు.

'బ్లూవేల్'పై వేటు

- లింక్‌లు తొలగించాలని సామాజిక వెబ్‌సైట్లకు ఆదేశం

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పిల్లల ఆత్మహత్యకు దారి తీస్తున్న 'బ్లూవేల్ ఛాలెంజ్' అనే ఆన్‌లైన్ గేమ్‌పై వేటు పడింది. ఈ గేమ్‌కు సంబంధించిన వెబ్ లింక్‌లను తొలగించాలని గూగుల్ సహా పలు సామాజిక మాధ్యమాలు, వెబ్‌సైట్లకు కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇటీవల బ్లూవేల్ గేమ్ ఆడుతూ ముంబయి, పశ్చిమబెంగాల్‌లోని మిద్నాపూర్‌ల్లో ఇద్దరు చిన్నారులు ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటి శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ సూచన మేరకు అంతర్జాల దిగ్గజాలు గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, మైక్రోసాఫ్ట్, యాహూలాకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ శుక్రవారం లేఖ రాసినట్లు అధికారులు తెలిపారు. "బ్లూవేల్ ఛాలెంజ్ గేమ్ ఆడుతూ చిన్నారులు ఆత్మహత్య చేసుకున్న ఘటనలు మన దేశంలో చోటుచేసుకున్నాయి. దీంతో బ్లూవేల్ లేదా ఆ తరహా గేమ్‌లకు సంబంధించిన లింక్‌లు, సాఫ్ట్‌వేర్లు తొలగించండి" అని ఆ లేఖలో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు.

అసలు ఈ గేమ్ ఏంటి?

ఆన్‌లైన్‌లో ఆడే ఈ గేమ్‌లో అడ్మినిస్ట్రేటర్ ఇచ్చే టాస్క్‌లను 50 రోజుల్లో పూర్తి చేయాలి. చివరి టాస్క్‌లో భాగంగా ప్రమాదకరమైన టాస్క్‌ను పూర్తి చేయాల్సి వస్తుంది. అంటే ఉరివేసుకోవడమో, గోడ మీద నుంచి దూకడమో, చెట్టుకి వేళ్లాడమో వంటివి చేయాలి. అంతేగాక వాటికి సంబంధించిన ఫొటోలను అప్‌లోడ్ చేస్తేనే గేమ్‌లో అన్ని దశలు పూర్తి అయినట్లుగా చూపిస్తుంది. ఇటీవల కేరళ సిఎం పినరయి విజయన్ కూడా ఈ గేమ్‌ను నిషేధించాలని కోరారు.

మత సంకుచిత్వం ప్రమాదకరం

- కేరళ సిఎం పినరయి విజయన్

10

చర్చలతోనే జల వివాదాలకు తెర

- ఎట్ హోమ్‌లో గవర్నర్ సూచన

2

'వంశధార' పనులు అడ్డగింత

8



ప్రజ్ఞ

1. భూమిపై అతిపెద్ద అగ్నిపర్వతాల ప్రాంతాన్ని ఎక్కడ కనుగొన్నారు?
2. 2014-16లో ఎల్‌నినో ఎంత కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేసింది?
3. ఇండియా-ఏషియన్ యువజన సదస్సు ఎక్కడ జరిగింది?
4. ఎవరి భాగస్వామ్యంతో షిమీన్స్‌బిజినెస్ అనే కార్యక్రమాన్ని ఒడిశా ప్రారంభించింది?
5. అంతర్జాతీయ యువజన దినోత్సవం - 2017 నినాదం?

సమాధానాలు 8లో

సమాధానాలు 8లో

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. 94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి దినపత్రిక,
ఎంబి విజ్ఞానకేంద్రం, డోర్.నెం.27-30-4,
గవర్నరుపేట, విజయవాడ-520002**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

వాతావరణం



నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం
కర్నూలులో భారీ వర్షాలు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి
నైరుతి బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరానికి ఆనుకుని ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈ నెల 17 నాటికి బలపడే అవకాశముందని మంగళవారం భారత వాతావరణ కేంద్రం పేర్కొంది. మరోవైపు రాయలసీమ నుంచి దక్షిణ తమిళనాడు వరకు ద్రోణి, ఒడిశా నుంచి కోస్తా, రాయలసీమ మీదుగా దక్షిణ తమిళనాడు వరకు ద్రోణి స్థిరంగా కొనసాగుతున్నాయని ప్రకటించింది. వీటి ప్రభావంతో రాయలసీమలోని కర్నూలులో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తాలో 19 వ తేదీ వరకు పలుచోట్ల క్యుములోనింబస్ వర్షాలు, అక్కడక్కడా భారీవర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఎర్రగొండుపాలెం 5.2, తిరువూరు 4.7, కందుకూరు 3.6, గంట్యాడ 3.0, టెక్కలి 2,8, గజపతినగరం 2.7, ఆళ్లగడ్డ 7,4, కుప్పం 6.7 సెంటీమీటర్ల చొప్పున మంగళవారం వర్షపాతం నమోదైంది.

ప్రజాస్వామ్య విలువలకు విఘాతం : మేకపాటి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
దేశంలో కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలుగుతోందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పరిస్థితులు నెలకొన్నాయని వైసిపి పార్లమెంటరీ పార్టీ నేత మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో 71వ స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఎగురవేసి, శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి తెలంగాణ అధ్యక్షులు గట్టు శ్రీకాంత్ రెడ్డి, పిఎన్వీ ప్రసాద్, వాసిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ అభిప్రాయపడినట్లుగా సబ్‌కా సాత్..సబ్‌కా వికాస్..అనే విధంగా అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరాలని ఆకాంక్షించారు. అంతా కలిసి కట్టుగా ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు ముందుకు సాగాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు.

కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా బసవతారకం : బాలకృష్ణ

బసవ తారకం క్యానర్ ఆస్పత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఎన్నో అవార్డులు గెలుచుకుందని ఆ ఆస్పత్రి చైర్మన్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రి ప్రాంగణంలో బాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహనీయుల జీవిత చరిత్రలు చదవాలి : పవన్ కల్యాణ్

దేశ స్వాతంత్య్ర సమరయోధుల జీవిత చరిత్రలు, వారి త్యాగాలు, పోరాటాలు తనలో ఎంతో స్ఫూర్తి నింపాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ, తెలుగు రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మన దేశ చరిత్ర చదవాలన్నారు. భగత్ సింగ్, గాంధీ, అంబేద్కర్ వంటి మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు.

ప్రతి ఏడాదీ ఒక ప్రాజెక్టు

- పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభం
- మూడు నెలల్లో 28 ఇరిగేషన్ ప్రాజెక్టులు
- ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబునాయుడు



తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, కాకినాడ ప్రతినిధులు
ప్రతి ఏడాదీ ఆగస్టు 15న ఏదో ఒక ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని, ఈ ఏడాది పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని అంకితం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో రూ.1,638 కోట్లతో చేపట్టిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం మధ్యాహ్నం 2.20 గంటలకు సిఎం ప్రారంభించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురుషోత్తపట్నం పథకాన్ని అనుకున్న సమయానికి పూర్తిచేయడంలో కాంట్రాక్టర్లు, ఉద్యోగులు సమిష్టిగా పనిచేశారని తెలిపారు. ఎక్కడైనా అవసరం ఉన్నప్పుడు పంపులను మార్చుకునే విధంగా మొబైల్ లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్‌ను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం కాంక్రీటు, కాఫర్‌డ్యామ్‌లపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. 90 శాతం మంది రైతులు భూమి ఇచ్చారని, 10 శాతం మంది ఇబ్బందులు కలిగించారని వివరించారు. నీటి నిల్వలను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి, సంపద, సుస్థిరత ఏర్పడుతుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖ భ్రష్టుపట్టిందన్నారు. హోంమంత్రి చినరాజప్ప ఆధ్వర్యంలో ఇటీవల కాపులు తమకు రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదని చెప్పినట్లు చంద్రబాబు తెలిపారు. వారు కోరిన విధంగా విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి కాపులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో జలవనరులశాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాజమహేంద్రవరం ఎంపి మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు. తొలుత సిఎం చంద్రబాబు తిరుపతి నుంచి ప్రత్యేక విమానంలో మధురపూడి చేరుకున్నారు. అక్కిడి నుండి హెలికాప్టర్‌లో సీతానగరం చేరుకుని, 10 కిలోమీటర్ల రోడ్డుమార్గాన పురుషోత్తపట్నం వెళ్లారు. అనంతరం ప్రాజెక్టుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు.

అనంతరం జగ్గంపేట పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రానున్న మూడు నెలల్లో రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 28 ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రూ.44,144 కోట్లు ప్రాజెక్టులకు ఖర్చు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, నిమ్మకాయల చినరాజప్ప, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులను నిర్బంధించిన పోలీసులు

సిఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో సోమవారం రాత్రి నుంచే పోలీసులు సీతానగరం, చినకొండేపూడి, పురుషోత్తపట్నం, రామచంద్రపురం, వంగలపూడి తదితర గ్రామాల్లో రైతులను గృహనిర్బంధం చేశారు. సామాన్య ప్రజలనూ రోడ్లపైకి రానివ్వలేదు. సీతానగరంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. పురుషోత్తపట్నం ప్రాజెక్టుకు ఐదు కిలోమీటర్ల దూరంలో రోడ్డును పూర్తిగా మూసేశారు.

రద్దయిన గండికోట సందర్శన

ప్రాజెక్టు పనులు పూర్తికాకపోవడంతో గండికోట ప్రెజర్‌మెయిన్ వద్ద ముఖ్యమంత్రి చేయాల్సిన భూమి పూజ, నీటి విడుదల కార్యక్రమాలను అధికారులు వాయిదా వేశారు. షెడ్యూల్ ప్రకారం గండికోటలో విలేకర్ల సమావేశం నిర్వహించాల్సి ఉండగా ఆ పర్యటన రద్దయినట్టు ప్రకటించి పురుషోత్తపట్నం వద్దే ముఖ్యమంత్రి ప్రెస్‌మీట్ నిర్వహించారు. అనంతరం జగ్గంపేట బహిరంగ సభకు వెళ్లారు. ఇదిలా ఉండగా పురుషోత్తపట్నం వద్ద 2.20 గంటలకు రెండు పంపులను ప్రారంభించినా గండికోట ప్రాంతానికి సాయంత్రం ఐదు గంటలైనా నీరు చేరలేదు. బుధవారం నాటికి నీరు చేరుతుందని ఎస్ఇ సుగుణాకరరావు తెలిపారు.

చర్చలతోనే జల వివాదాలకు తెర

- ఎట్ హోమ్‌లో సిఎమ్‌లిద్దరికీ గవర్నర్ సూచన
- ప్రత్యేక ఆకర్షణగా పవన్ కల్యాణ్



రాజ్‌భవన్‌లో జరిగిన ఎట్‌హూమ్ కార్యక్రమంలో గవర్నరు నరసింహన్‌తో చంద్రబాబు నాయుడు, చంద్రశేఖరరావు, పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో
తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని గవర్నర్ నరసింహన్ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు. మరో రెండు నెలల్లో విభజన సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చిన తేనీటి విందుకు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, చంద్రశేఖరరావు హాజరయ్యారు. పంతాలు, పట్టింపులకు పోకుండా చర్చల ద్వారా విభజన సమస్యలను పరిష్కరించుకోవాలని గవర్నర్ ముఖ్యమంత్రులిద్దరికీ సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఇద్దరు కలిసి వేదిక పైన ఉన్న ప్రముఖులను పలకరించారు. తెలంగాణ సిఎం కెసిఆర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని చంద్రబాబుకు పరిచయం చేయగా వేదికపైన ఉన్న ఇతర ప్రముఖులు ఆశ్చర్యానికి గురైయ్యారు. ఈ కార్యక్రమంలో తొలిసారిగా హాజరైన సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేదిక పైకి ముందుగా వచ్చిన పవన్, .రెండు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు రాగానే లేచి నిలుచుని వారిని సాదరంగా ఆహ్వానించారు. తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య, కేంద్ర మంత్రులు సుజనా చౌదరి, దత్తాత్రేయ, ఏపి స్పీకర్ కోడెల శివప్రసాద్‌రావు, తెలంగాణ మంత్రులు, తెలంగాణ విపక్ష నేత జానారెడ్డి, క్రీడాకారులు వివిఎస్ లక్ష్మణ్, పుల్లెల గోపిచంద్‌తో సహా రెండు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.



రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్ నూతన భవన

నేడు ఏపి పోలీస్ హెడ్ క్వార్టర్స్ ప్రారంభం

రూ. 40 కోట్లతో ఐదంతస్తుల భవనం
ఐదో అంతస్తులో డిజిపి కార్యాలయం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో
గుంటూరు జిల్లా మంగళగిరి ఏపిఎస్పీ బెటాలియన్‌లో నిర్మించిన రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్ భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభించనున్నారు. రెండెకరాల విస్తీర్ణంలో సుమారు రూ.40 కోట్లతో అత్యాధునిక భవనాన్ని డిజిపి ఎన్ సాంబశివరావు 10 నెలల్లోనే రికార్డు స్థాయిలో నిర్మించడం విశేషం. సుమారు లక్ష చదరపు అడుగుల్లో ఐదంతస్తుల ఈ భవన సముదాయాన్ని ఆధునిక సాంకేతికత, ఎకో ఫ్రెండ్లీ విధానం మేళవింపుతో నిర్మించారు.

భవన నిర్మాణ సమయంలో పెద్ద పెద్ద వృక్షాల్ని నరికేయకుండా విదేశీ పరిజ్ఞానంతో వేరే చోటికి తరలించారు. ఐదంతస్తుల భవన సముదాయంలో మొదటి అంతస్తును సిఐడి విభాగానికి కేటాయించారు. రెండు, మూడు అంతస్తుల్ని లా అండ్ ఆర్డర్ విభాగం, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, టెక్నికల్ సర్వీసెస్, ఎసిబితో పాటు ఇతర కార్యాలయాలకు కేటాయించారు. ఐదో అంతస్తులో డిజిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్త చర్యగా డిజిపి కార్యాలయంలో ప్రత్యేక రక్షణ వ్యవస్థలతో పాటు బుల్లెట్ ప్రూఫ్ అద్దాల్ని బిగించారు. డిజిపి తన కార్యాలయం నుంచే అన్ని జిల్లాల ఎస్పీలతో టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌లలో మాట్లాడేందుకు వీలుగా అన్నీ ఏర్పాట్లు చేశారు. కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ మొదలుకొని ఏ గదిలోకి ప్రవేశించాలన్నా బయో మెట్రిక్ విధానం ద్వారానే లోపలకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రాంగణం మొత్తం సిసి కెమెరాల పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు.

కార్పొరేట్ స్థాయిలో

రాష్ట్రంలోని ఇతర పోలీస్ కార్యాలయాలకు భిన్నంగా నూతన పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ను కార్పొరేట్ ఆఫీసుల స్థాయిలో భారీగా నిర్మించడం విశేషం. ఆహ్లాదకర వాతావరణంలో పక్కనే పార్కు, పూల మొక్కలతో పాటు కార్యాలయంలో మనసుకు హాయి కలిగించే సంగీతం వినిపించే ఏర్పాట్లు చేశారు. ఫైర్ సేఫ్టీ పరికరాలతో పాటు ప్రతి అంతస్తులోనూ సమావేశ మందిరం, డైనింగ్ హాల్, వాష్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రారంభ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, ప్రముఖులు, రాజకీయ నేతలు హాజరు కానున్నారు.

1999 ఉద్యోగార్థులపై చిన్నచూపు

- ఉద్యోగాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం
- సుప్రీంకోర్టు ఆదేశాలూ బేఖాతరు
- 23తో ముగియనున్న గడువు
- సిఎస్ ఆదేశాలతో కాస్త చలనం

APPSC

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
ఎప్పుడో పరీక్ష రాసి ఎంపికైనా...ఇంకా ఉద్యోగం రాకుండా వందలాది మంది అభ్యర్థులు మనోవేదన పడుతున్నారు. దశాబ్దానికిపైగా న్యాయస్థానాల చుట్టూ తిరిగిన వారంతా, ఇప్పుడు వివిధ శాఖల అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినప్పటికీ, ఫలితం లేకపోవడంతో తీవ్ర నిరాసకు లోనవుతున్నారు. అయితే ఈ నెల 23 లోగా అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ విషయాన్ని తమకు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఉద్యోగార్థుల్లో ఆశలు కనిపిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ రంగంలోకి దిగి వాస్తవ పరిస్థితిపై తక్షణమే నివేదికలు పంపాలని శాఖలను ఆదేశించారు.

ఎపిపిఎస్‌సి 1999లో జారీ చేసిన నోటిఫికేషన్ కింద వివిధ ఉద్యోగ నియామకాల కోసం వేలాది మంది పరీక్షలకు రాయగా ఐదేళ్ల తరువాత ఎంపికైన అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. అప్పటి నుంచి నియామకాల కోసం అనేక మంది కోర్టులకు వెళ్లడం, చివరకు సుప్రీంకోర్టును ఆశ్రయించినవారూ ఉన్నారు. నియామకాల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ఎపిపిఎస్‌సికి సుప్రీంకోర్టు గతేడాది స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయినప్పటికీ తుది జాబితా తయారు చేయడంలో ఎపిపిఎస్‌సి నిర్లక్ష్యం వహించింది. దీంతో అభ్యర్థులు మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏపిపిఎస్సీపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు ఈ నెల 3లో అందరికీ ఉద్యోగాలివ్వాలని తేల్చిచెప్పింది. ఈ గడువు పూర్తి అయినా ఏపిపిఎస్సీ స్పందించకపోవడంతో తుది గడువుగా ఈ నెల 23ను నిర్దేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికార యంత్రాంగంలో కాస్త చలనం వచ్చినట్లు కనిపించింది.

ఇప్పటికీ తాత్సార ధోరణిలోనే..

1999 నాటి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టు పదేపదే ఆదేశాలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వంలోని కొన్ని శాఖలు మినహా అనేక శాఖలు ఇంకా తాత్సార ధోరణినే అవలంబిస్తున్నాయి. ప్రధానంగా ఎక్సయిజ్ శాఖలో దాదాపు నెల రోజులుగా ఉద్యోగాలకు సంబంధించిన ఫైలు కదలిక లేకుండా పడి ఉంది. 1999 నాటి నోటిఫికేషన్ ఆధారంగా ఉద్యోగాలిస్తే వారికి పాత సర్వీసును కొనసాగించాలా, వద్దా, అసలు దానిని సర్వీసుగా భావించాలా వద్దా అనే మీమాంసలో వివిధ శాఖలు పడ్డాయి. కొన్ని శాఖాలైతే అభ్యర్థుల నుంచి నగదు ఆశిస్తున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక కీలక శాఖలో ఆ శాఖకు కేటాయించిన అభ్యర్థులందరూ కలిసి తమకు తక్షణమే ఉద్యోగాలిచ్చేలా ఫైల్ పూర్తి చేయాలని భారీగా సమర్పించుకున్నట్లు తెలిసింది.

కోర్టు ధిక్కరణను ఎదుర్కొనేదెలా..?

ఈ ఏడాది ఆగస్టు 23 లోగా అందరికీ ఉద్యోగాలు కల్పించి, అదే విషయాన్ని సుప్రీంకోర్టుకు చెప్పకపోతే కోర్టు ధిక్కరణను ఎదుర్కొనాల్సి ఉంటుందని అధికారులకు తెలిసినప్పటికీ, ఆ అంశంపై ఎవరూ స్పందించడం లేదు. ఈ విషయం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియదనీ, ఈ మధ్యనే కొందరు అధికారులు ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో తక్షణమే ఆయన అన్ని శాఖలనూ పురమాయించి నివేదికలు ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఎపిపిఎస్‌సి ద్వారా ఎంతమంది అభ్యర్థులు, ఏయే శాఖలకు రావాల్సి ఉంది, వారిలో ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారన్న వివరాలు సేకరించాలని ఆయన సాధారణ పరిపాలనశాఖను ఆదేశించారు. సుప్రీం గడువుకు ఇంకా వారం రోజులే సమయం ఉండడంతో తుది నిర్ణయం ఎలా ఉంటుందోనని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్ఫూర్తి నింపిన కవాతు

(మొదటి పేజీ తరువాయి)

ఎస్.రవీంద్రనాథన్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ కవాతుకు టీమ్ లీడర్‌గా అరుణమ్మ ఉన్నారు. ఎన్‌సిసి బాయ్స్‌కు సాయికృష్ణ, ఎన్‌సిసి గర్ల్స్‌కు పూర్ణిమగుప్త లీడర్లుగా ఉన్నారు. కలికిరి సైనిక్ స్కూలుకు కమాండర్‌గా వి.శ్రీకర్ వ్యవహరించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు అనిత, ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు రాకేష్ కమాండర్లుగా వ్యవహరించారు. ఎపి రెడ్‌క్రాస్ దళపతిగా వి.లోకేష్‌నాయక్ ఉన్నారు. కెప్టెన్ టీమ్‌కు గోపాల్ ఉన్నారు. వీటిలో మంగళగిరికి ప్రథమ స్థానం, తమిళనాడు స్టేట్ పోలీసులకు రెండో స్థానం, ఎన్‌సిసి గర్ల్స్‌కు ప్రథమస్థానం, ఎపి రెడ్‌క్రాస్‌కు ద్వితీయస్థానం లభించింది. అన్ని టీమ్‌లతో ముఖ్యమంత్రి ఫొటోలు దిగి మెమోంటోలను అందించారు.



స్వాతంత్య్ర సమరయోధునికి సన్మానం
పింఛన్ రూ.15 వేలకు పెంచుతున్నట్లు బాబు ప్రకటన

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 60 మందిని సన్మానించాలని నిర్ణయించారు. అయితే సమయాభావం తక్కువగా ఉండడంతో పలమనేరుకు చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే టిఎస్.రాజన్‌ను మాత్రమే సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన వారిని సత్కరించుకోవడం మన కర్తవ్యమన్నారు. ప్రస్తుతం వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.7 వేలు పింఛన్ ఇస్తున్నామని, ఈ సందర్భంగా రూ.15 వేలకు పెంచుతున్నామని ప్రకటించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు 'భళా'



స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను భళా అనిపించాయి. తొలితగా శ్రీ వేంకటేశ్వర ఎస్‌వి మ్యూజిక్ కళాశాల విద్యార్థులు 'బ్రహ్మోత్సవం.. బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం' పేరుతో మొదలయ్యింది. ఆ తరువాత విజయనగరానికి చెందిన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు వంద మంది 'ఓహో ఆంధ్రదేశమా' అనే పాటను ఆలపిస్తూ కోలాటా నృత్యం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రాముఖ్యతను వివరిస్తూ వందేమాతరం శ్రీనివాస్ రచించి ఆలపించిన గేయానికి వీరు ఈ సందర్భంగా నృత్యం చేశారు. 'ఓహో స్వాతంత్ర్యమా' అనే పాటకు చైతన్య కాలేజీ విద్యార్థులు వివిధ భంగిమల్లో జాతీయ జెండాను ఎగురవేస్తూ డ్యాన్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 'మా అమరావతి' అనే పాటకు నృత్యరూపకం ఆకట్టుకుంది. ఎస్‌వి వేదిక్ యూనివర్శిటీ విద్యార్థుల యోగా కార్యక్రమంతో రాష్ట్రస్థాయి వేడుక ముగిసింది. అయితే ముఖ్యమంత్రి అరగంట ఎక్కువసేపు ప్రసంగించడంతో సాంస్కృతిక వేడుకలను 20 నిమిషాలకే కుదించారు.

అబ్బురపరిచిన బైక్ విన్యాసం



స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీసు యువత నిర్వహించిన బైక్ విన్యాసాలు అందరినీ ఆకట్టుకోవడమే గాకుండా అబ్బురపరిచాయి. సాహసకృత్యాలు భళా అనిపించాయి. ఒకే బైక్‌పై జాతీయ జెండాను పట్టుకుని ఆరుగురు వెళ్లడం, డ్రైవింగ్ చేయకనే వెనుక నుంచి స్కూటర్ డ్రైవ్ చేయడం, జీఫ్సి జీపును డ్రైవర్ లేకుండానే నడపడం, ఫైర్ జంపింగ్, జంపింగ్ చేయడం, శరవేగంతో 60 స్కూటర్లు ఎదురెదురుగా వచ్చి సునాయాసంగా వెళ్లడం ఆకట్టుకుంది. విజిల్స్‌తో గ్రౌండ్ మార్మోగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం నవ్వుతూ ఆసక్తిగా తిలకించారు. విశాఖపట్నానికి చెందిన ఈ టీమ్‌కు రిజర్వు హెడ్‌కానిస్టేబుల్ కెవి సాగర్ నాయకత్వం వహించారు. 35 నిమిషాలపాటు ఈ విన్యాసాలు జరిగాయి

అటవీ శకటానికి ప్రథమ స్థానం

తిరుపతి తారకరామ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన 71వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో తిరుమల తిరుపతి దేవస్థానంతోపాటు 11 ప్రభుత్వ శాకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. వ్యవసాయ, ఉద్యానవన శాఖ ముందు వరుసలో వచ్చింది. ఆ తరువాత వరుసగా స్మార్ట్‌సిటీ-అమరావతి, సర్వశిక్షా అభియాన్, అటవీశాఖ, పట్టణ గ్రామీణ గృహ నిర్మాణం, వైద్య-ఆరోగ్య శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన-గ్రామీణాభివృద్ధి, స్వచ్ఛాంధ్ర మిషన్, పర్యాటకం-సాంస్కృతికశాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం, జలవనరుల శాఖ, సంక్షేమ శాఖలు వచ్చాయి. అటవీశాఖ మొదటి స్థానంలో నిలవగా, జలవనరుల శాఖ రెండో స్థానంలోనూ, విద్యాశాఖ మూడో స్థానంలోనూ నిలిచాయి.



రాష్ట్రవ్యాప్తంగా పంద్రాగస్టు

71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రభుత్వం వేడుకగా నిర్వహించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతిలోనూ, ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల రాజప్ప విశాఖలోనూ జాతీయ జెండాలను ఆవిష్కరించి వందన స్వీకారం చేశారు. జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విన్యాసాలు ప్రదర్శించారు. స్వాతంత్ర్య సమర యోధులను సత్కరించారు. ఉత్తమ సేవలందించిన ఉన్నతాధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.


తిరుపతిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు


నెల్లూరులో వివిధ కళారూపాలతో ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని పోలీస్ కళ్యాణమండపంలో స్వాతంత్రోద్యమ నేపథ్యాన్ని కళారూపంతో చూపుతున్న దృశ్యం


శ్రీకాకుళం నగరంలో 500 మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు


విజయవాడలో ఎకెటిపిఎం స్కూల్ విద్యార్థుల విన్యాసం


కృష్ణాజిల్లాలోని మండల కేంద్రమైన బంటుమిల్లిలోని కొమ్మారెడ్డి ఇంగ్లీషుమీడియంలో స్కూలులో జాతీయనాయకుల ఫొటోలతో విద్యార్థినులు


విశాఖనగరంలో జాతీయ జెండాను బైకులపై వెళ్తూ ప్రదర్శిస్తున్న యువకులు


గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఉగ్రవాదులు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పుల విన్యాసం నమూనా ప్రదర్శన


తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం షిరిడీసాయి పాఠశాలలో విద్యార్థుల విన్యాసం


విజయనగరం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని రాస్తారోకో

ప్రజాశక్తి - కాకినాడరూరల్, యు.కొత్తపల్లి (తూర్పుగోదావరి)

తూర్పుగోదావరి జిల్లాలో వేర్వేరు చోట్ల మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం..కాకినాడ రూరల్ మండలం తమ్మవరం పావుగుంటకు చెందిన కర్రి ఈశ్వరరావు (45) పాస్టరుగా పని చేస్తుంటాడు. ఇంటి సామగ్రి కొనుగోలు నిమిత్తం భార్య రత్నం, అతడి తమ్ముడు దుర్గారావు (26)తో కలిసి మోటారు సైకిల్‌పై మంగళవారం కాకినాడ వెళ్తున్నాడు. ఈనేపథ్యంలో ఎడిబిరోడ్డు పావుగుంట దగ్గర లారీ ఢీకొనడంతో ఈశ్వరరావు, దుర్గారావు మృతి చెందారు. రత్నం గాయపడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ ఎడిబి రోడ్డులో మృతదేహాలతో మూడు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం నాయకుడు మేడిశెట్టి వెంకటరమణ ఎస్ఐ తిరుపతిరావుతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

యు.కొత్తపల్లి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన మాపాటి రమణ, ఉప్పాడ కొత్తపేటకు చెందిన లంకాడి రాంబాబు (45) మోటారు సైకిల్‌పై వెళ్తున్నారు. ఎస్‌పిజిఎల్ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో రాంబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. రమణ గాయపడ్డాడు.

జిఒ 279ని రద్దు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్(విజయవాడ)

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జిఒ 279ని రద్దు చేసేలా చంద్రబాబు నాయుడికి బుద్ధి ఇవ్వాలని విన్నవిస్తూ వన్‌టౌన్ నెహ్రూ బొమ్మ సెంటరులోని గాంధీ విగ్రహానికి ఎపి మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, వైఎస్ఆర్‌టియుసి, ఐఎఫ్‌టియు, బిఎంఎస్, స్వతంత్ర్య సంఘాలు) ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు కె.ఉమామహేశ్వరరావు, కె.సామ్రాజ్యం మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్తయినా నేటికీ మున్సిపల్ కార్మికుల బతుకుల్లో మాత్రం స్వాతంత్ర్య ఫలాలు అందలేదన్నారు. మున్సిపల్ కార్మికు లను కట్టు బానిసలుగా మార్చేలా, కాంట్రాక్టర్ కింద బానిసలుగా పని చేసేలా ప్రభుత్వం 279 జిఒను తీసుకువస్తుందని చెప్పారు. జిఎస్‌టి పేరుతో ఒకే పన్ను విధానం తీసుకువచ్చారని, ఆ విధానం శత కోటీశ్వరులకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా, పేదలపై భారాలు మోపేలా రూపొందించారని పేర్కొన్నారు.

ఊపందుకున్న నంద్యాల ఉప సమరం

- ఏడోరోజు జగన్ రోడ్‌షో
- టిడిపి ఇంటింటి ప్రచారం
- కాలినడకన రఘువీరా

ప్రజాశక్తి - నంద్యాలక్రైం/ నంద్యాల/ నంద్యాల లీగల్

దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటుండగా నంద్యాలలో ఉప ఎన్నికల ప్రచారంలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ తదితర పార్టీల నాయకులు నిమగ్నమయ్యారు. పోలింగ్‌కు మరో వారం రోజులు మాత్రమే ఉండడంతో తమ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. ప్రతిపక్ష నేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వారం రోజుల నుంచి నంద్యాలలో రోడ్ షో నిర్వహిస్తున్నారు. పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి 160 కిలోమీటర్లు కాలినడకన ప్రచారం చేశారు. టిడిపి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర నాయకులు నంద్యాలలోనే మకాం వేసి ప్రచారం చేస్తున్నారు.

వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రోడ్‌షో మంగళవారం ఏడోరోజుకు చేరుకుంది. బొమ్మలసత్రం జంక్షన్ వద్ద రోడ్‌షో ప్రారంభమైంది. నూనెపల్లె ఫ్లైఓవర్ జంక్షన్ తిరిగి బొగ్గులైన్ మీదుగా గాంధీ నగర్, ఎస్టీ కాలనీ, గాంధీ నగర్ చౌరస్తా, రైల్వే ట్రాక్ మీదుగా ఇస్లాం పేట, వైఎస్.ప్రభుదాసు వీధి మీదుగా, పొగాకు కంపెనీ, చిన్న చర్చి, పెద్ద చర్చి వరకూ రోడ్ షో కొనసాగింది. వైసిపి అధినేత జగన్‌ను ప్రతి చోటా 'జగన్ అన్న కాబోయే ముఖ్యమంత్రి' అంటూ ప్రజలు నినాదాలు చేశారు.

వినూత్న పద్ధతుల్లో టిడిపి ప్రచారం

నంద్యాల ఉప ఎన్నికల్లో టిడిపి వినూత్న పద్ధతుల్లో ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ప్రచారంలో భాగంగా ఎల్ఇడి క్యాన్వాస్ వాహనం ద్వారా నంద్యాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు, భూమా సేవలను వివరిస్తూ ప్రచారం ముమ్మరం చేసింది. ఆర్యవైశ్య సంఘం నాయకులతో మంత్రి సిద్ధా రాఘవరావు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ టిజి.వెంకటేష్ మంతనాలు జరపడంతో పాటు వైశ్య ప్రముఖులను కలిసి టిడిపి అభ్యర్థి గెలిపించాలని కోరారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని జ్ఞానాపురం ప్రాంతంలో ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నంది పరిశ్రమల ఎమ్.డి.సజ్జల శ్రీధర్‌రెడ్డి నంద్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులతో తన ఛాంబర్‌లో చర్చలు జరిపారు. అసోసియేషన్ నాయకులు టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేయనున్నట్లు ప్రకటించారు.


నంద్యాలలో కాలినడకన ప్రచారం చేస్తున్న ఎన్.రఘువీరారెడ్డి తదితరులు

కాంగ్రెస్ విస్తృత ప్రచారం

కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి కోరారు. నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఏడు రోజుల పాదయాత్ర చేసి 160 కిలోమీటర్ల కాలినడకన నడిచారు. మంగళవారం నంద్యాలలోని పద్మావతి, కృష్ణుని మందిరం, గూడ్స్‌షెడ్, బొగ్గులైన్, గాంధీనగర్, క్రాంతినగర్ మీదుగా పాదయాత్ర కొనసాగింది. డిసిసి అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఛైర్మన్ అహ్మద్ అలీఖాన్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినరసింహా, తదితరులు పాల్గొన్నారు.


నంద్యాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వైఎస్.జగన్


నంద్యాల కాంగ్రెస్ కార్యాలంలో జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి


కర్నూలులో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న కలెక్టర్ ఎస్. సత్యనారాయణ

కర్నూలులో 'కోడ్' అడ్డు

నంద్యాలలో వైఎస్.జగన్, పిసిసి అధ్యక్షులు రఘువీరా

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. కర్నూలు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్‌జెట్టితో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రసంశాపత్రాలను అందజేశారు.

నంద్యాలలోని బొమ్మలసత్రం వద్ద విజయభాస్కర్ నగర్, మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసం సమీపంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య పోరాట యోధుల గురించి మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ నంద్యాల కార్యాలయంలో పిసిసి అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయన జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడారు. జాతిపిత మహాత్మాగాంధీ ఎందరో త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. మాజీ మంత్రి శైలజానాథ్, రాష్ట్ర నాయకులు తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అదుపు తప్పి గుంతలో పడిపోయిన బస్సు

అదుపు తప్పిన పాఠశాల బస్సు

20 మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి- భోగాపురం (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా భోగాపురం మండల కేంద్రంలో ప్రయివేట్ స్కూల్ బస్సు అదుపు తప్పి గుంతలో పడిపోవడంతో 20 మంది విద్యార్థులు గాయపడ్డారు. వీరిలో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. భోగాపురంలోని చంద్రా విద్యానికేతన్ పాఠశాల బస్సు మంగళవారం మధ్యాహ్నం స్వాతంత్ర్య వేడుకల అనంతరం విద్యార్థులను తీసుకొని ముక్కాం రోడ్డులో వెళ్తోంది. అప్పన్నపేట సమీపంలో బైక్‌ను తప్పించబోయి గుంతలో పడిపోవడంతో బస్‌లో ప్రయాణిస్తున్న 25 మంది చిన్నారుల్లో 20 మందికి గాయాలయ్యాయి. వారిలో బమ్మిడి రేణుక (ఆరో తరగతి, కారిగోల్లపేట), కొయ్య సాగర్ (యుకెజి), బైరెడ్డి రాంబాబు (మూడో తరగతి, కొయ్యపేట), కాగితాల దుర్గాప్రసాద్ (ఆరో తరగతి, జగ్గయ్యపేట), డి.వాసు (ఆరో తరగతి), స్వాతి, రాజశేఖర్ తీవ్రంగా గాయపడ్డారు. మిగతా వారు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు నలుగురు ఉన్నారు. బస్సు డ్రైవర్‌ను మధ్యలో లిఫ్ట్ అడిగి వారు బస్సు ఎక్కారు. బస్సు పడిన గుంత పక్కనే తాటిచెట్లు ఉండడంతో ఆ చెట్లకు ఆనుకొని


ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న మంత్రి యనమల రామకృష్ణుడు

వ్యవసాయానికి ధీటుగా ఉద్యానవనం

ఆర్గానిక్, నర్సరీ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో మంత్రి యనమల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

వ్యవసాయ రంగానికి ధీటుగా ఉద్యానవనానికీ ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, అప్పుడే రైతులకు ఆదాయం పెరగడంతోపాటు నాణ్యమైన ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. విజయవాడలోని సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆవరణలో ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన మొట్టమొదటి సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పో-2017ను ఆయన మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యనమల మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంతో పోల్చుకుంటే ఉద్యానవన రంగంలో ఇబ్బందులు తక్కువగా ఉంటాయని చెప్పారు. హార్టీ కల్చర్ అభివృద్ధిలో రైతులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల కృషిని ఆశిస్తున్నామని అన్నారు. కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ.. యాపిల్ నుంచి మామిడి పండు వరకు ఏ పండు తిన్నా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, దీన్ని నివారించడానికి సేంద్రీయ వ్యవసాయమే మార్గమని చెప్పారు. ఉద్యానవన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి మాట్లాడుతూ.. సేంద్రీయ పంటల ఉత్పత్తి, మార్కెటింగ్, నర్సరీ యాజమాన్యం ఉత్పత్తుల ఎగుమతులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సిఐఐ, ఐకోవా (ఐసిసిఐఎ) సౌజన్యంతో మొట్టమొదటి సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ కోనేరు శ్రీధర్, డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.హనుమంతరావు, సిఐఐ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జ్యోతికుమార్ పాల్గొన్నారు.

సంపాదకీయం

మాటల గారడీ...

అవే పదవిన్యాసాలు...అవే మాటల గారడీలు....పంద్రాగస్టు సందర్భంగా ఎర్రకోట బురుజుల నుంచి ప్రధాని నరేంద్రమోడీ చేసిన ప్రసంగంలో కొత్తదనమేమీ లేదు. ప్రజలకు ఒరగబెట్టే ఒక్క అంశమూ లేదు. తన ప్రభుత్వ మూడేళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చి, రాబోయే అయిదేళ్లలో ఏదో నవభారతం సాధిస్తామని చెప్పడం ప్రజలను మభ్యపుచ్చే ఎత్తుగడ తప్ప మరొకటి కాదు. దాదాపు గంటసేపు సాగిన ఆయన ప్రసంగం యావత్తూ ఎన్నికల ప్రచారాన్ని తలపించింది. 2019 నాటికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వ పదవీకాలం ముగియనుంది. అలాంటప్పుడు 2022 నాటికి నవ భారతం నిర్మిస్తామని మోడీ హామీ ఇవ్వడం వెనుక ఎన్నికల రంది మినహా మరేమీ కనిపించదు. కాశ్మీర్ సమస్య, సర్జికల్ దాడులు, అంతర్గత భద్రత, విశ్వాసం పేరుతో హింస, అవినీతి, నల్లధనంపై యుద్ధం, నోట్ల రద్దు, జిఎస్‌టి, ఇలా అనేక అంశాలను ప్రస్తావించిన ప్రధాని ఆ సమస్యలకు అసలు కారణాలేమిటో, పరిష్కారాలేమిటో చెప్పలేదు. ఇదివరకెన్నడూ లేని రీతిలో కాశ్మీర్‌లో కల్లోలం రేగడానికి కారణం కేంద్రంలో బిజెపి ప్రభుత్వ వైఫల్యమే. ఒకవైపు కాశ్మీరీల ఉనికిని, వారి మనుగడను ప్రశ్నార్థకం చేసే చర్యలు చేపడుతూ, మరో వైపు కాశ్మీర్‌ను భూతల స్వర్గంగా మార్చుతామని, కాశ్మీర్ సమస్యకు బుల్లెట్లు, దూషణలు పరిష్కారం కాదని, కశ్మీరీల విశ్వాసం చూరగొనడమే ముఖ్యమని మోడీ వాగాడంబరాలు ఒలికించడం మోసకారితనం.

నోట్ల రద్దు వల్ల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమై, 65 లక్షల మంది ఉపాధి కోల్పోతే, బ్యాంకులు, ఎటిఎంల ముందు క్యూల్లో నిల్చోలేక అనేక మంది సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు బలైపోతే అది ఆయనకు సమస్యగా కనిపించలేదు. దీనిపై జాతికి సంజాయిషీ ఇచ్చుకోవాల్సింది పోయి అసత్యాలతో ఇంకా ప్రజలను మభ్యపుచ్చాలని చూడడం దారుణం. నోట్ల రద్దుతో 18 లక్షల మంది వద్ద ప్రకటించిన ఆదాయానికన్నా మించి ఆస్తులున్నాయని, లక్షా డెబ్బయి అయిదువేల కోట్ల నల్లధనం వున్నట్లు గుర్తించామని, వీటన్నిటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ప్రధాని చెప్పడం ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చే ఎత్తుగడే తప్ప మరొకటి కాదు. నోట్ల రద్దు ప్రక్రియ ముగిసి ఎనిమిది మాసాలు కావస్తున్నా ఇంకా ప్రభుత్వం దొంగ నోట్ల లెక్కే తేల్చలేకపోయిందంటే అర్థం దాని అంచనాలు తారుమారై ఉండాలి లేకుంటే అక్రమార్కులను కాపాడే ప్రయత్నమైనా ఉండాలి. మోడీ ప్రభుత్వ తొందరపాటు చర్య వల్ల జాతి భారీ మూల్యమే చెల్లించుకుంది. ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు గత దశాబ్దంలోనే అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయింది. ఇందుకు ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకోవడానికి బదులు, ప్రజలను ఇంకా మభ్యపుచ్చడానికే ప్రధాని నిశ్చయించుకున్నట్లుగా కనిపిస్తుంది.

అవినీతి, నల్ల ధనంపై యుద్ధం గురించి మాట్లాడుతున్న ప్రధాని మోడీ ఉన్నత స్థానాల్లో అవినీతిని అరికట్టేందుకు ఉద్దేశించిన లోక్‌పాల్‌ను ఎందుకు నియమించరో చెప్పరు. జిఎస్‌టి విషయంలోనూ ఇలాగే వాస్తవాలను మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేశారు. జిఎస్‌టి రాకతో రాష్ట్రాల హద్దుల్లో తనిఖీల బెడద లేకుండా పోయిందని, అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని ప్రధాని చెప్పడం బొంకరా మల్లన్న అంటే మా ఊరి మిరియాలు తాటి కాయంత అన్న సామెతను గుర్తుకు తెస్తున్నాయి. జిఎస్‌టి వచ్చాక అసంఖ్యాక ప్రజానీకం వాడే వస్తువుల ధరలకు రెక్కలొచ్చాయి. కార్పొరేట్లపై విధించే పన్నులు తగ్గాయి. సామాన్యులపై భారాలు మోపేందుకు, సమాఖ్య వ్యవస్థను బలహీన పరిచేందుకే కేంద్రం దీనిని తీసుకొచ్చిందనేది కాదనలేని సత్యం. కులతత్వం, మతతత్వం విషం లాంటివని, విశ్వాసం పేరుతో హింస తగదని ప్రధాని సెలవిచ్చారు. దేశంలో మతతత్వాన్ని రెచ్చగొడుతున్నదెవరు? గో రక్షణ పేరుతో మైనార్టీలపైన, దళితులపైన అమానుష దాడులకు పాల్పడుతున్నదెవరు? గో రక్షణ పేరుతో చెలామణి అవుతున్న గూండా గుంపులపై నిషేధం విధించాలని ప్రతిపక్షాలు చేసిన డిమాండును పెడచెవిని పెట్టిన ప్రధాని అహింస గురించి మాట్లాడ్డం విడ్డూరం. బిజెపి, ఆరెస్సెస్ మతం పేరుతో ప్రజల్లో చీలిక తెచ్చేందుకు బాహాటంగా ప్రయత్నిస్తుంటే వాటిని అదుపు చేయాల్సిన ప్రభుత్వం, ఇంకెవరో దీనికి కారకులన్నట్లు మాట్లాడడం సమస్యను పక్కదారి పట్టించడమే. డెబ్బయ్యవ స్వాతంత్ర్య దినోత్సవం నాడు త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ప్రసంగాన్ని రికార్డు చేయడానికి దూరదర్శన్, ఆకాశవాణిని అనుమతించలేదంటే అది మోడీ ప్రభుత్వ నిరంకుశ పోకడలకు మరో నిదర్శనం. ప్రజాస్వామ్య సంస్థలపైన, పార్లమెంటరీ వ్యవస్థలపైన నిస్సిగ్గుగా దాడి చేస్తున్న మోడీ సర్కార్ ఇప్పుడు ఏకంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హక్కులపైనే దాడికి దిగడం హేయమైన చర్య. సహకార సమాఖ్య వ్యవస్థకు కట్టుబడి వున్నానని చెప్పే మోడీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అప్రకటిత ఎమర్జన్సీని అమలు చేస్తోంది. ఇటువంటి అప్రజాస్వామిక చర్యను దేశభక్తియుత, ప్రజాతంత్ర శక్తులంతా ఎదిరించాలి.

మహనీయుల మాట



ఎదుటివారు నీ మాటలను శంకించినా నీ పనిని చూసి నమ్ముతారు. పనికి వున్న విలువ అది.

- గోర్కీ

నవ భారతం నిర్మిద్దాం



నరసింహ ప్రసాద్ గొర్రెపాటి

ప్రజాగళం

ఎంత కష్టపడి స్వతంత్రం తెచ్చుకున్నామో 70 ఏళ్ళ నుంచి చెప్పుకుంటూనే వున్నాం. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులకు, కూలబడ్డ వ్యవస్థలకు, కుల పిచ్చికి, మత విద్వేషాలకు, ప్రాంతాల పైత్యానికి నాటి బ్రిటిష్ పాలన, నేటి బూర్జువా పాలన, వారి ఎత్తుగడలు, శాసనాలే కారణమని నేటికీ చెబుతున్నాం. మరో వందేళ్ళు కూడా ప్రజలను తమ గారడీ మాటలతో నమ్మించగల నైపుణ్యం ఈ దేశ నాయకులకు, నమ్మే అమాయకత్వం మనకు పుష్కలంగా ఉంది. వాస్తవాలను జీర్ణించుకోలేని అజీర్ణ దేశభక్తులకు, భ్రమల్లో బతకడమే భారతీయతగా భావించే వారికి వాస్తవాలు తెలిపేవారు దేశ ద్రోహులు గాను, ఆత్మవిమర్శ చేసుకోమనే వారు విదేశీతొత్తులు గాను కనబడుతున్నారు.

మనకు స్వాతంత్ర్యం రావడానికి రెండేళ్ల ముందు అంటే 1945 ఆగష్టు 6న జపాన్‌లోని హిరోషిమా, 9న నాగసాకి నగరాలపై అమెరికా సైన్యం అణుబాంబులు వేసింది. ఆ దాడిలో 90 శాతం నగరం భస్మీపటలమైంది. మొత్తం మూడు లక్షలా యాభైవేల మంది హిరోషిమా నగర జనాభాలో లక్షా నలభై వేల మంది చనిపోయారు. నగరమంతా శవాల దిబ్బగా మారింది. అనుకోకుండా వచ్చిన విపత్తును ఎలా ఎదుర్కోవాలి? ఏం చేయాలో కూడా తెలియని అగమ్య స్థితిలో వున్న నాటి జపాన్ నేడు, ప్రపంచంలోనే తిరుగులేని ఆర్థికస్థితికి చేరుకుంది. కారణం క్రమశిక్షణ, కఠోర పరిశ్రమ, కొత్త ఆలోచనలు. అలాగే మనం స్వాతంత్ర్యం తెచ్చుకున్న 18 ఏళ్ళకు సింగపూర్ స్వతంత్ర దేశంగా అవతరిం చింది. దేశాన్నైతే తెచ్చుకున్నారు గాని, అనేక రకాల సమస్యలు వాళ్ళను వెంటాడాయి. నిరుద్యోగం, ముఖ్యంగా సహజ వనరుల లేమి, దాని కన్నా మించి భూమి కొరత. అపరిశుభ్రత, ఆకలితో ఆనాటి సింగపూర్ అలమటించింది. అత్యంత చిన్న భూభాగం కలిగిన నాటి సింగపూర్ నేడు అద్వితీయ ఆర్థిక శక్తిగా, అవినీతి రహిత దేశంగా పరిశుభ్రతకు మారుపేరుగా నిలిచింది. ఒక చిన్న దీవి, నేటికీ మంచినీటి కోసం మలేషియా పై ఆధారపడ్డ దేశం, సాగుచేసుకోవడానికి అరెకరం విస్తీర్ణం కూడా లేని సింగపూర్ ప్రపంచపటంలో ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టుకొంది. అంతేకాక 1960ల్లో అంతంత మాత్రంగా ఉన్న దుబాయ్ నేడు అభివృద్ధికి చిరునామాగా మారింది. నిన్న మొన్నటి వరకు తీవ్రవాద సమస్యతో సతమతమైన శ్రీలంక సైతం నేడు పరిశుభ్రత నియమాలు పాటిస్తూ, అక్షరాస్యతలో మనకన్నా చాలా మెరుగ్గా ఉంది.



ప్రపంచ పటంలో ఎక్కడున్నాయో కూడా తెలియని దేశాలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తుంటే వంద కోట్ల జనాభా గల మనం ఒకటో అరో మెడల్స్ సాధిస్తున్నాం. ఇకనైనా నవ భారతానికి పునాదులు వేయాలి.

మరి మనం ఏం సాధించాం? ప్రపంచంలో మనం ఏ స్థానంలో ఉన్నాం? ప్రపంచ జనాభాలో 2వ స్థానం. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత 20 నగరాల్లో 13 భారతదేశంలోనివే. అలాగే ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత నదుల్లో 2వ స్థానం గంగానది, 3వ స్థానం యమునా నదిది. తాగు నీరు నాణ్యత గురించి ప్రపంచంలోని 122 దేశాలలో సర్వే నిర్వహిస్తే భారత్ 120వ స్థానంలో వుంది. అలాగే తాగునీటి లభ్యతపై 180 దేశాల్లో సర్వే చేయగా 133వ స్థానంలో ఉన్న భారత్ ఫేస్‌బుక్ వినియోగంలో మాత్రం మొదటి స్థానంలో ఉంది. అక్షరాస్యతలోనూ వెనుకబడే వున్నాం. ప్రపంచంలో జరిగే ప్రమాదాల్లో 10 శాతం మన దేశంలోనే జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలతో ఏటా 1,35,000 మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇదిలావుంటే అత్యధికంగా ఆత్మహత్యలు జరుగుతున్న దేశం కూడా మనదే. ఏటా సగటున 2,58,000 మంది వివిధ కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మహిళలకు అత్యంత అనుకూలంగా ఉన్న దేశాల్లో కెనడా ప్రథమ స్థానంలో ఉంటే అత్యంత అననుకూల దేశాల్లో మన దేశం ప్రథమ స్థానంలో ఉంది. అలాగే ప్రపంచంలో సంతోషంగా ఉండే దేశాల్లో భారత్ 108 వ ర్యాంకులో ఉంది. మహిళలకు అత్యంత ప్రమాద భరితమైన దేశాల్లో భారత్ నాల్గవ స్థానంలో వుంది.

జపాన్ ఆటంబాంబు ద్వారా వచ్చిన వినాశనాన్ని జయించింది. కానీ ఇన్నేళ్ళైనా మకిలి పట్టిన భావజాలం నుంచి మనం బయటపడలేకపోతున్నాం. మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఆచారాలు-అనాచారాలు కలగలిసిపోయిన ఆలోచనలు అథః పాతాళానికి నెట్టివేస్తున్నాయి. ఇవి చాలవన్నట్లు బాణామతి, చేతబడి లాంటివి నమ్మరాదని ప్రచారం చేస్తున్న ప్రభుత్వాలు యాగాలు, హోమాలు చేయించే చిత్రమైన పరిస్థితి మన దేశంలో కనబడుతోంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గర్వంగా చెప్పుకుంటున్నాం. కానీ వాస్తవానికి కులం అనే పంజరంలో ప్రజాస్వామ్యం బందీ అయింది. వ్యక్తి విలువల కన్నా, సేవా భావం కన్నా కుల, అర్థ, అంగ బలాలే గెలుపోటములను నిర్ణయిస్తున్నాయి. ఇక చట్టాలు, న్యాయాలు, వగైరా వ్యవహారాలు సామాన్యులు అందుకోలేనంత ఎత్తులో అత్యంత విలువైన వ్యవహారాలుగా మారి, విలువలు పోగొట్టుకుంటున్నాయి. దేశంలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు దాదాపు 3 కోట్లు. ఓ జీవిత కాలానికి కూడా ఇవి తీరేనా? ఇక అవినీతి ఓ నేరం అనే స్థాయిని దాటి ఎప్పుడో ఓ హక్కుగా మారిపోయింది. నైతికత అనే ప్రస్తావనే లేదిప్పుడు. ఒకప్పుడు అవినీతి పరుణ్ణి వెలివేసినట్టు చూసే స్థితి నుంచి అభిమానంతో కౌగిలించుకొని హారతి పట్టి ఆహ్వానించే స్థితికి ఎదిగాం. స్వాతంత్ర్యం కోసం పోరాడిన దేశంలో మెజారిటీ ప్రజలకు స్వతంత్రతకు, విశృంఖలానికి తేడా తెలియని పరిస్థితి. రాంగ్ రూట్‌లో వెళ్తూ ప్రమాదాలు చేసే వాళ్ళతో మొదలుపెడితే అవినీతి పరులు, దోపిడీ దొంగలు, అసాంఘిక శక్తులు కూడా తమ హక్కుల గురించి వాదించుకోగలిగినంతగా మన ఆలోచనలు దిగజారాయి.

దేశభక్తి అంటే దేశాన్ని పొగడటం, అతిశయాలు చెప్పటం, ఇతర దేశాలను దూషించడం కాదు. ఆగస్టు 15, జనవరి 26 న జెండా ఎగరవేయడం, క్రికెట్ మ్యాచ్‌లో గెలిస్తే టపాకాయలు కాల్చడం లాంటివే దేశభక్తి అనిపించుకోదు. ప్రపంచ పటంలో ఎక్కడున్నాయో కూడా తెలియని దేశాలు, సరిగ్గా పేరు కూడా మిగతా ప్రపంచానికి తెలియని దేశాలు, ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తుంటే వంద కోట్ల జనాభా గల మనం ఒకటో అరో మెడల్స్ సాధిస్తున్నాం. 'మా తాతలు నేతులు తాగారు, త్రేతాయుగంలోనే మా దగ్గర విమానాలున్నాయి, అన్నీ వేదాల్లోనే ఉన్నాయి' అనే అసంబద్ధ అసమర్థ ఆలోచనలను నర నరాల్లో జీర్ణించుకున్నాం. ఇకనైనా 'నేను అనే అహం, అహంకారం, అహంభావం, మాకే అన్నీ తెలుసు మిగతా ప్రపంచానికి నాగరికత నేర్పిందే మేము' లాంటి ఆలోచనలను పాతిపెట్టి నవ భారతానికి పునాదులు వేయాలి. ఆగస్టు 15 అంటే లక్ష్యం లేని ఊకదంపుడు ఉపన్యాసాలు కాదని తెలుసుకోవాలి. ఉన్నత లక్ష్యాలను సాధించే వేదికగా ఈ స్వాతంత్ర దినోత్సవాన్నైనా మార్చుకుందాం!

సెల్: 9440734501.

టిడిపి అభ్యర్థిని ఓడించడం అవసరం



వి శంకరయ్య

విశ్లేషణ

నంద్యాల ఎన్నికలు అన్ని వర్గాల్లో ఉత్సుకతను పెంచుతున్నాయి. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిని ఎందుకు ఓడించాలి? ప్రస్తుతమిది మిలియన్ డాలర్ల ప్రశ్న కాదు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి దృష్ట్యా బడుగు, బలహీన వర్గాల క్షేమం దృష్ట్యా ఆవశ్యకత సంతరించు కొన్నది. వామపక్ష ప్రజాతంత్ర శక్తులకు పెను సవాలు కూడా. ఇందులో రెండు అంశాలు ఇమిడి వున్నాయి. ఒకటి జాతీయ నేపథ్యం, రెండు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు. రాష్ట్రంలో ఒక మారు మూల జరుగుతున్న ఈ ఉప ఎన్నికకు జాతీయ స్థాయి నేపథ్యం లేకపోలేదు. నిన్న మొన్నటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన పార్టీ ఫిరాయింపుల గురించి మీడియాలో వార్తలు వచ్చేవి. కానీ స్వచ్ఛ భారత్ ఇంకా ఆకర్షణీయమైన పథకాలతో, నినాదాలతో కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి తన నిజ స్వరూపాన్ని క్రమేణా ప్రదర్శిస్తోంది.

గుజరాత్‌లో రాజ్యసభ ఎన్నికల సందర్భంగా ... తెలుగు రాష్ట్రాల కన్నా హీనంగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడింది. బీహార్‌లో ప్రజా తీర్పును మంటగలిపి మహా కూటమి నుంచి ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను చీల్చి ఇద్దరూ అధికారంలోకి వచ్చారు. దేశం మొత్తం మీద మత దురహంకారంతో 'గో రక్షణ' సాకుతో దళితులను-మైనార్టీలను వేధిస్తున్నారు. తమిళనాడుపైనా పడ్డారు. ఈ క్రమంలో ఏపిలో జరుగుతున్న ఉప ఎన్నికలలో... వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బిజెపితో అంటకాగుతున్న తెలుగుదేశం పార్టీని మట్టి కరిపించవలసి వుంది.

మొగ్గలోనే ఈ రెండు పార్టీల బుల్డోజర్ రాజకీయాలను నిలుపుదల చేయాలి. 2014 ఎన్నికల్లో బిజెపి, టిడిపి పార్టీల నేతలు ప్రజలకు చేసిన వాగ్దానాలు అమలు కాలేదు. ఐదేళ్ళు కాదు పదేళ్ళు ప్రత్యేక హోదా కావాలని పదే పదే ప్రసంగాలు చేసిన ముఖ్యమంత్రి తుదకు నీరుగారి పోయారు. ఈ రోజు ఎన్నికలు జరుగుతున్న వెనుకబడ్డ ప్రాంతమైన రాయలసీమకు చట్టబద్ధంగా కల్పించిన ప్రత్యేక ప్యాకేజి కూడా సాధించ లేని ముఖ్యమంత్రి సీమ ఉద్ధారకుడి అవతారం ఎత్తుతున్నారు. తుదకు బిజెపి, సంఘ పరివార శక్తుల అకృత్యానికి బలైన దళిత విద్యార్థి వేముల రోహిత్ కుటుంబాన్ని పరామర్శించే సాహసం కూడా ముఖ్యమంత్రి చేయలేక పోయారు. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల ఫలితాల నమూనాకు సూచికగా వుండబోయే నంద్యాల ఉప ఎన్నికలో తెలుగు దేశం అభ్యర్థిని ఓడించాల్సి వుంది. ఇందులో మరో కోణం కూడా వుంది. తెలుగు దేశం పార్టీతో పోటీ పడుతున్న, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా బిజెపితో ఇటీవల చెలిమి చేసింది. ఈ పూర్వ రంగంలో నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా జగన్‌కు బిజెపి ఝలక్ ఇచ్చింది. తెలుగుదేశం అభ్యర్థిని బలపరుస్తూ ప్రకటన చేసింది. ఇదేమీ అనూహ్యం కాదు.

దీనికి తోడు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు, పరిణామాలను పరిశీలిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలను ఈ మూడేళ్ళ కాలంలో పట్టించుకున్న దాఖలా లేదు. రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలకు జీవం పోస్తున్నారు. ఈ ఏడు వరదలు వచ్చిన తర్వాత గానీ ఉత్తరాంధ్రలో వంశధార, నాగావళి నదుల అనుసంధానానికి పూనుకున్నారు.



ఈ ప్రభుత్వం ఎవరి పక్షం వహిస్తోంది? అధికారంలోకి రాగానే డికెటి భూములకు శాశ్వత పట్టాలిస్తామని చెప్పిన తెలుగుదేశం అధినేత నేడు భూ బ్యాంక్ పేర సన్న, చిన్నకారు రైతులకు, దళితులకు ఇచ్చిన భూముల నుంచి వారిని వెళ్ళగొడుతున్నారు. తెలుగు తమ్ముళ్ళకు ఫలహారంగా మారిన నీరు-ప్రగతి పథకం కింద లేని కుంటలు, చెరువులు తవ్వడానికి దళితుల భూములే కావాల్సి వచ్చింది.

ఉప ఎన్నికలు వచ్చినందున పచ్చి అవకాశవాదంతో నంద్యాలకు రూ.1500 కోట్లు కేటాయించారు. ఇందులో 50 శాతం నిధులైనా వెనుకబడిన రాయలసీమలోని నియోజక వర్గాలకు ఎందుకు కేటాయించలేదు? ఇది కేవలం ఆపద మొక్కే. అందుకే నిధులు కావాలంటే ఎమ్మెల్యేలు పోవాలని ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించినట్లు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఇదే నిజమైతే తెలుగుదేశం క్యాంపులో ఎలాంటి భావజాలం చక్కర్లు కొడుతుందో ఊహించుకుంటేనే భయమేస్తోంది. ముఖ్యమంత్రి మాటల్లో విశ్వసనీయత కన్పించదు. ఇటీవల అనంతపురం జిల్లాకు వచ్చినప్పుడు పట్టిసీమ జలాలు తాగుతున్నందుకు సీమ ప్రజలు మహదానందంతో వున్నారని వ్యాఖ్యానించారు. ఎంత అవమానకరం? గతేడాది హంద్రీ-నీవా ద్వారా 30 టిఎంసిలు కూడా సరఫరా కాలేదు. వాస్తవం చెప్పాలంటే గతంలో తొమ్మిదేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా వుండి సీమకు చేసిందేమీ లేదు.

కృష్ణా నదిలో 330 టిఎంసిల మిగులు జలాలు వున్నాయని రాజారావు రిపోర్టు చెప్తున్నా దాన్ని పక్కన పడేశారు. కృష్ణా నదిలో మిగులు జలాలను నిర్ధారించమని బూటకపు కమిటీ వేశారు. ఈ చర్యల ద్వారా సీమ పథకాలను అటకెక్కించిన నేరానికి ముఖ్యమంత్రి సీమ ప్రజలకు ముందుగా జవాబు చెప్పవలసి వుంది. ఆ తొమ్మిదేళ్ళలో మిగులు జలాల ఆధారంగా వున్న ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించి తుది దశకు తీసుకొని వచ్చి వుంటే నేడు సీమ ఇలా వుండేది కాదు. అతి తక్కువ వ్యయంతో ఈ ప్రాజెక్టుల నిర్మాణం జరిగేది. రెండేళ్ళలో పోలవరం లాంటి భారీ ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పే ముఖ్యమంత్రి తొమ్మిదేళ్ళ కాలంలో ఎంతో స్వల్పమైన మూడు సీమ ప్రాజెక్టులను నిర్మించలేక పోయారా? విజయవాడ, విశాఖపట్నాలకు పరిశ్రమలు తీసుకురావడం ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఆనాడే పునాది పడివుంటే తదుపరి పదేళ్ళ కాలం కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం చేసినా నేడు రాష్ట్ర విభజన జరిగినా ఇంత దుస్థితిలో వుండే వారం కాదు కదా? ఈ రోజే గన్నవరం విమానాశ్రయం గుర్తుకు రావడాన్ని ఏమనాలి? ఆ రోజుల్లో సీమాంధ్ర ప్రాంతాన్ని పూర్తిగా గాలికి వదిలి పెట్టిన నేరాన్ని ముఖ్యమంత్రి అంగీకరించిన తర్వాతనే తదుపరి పదేళ్ళ కాలం అధికారం సాగించిన కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లభిస్తుంది. దుర్భిక్ష ప్రాంతాల్లో ఎన్టీఆర్ ప్రతిపాదించిన సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం గతంలోనే సాగించి వుంటే 2004లో ఓటమి చెందేవారు కాదు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాజశేఖరరెడ్డి 'జల యజ్ఞం' పేర 'ధన యజ్ఞం' సాగించే అవకాశం వుండేది కాదు. ఇవన్నీ అటుంచి వంద టిఎంసి కృష్ణా జలాలను కర్ణాటకకు కేటాయించిన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్... సీమ ప్రాజెక్టుల నిర్మాణం ఒక దశకు వచ్చి వుంటే విధిగా నీటి కేటాయింపులు చేసి వుండేది.

ఈ మూడున్నరేళ్ళ కాలంలో తెలుగుదేశం పాలనలో మానవీయ కోణం దివిటీ పెట్టి వెతికినా కన్పించడం లేదు. గోదావరి పుష్కరాల సందర్భంగా 29 మంది, చిత్తూరు జిల్లా ఏర్పేడులో ఇసుక అక్రమ రవాణా అడ్డుకున్న సందర్భంగా 14 మంది మృత్యువాత పడడంలో నేరస్తులెవరో ప్రభుత్వం ఇంతవరకు గుర్తించలేదు. మరో వైపు రాష్ట్ర బొక్కసం నుంచి కాంట్రాక్టర్ల నిలువు దోపిడీ సాగుతోంది. ఇపిసి పద్ధతిలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు మధ్యలో పనులు నిలిపివేసి వెళితే పెరిగిన అదనపు వ్యయాన్ని సదరు కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేయవలసి వుంది. ఈ మూడున్నరేళ్ళ కాలంలో ఒక్క కాంట్రాక్టరు నుంచి కూడా ఒక్క పైసా వసూలు చేయలేదు. పైగా 60(సి) క్లాజు కింద మిగిలిపోయిన పనులను విడగొట్టి అంచనాలు ఎక్కడికక్కడికి పెంచేస్తున్నారు. ఒక సందర్భంలో 10 కోట్ల రూపాయల పనులను రూ.110 కోట్లకు పెంచి పరిపాలనా అనుమతి లేకుండా బిల్లులు జరిగిన సందర్భం వుంది. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే కాంట్రాక్టర్లకు ఒక వైపు దోచి పెడుతున్నారు. ధరలు పెరిగాయని ఎప్పటికప్పుడు రేట్లు పెంచుతున్నారు. కానీ ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం సందర్భంగా నిర్వాసితులౌతున్న లక్షలాది మందికి మాత్రం ఒక్క పైసా పెంచేందుకు ప్రభుత్వం సిద్ధపడటం లేదు. పైగా పరిహారం చెల్లించకనే భూములు స్వాధీనం చేసుకొని పోలీసు జులుంతో నిర్వాసితులను పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్నారు. ప్రస్తుతం వంశధార నిర్వాసితుల గోడు దయనీయంగా వుంది. ఇదంతా పరిశీలిస్తే ఈ ప్రభుత్వం ఎవరి పక్షం వహిస్తోంది? అధికారంలోకి రాగానే డికెటి భూములకు శాశ్వత పట్టాలిస్తామని చెప్పిన తెలుగుదేశం అధినేత నేడు భూ బ్యాంక్ పేర సన్న, చిన్నకారు రైతులకు, దళితులకు ఇచ్చిన భూముల నుంచి వారిని వెళ్ళగొడుతున్నారు. తెలుగు తమ్ముళ్ళకు ఫలహారంగా మారిన నీరు-ప్రగతి పథకం కింద లేని కుంటలు, చెరువులు తవ్వడానికి దళితుల భూములే కావాల్సి వచ్చింది. తాము ఇళ్ళు కట్టుకోవడానికి, కార్లు కొనుక్కోవడానికి నీరు-ప్రగతి పనులు ప్రారంభించారని 'దేశం' శ్రేణుల్లో జరుగుతున్న ప్రచారం విభ్రాంతిని కలుగజేస్తోంది. ముఖ్యమంత్రి ఏ ప్రాజెక్టు వద్దకు వెళుతున్నా ముందుగా పోలీసు పహారా పెట్టి నిర్వాసితులను దాపులకు కూడా రానివ్వడం లేదు. అదే సమయంలో వారికి అండగా వుండే వామపక్ష ప్రజాతంత్ర శక్తులను గృహ నిర్బంధం చేస్తున్నారు.

వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఎడల ముఖ్యమంత్రి పాశవిక వైఖరి తీసుకోవడానికి మరో కారణం కూడా వుంది. కమలనాథులను ప్రసన్నం చేసుకొనేందుకు ఈ దమనకాండ సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని మట్టి కరిపించాల్సిన బాధ్యత నంద్యాల ఓటర్లకే కాకుండా రాష్ట్ర ప్రజలందరి మీదా వుంది.

(రచయిత విశ్రాంత పాత్రికేయుడు),9848394013.

నాణ్యమైన విద్య ఇక మిథ్య!



కె. విజయగౌరి

చర్చ

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో విద్యారంగా నికి అనేక సవాళ్లు ఎదురయ్యాయి. సంపూర్ణ అక్షరాస్యత ఇంకా ఆమడ దూరంలో ఉంది. దేశదేశాల్లో కామన్‌స్కూలు ఎడ్యుకేషన్ అమలు చేస్తున్నారు. విద్యను ప్రభుత్వ రంగంలోనే నిర్వహిస్తున్నారు. బడ్జెట్‌లో కేటాయింపులు అధికం చేస్తున్నారు. మాతృభాషలో విద్యా బోధన చేస్తున్నారు. మన దేశంలో, రాష్ట్రంలో వీటికి భిన్నంగా సంస్కరణలు అమలు చేస్తున్నారు. విద్యా రంగాన్ని విస్మరిస్తున్నారు. రెండు ప్రభుత్వాలు అనుసరి స్తున్న విధానాలను పరిశీలిస్తే ఇదంతా ఎందుకో అర్థమౌతుంది.

బాల కార్మికుల పనికి చట్టబద్ధత

బాల కార్మికులను వెట్టిచాకిరీ నుండి విముక్తి చేయాలనే చట్టాలను ప్రపంచ వ్యాప్తంగా అమలు చేయాలని, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఒ), యునిసెఫ్ లాంటి సంస్థలు హెచ్చరిస్తున్నా మన పాలకులకు పట్టడం లేదు. బిజెపి అధికారంలోకి రాగానే బాల కార్మికుల పనికి చట్టబద్ధత కల్పించాలని పార్లమెంటులో చట్టం చేశారు. బాలల పనికి చట్టబద్ధత కలిగించడం సమాజానికి కీడు చేస్తుందని అంతర్జాతీయ చట్టాలు, న్యాయస్థానాలు చెప్తున్నా వినిపించుకోవడం లేదు. ఇటువంటి చట్టాలతో నిరక్షరాస్యత మరింత పెరుగుతుందని తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వం బాలల హక్కులను హరిస్తోంది. ఇదంతా చూస్తుంటే 'అమ్మా నాన్నలతో పాటు మీరు కూడా పనిలోకి వెళ్లండి. డబ్బులు సంపాదించండి' అని చెప్పకనే చెప్తున్నట్టుంది. దీన్నిబట్టే ఆర్థిక సంస్కరణల తీవ్రత ఎంత ప్రమాదకర స్థాయిలో ఉందో గమనించవచ్చు.

నూతన విద్యావిధానం 2016

ఒక్క మాటలో చెప్పాలంటే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు విద్యను ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి రూపొందించిన విధానమిది. బిజెపి అధికారంలోకి వచ్చాక మతతత్వ ధోరణులతో కూడిన పాఠ్యాంశాలు జొప్పించడం, ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం (పిపిపి), డిటెన్షన్ విధానం అమలు వంటివి నేడు విద్యారంగానికి సవాలుగా ఉన్నాయి. జాతి నిర్మాణం కోసం విద్య అని, దేశానికి కావలసిన మేధావులను తయారు చేసుకోవాలని చెప్పే పాలకుల ఉపన్యాసాలు, ప్రచారాలు, నూతన విద్యావిధానం ద్వారా సాధ్యపడతాయా? విద్యారంగంలో ప్రయివేటు వారి పెత్తనం పెంచి ప్రభుత్వ విద్యకు తూట్లు పొడవటం జాతీయ స్ఫూర్తికి విరుద్ధం కాదా? డిటెన్షన్ విధానంతో మరింత మంది డ్రాపవుట్సుగా మారే ప్రమాదం ఉందని తెలిసి మేధావులు, విద్యావేత్తలు వద్దంటున్నా ఎందుకు అమలు చేస్తున్నట్లు? విద్యా వ్యాపార ధోరణులు పెరుగుతున్న కొద్దీ మార్కెట్‌లో కార్పొరేట్లకు అనుగుణంగా సిలబస్ రూపొంది స్తున్నారు. 'విదేశీ యూనివర్శిటీ బిల్లు' ఈ నేపథ్యం నుండి వచ్చినదే. అంతర్జాతీయ వ్యాపారులకు మరింత స్వేచ్ఛనిచ్చి ఆహ్వానించడమే. 1990లో నూతన ఆర్థిక సంస్కరణలను ఈ ధోరణులతోనే ప్రారంభించారు. వాటిని మరింత వేగవంతం చేయటంలో నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృతకృత్యుల య్యాయి. 'అందరికీ నాణ్యమైన విద్యను అందించే బాధ్యత మాది' అనటం లేదు. 'భోజనాన్ని ఒక సంస్థకు అప్పగిస్తాం, శిక్షణలు ఒకరికి అప్పగిస్తాం. మౌలిక వసతులు మరొకరికి అప్పగిస్తాం. ప్రభుత్వ పరంగా మా అధీనంలో దేనినీ ఉంచబోం' అని చెప్పకనే చెప్తుంది పిపిపి. ఇదే నూతన విద్యావిధానం 2016 అసలు రూపం.



'అందరికీ నాణ్యమైన విద్యను అందించే బాధ్యత మాది' అనటం లేదు. 'భోజనాన్ని ఒక సంస్థకు అప్పగిస్తాం, శిక్షణలు ఒకరికి అప్పగిస్తాం. మౌలిక వసతులు మరొకరికి అప్పగిస్తాం. ప్రభుత్వ పరంగా మా అధీనంలో దేనినీ ఉంచబోం' అని చెప్పకనే చెప్తుంది పిపిపి.

మధ్యాహ్న భోజన పథకం

'ప్రభుత్వ బడులు, మధ్యాహ్న భోజనం చేయడానికే ఉన్నట్లు ఉన్నాయి. నాణ్యమైన చదువు రావడం లేద'ని ఆ మధ్య ఒక కేంద్ర మంత్రిగారు సెలవిచ్చారు. నాణ్యమైన విద్య రావాలంటే కడుపు నిండా తిండి కూడా వుండాలి. ఉపాధులు, కూలి పనులు లేక భారీ సంఖ్యలో వలసలు పోతుంటే వలసలను ఆపలేని పాలకులు ఆ కుటుంబాల పిల్లలు తిండి కోసమే బడులకు వస్తున్నారని వ్యాఖ్యానించడం దౌర్భాగ్యం. అక్షయ, ఇస్కాన్ వంటి సంస్థలతో రహస్య ఒప్పందాలు కుదుర్చుకుని ఈ పథకం బాధ్యత నుండి కూడా వైదొలుగుతుంది. పాఠశాల విద్యారంగానికి అనుబంధంగా ఉండే అంశాలన్నింటిని బలహీన పరుస్తుంటే నూరు శాతం నమోదు, నాణ్యమైన విద్య, భోజనం ఎలా సాధ్యం?

కేంద్ర- రాష్ట్ర బడ్జెట్ల కొరత

కేంద్ర ప్రభుత్వం ఏడాదికేడాది విద్య కోసం బడ్జెట్ కుదిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు కుదించింది. కేంద్ర పథకాల నిధులతో ప్రారంభమైన అనేక అంశాల్లో బడ్జెట్‌ను పూర్తిగా నిలిపివేశారు. దీంతో ఇది విద్యపై తీవ్ర ప్రభావం చూపుతుంది. సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ) కిందనే అనేక పథకాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా నడుస్తున్నాయి. ఎస్ఎస్ఎ కు బడ్జెట్‌లో నిధులు అరకొరగా ఉన్నాయి. కనుకనే మౌలిక వసతుల లేమి కొనసాగుతోంది. అన్ని సంక్షేమ పథకాలు ఈ ప్రాజెక్టు కింద అమలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిధులను నిలుపదల చేసింది. కనుకనే ఈ పథకాలలో పని చేసే బోధన-బోధనేతర సిబ్బంది వెట్టిచాకిరీ చేస్తున్నా వేతనాలు రావడం లేదు. ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ఆంగ్ల మీడియం ఆదర్శ పాఠశాలలు' నేడు బాలారిష్టాలలో ఉన్నాయి. ఆడపిల్లల రక్షణ కోసం ప్రారంభించిన కెజిబివిలు రక్షణ లేక కష్టాల్లో వున్నాయి. ఐదుగురు టీచర్లతో ప్రారంభించిన ఆదర్శ పాఠశాలలు ఆమడ దూరంలో ఉన్నాయి.

స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం

వాణిజ్య సంస్థ ఫిక్కీ లాంటి వారితో సంప్రదించి ఒప్పందాలు కుదుర్చుకుని, వారి లాభాలకు అనుగుణంగా ఈ చట్టాన్ని తెచ్చారు. ఇందులో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజల మనోభావాలతో ఏమాత్రం సంబంధం లేదు. 1982 నుండి ప్రజల విద్య అభివృద్ధి కోసం చేసుకున్న చట్టాలను, విద్యాహక్కు చట్టాన్ని, బాలల హక్కులు కాలరాసే విధంగా... హడా విడిగా ఈ చట్టాన్ని ఎందుకు తీసుకొచ్చారనేది ఆలోచించాల్సిన విషయం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరి స్తున్న సంస్కరణల పాప ఫలితమే ఈ చర్య అని చెప్పక తప్పదు. ఇలాంటి విధానాలు, సంస్కరణల అవలంభించడంవల్ల చిన్నారులకు చదువు వస్తుందా! ప్రజలకు నిజంగా చదువు అందించాలనే ప్రభుత్వాలు ఇలాగేనా చేసేది? ప్రభుత్వ విద్యను కార్పొరేట్ల హస్తగతం చేసే 'స్వతంత్ర పాఠశాలల చట్టాలను' తెచ్చి వాటిని దేశంలో, రాష్ట్రంలో గుమ్మరిస్తే చదువు రాదు సరికదా నిరక్షరాస్యత మరింత పెరిగిపోతుంది. దేశానికి ప్రమాదకరమైన ఈ విధానాలపై ప్రజల భాగస్వామ్యంతో మేధావులు, విద్యా వేత్తలు, ప్రజాతంత్ర వాదులు మరో పోరాటానికి సిద్ధం కాకపోతే ప్రజల విద్య, కార్పొరేట్ల విద్యగా మారిపోతుంది.

(రచయిత యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు) .

అతనొక దర్జీ



పిలుపుకు మాత్రమే అతనొక దర్జీ!
కానీ....
దైవానికీ,దేహానికీ ఆధ్యాత్మిక బంధంలా
పెద్ద చక్రానికీ,చిన్న చక్రానికీ
అనుసంధాన జంధ్యం వేసే గొప్ప పురోహితుడు
మిషన్ హెడ్ పై చిన్ని జండాకర్రలా ఉన్న ఊచకు
దారపు కండెను నిలిపి సెల్యూట్ చేసే దేశభక్తుడు
రెప్పల్లో తొట్రుపాటు లేకుండా
వస్త్ర అంచుల్లో కుట్టును చేజారనివ్వని
సరి హద్దు సైనికుడు
అనవసరపు గుడ్డను తెరమరుగు చేసి
ముక్కకు,ముక్కను జతచేసే ఆధునిక శుశ్రుతుడు
కాజా గాట్లచుట్టూ రంగుదారాలతో రైతులా
కంచెవేసి
లిల్లీపుట్ యుద్ధవీరుని చేతిలో డాలులా ఉన్న
గుండీలతో స్నేహం కుదిర్చే మానవతావాది
తాను కుట్టిన దుస్తుల్లో దూరిన దేహాలకు
నిలువెత్తు గౌరవం తెచ్చిపెట్టే ఉన్నత సంస్కారి
ఇన్ని నైపుణ్యాల మొనగాని పై
శత్రు సైనికులల్లే పెట్టుబడిదారీ బడాబాబుల
రెడీమేడ్ దుస్తుల విపత్కర దాడి
ప్రపంచీకరణ బల్లెపుపోటుకు
మిషన్ చక్రం వ్రక్కలు,విరిగిన సూది,తెగిన దారం
ఒంట్లో ఆకలి దేవుని హాహాకారాలు
ఇంట్లో దరిద్రదేవత తాండవాలు
ఆత్మహత్యలే ఆపద్బాంధవులు
పాలకులారా!
ఒక్కసారి మీ దృష్టి ఇటు మరల్చండి
చేతివృత్తులకు చేయూతనందించండి
నాణ్యతా, నైపుణ్యాల వెన్నులు తట్టండి
దర్జీల బతుకుల్లో దరహాసం నింపండి

పెంకి విజయ కుమార్
95533 92949

ధ్యాన్‌సే.. సునియే.. మేరా మనకీ బాత్!!

"ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా ఇంకూసేపట్లో పెద్దరాజావారు.. రేడియోలో జాతినుద్దేశించి పెసంగించనున్నారు. యావన్మందీ బాసిపెట్లేసుకుని.. మూతిమీద ఏలేసుకుని కుదురుగా కూకుండొహో..!!" టముకేసి మరీ.. జనాలందర్నీ.. రేడియో రూమ్ దగ్గరకు రమ్మని పిలిచాడు బిళ్ళబంట్రోతు.

"రేయ్.. బంట్రోతూ.. మీ పెద్దాయనకీ పనీపాటుండదా..? నెలకోపాలి రేడియోలో.. 'ధ్యాన్‌సే సునియే..! భాయియోం.. బెహనోం..' అంటూ ఊదరగొట్టడమేనా..?! అందులో పనికొచ్చే ఒక ముక్కయినా ఉంటుందా?!" కసురుకున్నాడు ఇరుగు పొరుగు ఆసామి.



ఊసు

"ఇదిగో అప్పలకొండా..! పెద్దసారుగోరి పెసంగాన్ని ఏదైనా యెటకారం సేత్తే సేయిగానీ.. నన్ను పట్టుకుని బంట్రోతూ.. గింట్రోతూ అనమాక.. పిలిత్తే.. బిళ్ళబంట్రోతూ.. అని ఫుల్ పేరెట్టి పిలు.. లేకపోతే.. మానేసేయ్..!" బుర్ర మీసాలు దువ్వుకుంటూ మరీ చెప్పాడు బిల్లబంట్రోతు.

"ఓర్నీ.. నీ స్వామి భక్తి సల్లగుండ.. అంటే మీ పెద్దాయన్ని ఎవరేమన్నా పట్టించుకోవన్న మాట.." నవ్వుతూ భుజం తట్టి అభినందించాడు అప్పలకొండ.

"అయన్నీ నాకు తెల్వదు.. కూసేపట్లో.. పెద్దసారుది.. రేడియోలో పెసంగం వత్తదంట.. పెసిడెంటుగోరు సెప్పమంటే.. టముకోడ్ని ఎంటేసుకుని సెప్తున్నా.. రేడియో రూమ్ కాడ కూకుంటే కూకోండి.. లేదంటే మీ ఇట్టం.." అంటూ మరోసారి మూతిమీద గుబురుగా పెరిగిన బుర్రమీసాలు సవరించుకుని అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు బిళ్ళబంట్రోతు.

అనుకున్న సమయానికే.. రేడియోలో పెద్దరాజావారు జాతినుద్దేశించి "ధ్యాన్‌సే సునియే..! యే మేరా.. మనకీ బాత్‌హై!!" అంటూ సోదాహరణంగా అనేక విషయాలపై ప్రసంగించారు. ఊర్లోని ప్రెసిడెంట్ పోరు పడలేక.. గ్రామప్రజలు కూడా.. ఎంతో భక్తితో వింటున్నట్టుగా.. తమ చెవులు.. పదింతలు చేసుకుని వినసాగారు. పెసంగం ముగిసింది.

000

"అబ్బబ్బా.. పెద్దరాజావారు.. ఏం పెసంగించార్రా..! మాటాడతా ఉంటే.. అట్టా.. చెవులు రిక్కించి మరీ ఇంకా.. ఇంకా.. ఇనాలనిపిత్తందిరా..!! నిజంగానే పెదరాజావారు చానా గ్రేట్" కళ్ళు తుడుచుకుంటూ.. ఎంతో వినయవిధేయలతో.. తన భక్తిని ప్రకటించాడు అప్పలకొండ.

"ఏంట్రా అప్పలకొండా... నీకు నిజ్జంగానే.. పెద్దాయన మాటాడింది.. అర్థమైందా?!" డౌటొచ్చి అడిగాడు స్నేహితుడు సుబ్బయ్య.. అలియాస్ సుబ్బి.

"ఓరేయ్.. సుబ్బిగా.. బియ్యం ఉడికిందో లేదో సెప్పడానికి.. బియ్యంకుండలో చెయ్యెట్టి వన్నమంతా పట్టుకోవాలా ఏందిరా? ఒక్క మెతుకు పట్టుకుని సూత్తే చాల్దా?" చాలా గొప్పగా సెలవిచ్చాడు అప్పి.. అలియాస్ అప్పలకొండ.

"అబ్బో.. నువ్వు చానా ఎదిగిపోయావురా..! ఎక్కడో ఉన్న పెద్దరాజావారు రేడియోలో మాడాడతాంటే.. నువ్విక్కడ్నుంచే ఆయన్ను అర్థం చేసుకున్నావు సూడూ.. నీలో ఉన్న ఆ టాలెంట్‌కు ఎంత మెచ్చుకున్నా తక్కువేరా..!" గట్టిగా భుజం చరిచాడు సుబ్బి.

"ఒరేయ్.. నాలుగు మంచి ఇషయాలు సెప్పేటోళ్ళనీ.. నాలుగు మంచి పనులు చేసేటోళ్ళని.. మనం ఎంకరేజ్ సెయ్యాల్రా..! అట్టా సేత్తేనే కదా.. ఆళ్ళు మరిన్ని నాలుగుపనులు సేత్తారు.." భక్తి టీవీల్లో యాగంటివారు చెప్పినంత లౌక్యంగా చెప్పుకొచ్చాడు అప్పలకొండ.

"ఇంతకీ పెద్దరాజావారు.. రేడియోలో పెసంగించారు గందా.. ఏం సెప్పారో.. కూసింత వివరించి సెప్పరా..?" ఏమీ తెలియనట్టు మొఖంపెట్టి అడిగాడు సుబ్బి.

"అది.. ఆయనగోరి మనకీ బాత్‌హై..! ఆ మాత్రం తెల్వకపోతే ఎట్టా..? ఊరికే పొద్దత్తమానూ.. తిని కూకుంటే కాదు.. కూసింత హిందీ బాస నేర్చుకోవాలి మరి" ఉచిత సలహా పడేశాడు అప్పి.

"ఓర్నాయినోయ్.. ఊళ్ళో నీబోటోళ్ళు మాటాడింది అర్థం చేసుకోడానికే తలపేణం తోక్కొత్తుంటే.. మళ్ళీ.. మీ పెదరాజావారు మాటాడేది కూడా అర్థం చేసుకోవాలంటే.. ఈ మట్టిబుర్ర సరిపోద్దా సెప్పు..? నాకంత ఓపిక లేదుగానీ.. అదేదో నువ్వే క్లియర్‌గా ఇడమర్చి సెప్పు.." రిక్వెస్ట్‌గానే అన్నాడు సుబ్బి.

"అదేరా.. ఆయన ఏమన్నాడంటే.. 'ధ్యాన్‌సే సునియే..!" అని అప్పలకొండ మొదలెట్టగానే.. "ఒరేయ్.. ఇప్పటిదాకా.. రేడియోలో ఇన్నాం కద్రా.. నువ్వు 'ధ్యాన్‌సే సునియే..!' అని వచ్చిరాని బాసలో చంపబాక.." కాస్త చిరాకుపడ్డాడు సుబ్బి.

"రేయ్ సుబ్బిగా..! నీకు ఒకటే కంగార్రా.. 'ధ్యాన్‌సే సునియే..!' అంటే.. 'కూసింత బుర్రపెట్టి విన్రా!' అని అర్థం.. అది నీకు సెప్తా ఉంటే.. ఊరికే సీమటపాకాయ్ మాదిరి ఎగురుతావెందుకు?" బుంగమూతి పెట్టాడు అప్పి.

"సరిసర్లేరా బాబూ.. బుర్రపెట్టే ఇంటాగానీ.. సెప్పు సెప్పు.." లేని ఆసక్తిని ప్రదర్శించాడు సుబ్బి.

"ఇప్పుడు.. ఆ పెద్దాయనొచ్చాకే కదా.. దేశమంతా.. సుభ్రంగా మారిపోనాది.. అదే ఆయన సెప్పుకొచ్చాడు.. మన ఇల్లు బావుంటే.. మనసు బాగున్నట్టే.. మనసు బాగుంటే.. దేశం బాగున్నట్టే అని. అంతేకాదు.. మనమంతా డిజిటల్ ఇండియా కోసం కట్టపడాలి. అలా కట్టపడితేనే దేశం బాగుంటది.. అని కూడా చెప్పాడ్రా. ఆయన ఇంకేమన్నాడంటే.. పశువులు.. దేవుడితో సమానం.. ఆటికి గడ్డి. తవుడు, కుడితి..గెంజి పెట్టడమేకాదు.. రోజూ పొద్దుపొద్దున్నే ఆటి చుట్టూ తిరుగుతూ.. ఆటి మూత్రం కాస్త నోట్లో, మిగిలింది నెత్తిమీద జల్లుకుని పూజించాలి.. అప్పుడు మన పంటలు బాగా పండుతాయి.. అని ఎంత సక్కగా చెప్పాడ్రా..! అంత గొప్పగా ఎవరు సెప్తారు సెప్పు?" అంటూ సుబ్బిని అడిగాడు అప్పి.

"నువ్వన్నది కరెస్టేరా.. పెద్దనోట్లు తీసేసి.. డిజిటల్ ఇండియా అంటూ.. జనాలకి పంగనామాలు పెట్టడం.. అంత తేలిగ్గా ఎవరు మర్చిపోతారు సెప్పు?.. మన ఇంట్లో బుడ్డోళ్ళు నోట్లో బెల్లం ముక్క యేసుకోవాలన్నా మీ పెద్దసారోళ్ళు.. ఆళ్ళ కాషాయదళపోళ్ళ పర్మిషన్ ఇవ్వాల్సిందే. అంతెందుకు మీ పెద్దసార్‌కి.. పసిపిల్లల పేణాల కంటే.. పశువుల పేణాలే ఎక్కువ. సన్యాసి పాలనలో.. పాపం అభం శుభం తెలియని పసిగుడ్డులు రాలిపోతే.. కనీసం అయ్యోపాపం అనడం మానేసి.. 'ధ్యాన్‌సే సునియే.. మన్‌కీ బాత్‌హై..!' అని.. సొల్లు కబుర్లొకటి. అసలు నిన్ను కాదురా అనాల్సింది.." అని సుబ్బి.. కోపంతో ఊగిపోయేసరికి.. అక్కడ్నుంచి టింగ్‌మంటూ మాయమైపోయాడు అప్పి.. అలియాస్ అప్పలకొండ.

రాత-గీత : గంగాధర్ వీర్ల



అసలే వర్షాకాలం... కమ్మటి వాతావరణం... వీటికి తోడుగా పసందైన కాఫీ, వేడివేడి పకోడి తోడైతే ఆ కిక్కే వేరు...! ఎవరైనా సరే కిటికీలోంచి వర్షాన్ని చూస్తూ పకోడీని ఓ పట్టు పట్టాల్సిందే. అయితే ఎప్పుడూ ఒకేలాంటి పకోడీ తింటుంటే ఏం బాగుంటుందీ... అప్పుడప్పుడూ రకరకాల రుచులు ట్రై చేయాలి. జిహ్వా చాపల్యాన్ని తీర్చేసుకోవాలి. అందుకోసమే మీ ముందుకు రకరకాల వెరైటీ పకోడీలొచ్చాయి. ఓ ప్రయత్నం చేసి చూడండి. ఈ వర్షాకాలంలో పకోడీల పండగ చేసుకోండి.

ఆహా పకోడి!

పల్లీలతో..

కావల్సిన పదార్థాలు: పల్లీలు: రెండు కప్పులు, శనగపిండి: రెండు కప్పులు, బియ్యప్పిండి: అరకప్పు, ఉప్పు: సరిపడా, కరివేపాకు: నాలుగు రెబ్బలు, అల్లంముద్ద: టీస్పూను, కారం: రెండు టీస్పూన్లు, నూనె: వేయించడానికి సరిపడా.

తయారుచేసే విధానం: ముందుగా ఓ గిన్నెలో పల్లీలు, శనగపిండి, బియ్యప్పిండి, కరివేపాకు, అల్లంముద్ద, కారం, ఉప్పు, నూనె, వంటసోడా అన్నీ వేసి పకోడీ పిండిలా కలపాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి నూనెపోసి కాగాక, పిండిని పకోడీల మాదిరిగా వేసి తీయాలి.




ఆపిల్‌తో..



కావలసిన పదార్థాలు: మైదాపిండి– నాలుగు కప్పులు, పాలు– ముప్పావు లీటరు, ఉప్పు– పావు టీస్పూను, ఆపిల్స్– ఆరు, నూనె– ఎనిమిది కప్పులు.

తయారుచేసే విధానం: గిన్నెలో మైదాపిండి, పాలు, ఉప్పు వేసి దోశెల పిండిలా కలపాలి. ఆపిల్స్‌పై తొక్క తీసేసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఈ యాపిల్ ముక్కల్ని పిండిలో ముంచి నూనెలో డీప్‌ఫ్రై చేయాలి. అవి గోధుమరంగులోకి మారిన తరువాత తీస్తే సరి. రుచికరమైన ఆపిల్ పకోడీలు రెడీ..! వీటిని వేడిగా తింటుంటే ఇంకా తినాలనిపిస్తుంది.

స్పెషల్ పకోడి



ఈ కాలంలో మనం స్నాక్స్‌గా పకోడీలను రకరకాల పదార్థాలతో తయారు చేసుకుంటుంటాం. అయితే పల్లీలు, సోయా, కొర్రలు, బ్రెడ్, యాపిల్‌లతో చేసుకుంటే మంచిది. వాటిలో ప్రొటీన్లు, క్యాల్షియం, ఐరన్, ఫైబర్, విటమిన్– బి, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. అవి మన శరీరానికి మంచి బలాన్ని చేకూరుస్తాయి.

జానకి బడుగు, పోషకాహార నిపుణులు.

సోయాతో..

కావలసిన పదార్థాలు: సోయా చంక్స్: రెండు కప్పులు, గరంమసాలా: అరటీస్పూను, కారం: టీస్పూను, ఉప్పు: తగినంత, శనగపిండి: నాలుగు టేబుల్‌స్పూన్లు, బియ్యప్పిండి: రెండు టేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లిముద్ద: అరటీస్పూను, పసుపు: చిటికెడు, ఉల్లిముద్ద: రెండు టీస్పూన్లు, నూనె: వేయించడానికి సరిపడా.




తయారుచేసే విధానం: ఓ గిన్నెలో నీళ్లపోసి మరిగించాలి. స్టవ్ ఆఫ్ చేశాక అందులో సోయా చంక్స్ వేసి ఓ నిమిషం ఉంచి, నీళ్ల పిండేయాలి. ఇలా రెండు, మూడుసార్లు చల్లని నీళ్లలో కూడా వేసి కడిగి నీళ్ల పిండేయాలి. ఇప్పుడు వీటిమీద నూనె తప్ప మిగిలిన దినుసులన్నీ వేసి బాగా కలపాలి. తర్వాత తగినన్ని నీళ్ల కూడా పోసి కలపాలి. పాన్‌లో నూనెపోసి కాగాక మంటను మీడియంలో ఉంచి సోయా చంక్స్‌ను పకోడీల్లా వేసి వేయించి తీయాలి. వీటిని ఏదైనా చట్నీ, సాస్‌తో తింటే సరి.

కాజూతో..

కావలసిన పదార్థాలు: జీడిపప్పు – కప్పు, శనగపిండి – కప్పు, బియ్యప్పిండి – రెండు టేబుల్ స్పూన్లు, ఉల్లిపాయ – ఒకటి, నీరు – తగినన్ని, కారం – అర టీ స్పూను, ఉప్పు – రుచికి తగినంత, కరివేపాకు, కొత్తిమీర తరుగు – పావుకప్పు చొప్పున, నూనె – వేగించడానికి సరిపడా.

తయారుచేసే విధానం: ఒక పాత్రలో జీడిపప్పు, శనగపిండి, బియ్యప్పిండి, పొడుగ్గా తరిగిన ఉల్లిపాయ, కారం, ఉప్పు, కొత్తిమీర, కరివేపాకు తరుగువేసి నీటితో ముద్దలా కలుపుకోవాలి. తర్వాత కాగిన నూనెలో పిండిని పకోడీల్లా వేసుకోవాలి. వర్షాకాలంలో సాయంత్రం టిఫిన్‌గా టీతో పాటు వేడివేడిగా తీసుకుంటే బాగుంటాయి.



కొర్రలతో..



కావలసిన పదార్థాలు: పొడుగ్గా తరిగిన ఉల్లిపాయ ముక్కలు – కప్పు, జీలకర్ర – పావుచెంచా, అల్లంపచ్చిమిర్చి పేస్టు – పావుచెంచా, కొర్రపిండి, శనగపిండి – అరకప్పు చొప్పున, ఉప్పు – తగినంత, నూనె – వేయించేందుకు సరిపడా.

తయారుచేసే విధానం: ఉల్లిపాయముక్కల్లో అల్లంపచ్చిమిర్చి పేస్టు వేసి కలపాలి. తర్వాత వీటిపై నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసి బాగా కలుపుకోవాలి. పకోడీ గట్టిగా కావాలనుకుంటే.. పావు నుంచి అరకప్పు నీళ్ల చేరిస్తేచాలు. కాస్త మెత్తగా కావాలనుకుంటే కప్పు నీళ్ల పోసుకుని పిండిలా కలుపుకోవాలి. ఇప్పుడు పాన్‌లో నూనె వేడిచేసి ఈ పిండిని పకోడీల్లా వేసుకుని ఎర్రగా వేగాక తీస్తే చాలు.

నలుగురిలో ప్రత్యేకంగా



ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనుకోవడం సహజం. అలా అనుకోవడమే కాదు.. దానికి అవసరమైన సూత్రాలను కూడా పాటించాలి.

– ఆరోగ్యంగా ఉండాలంటే ఆరు నుంచి ఎనిమిది గంటలు మాత్రమే నిద్రపోవాలి. పగలు ఎక్కువగా నిద్రించకూడదు.

– వయసును బట్టి ఫేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి. తలారా స్నానం చేయడానికి ముందుగా ఆయిల్ బాగా మసాజ్ చేసుకోవాలి. నిమ్మరసం, పెరుగు, శనగపిండి కలిపి శరీరానికి మర్దన చేసి స్నానం చేయాలి. – ఆకుకూరలు, పండ్లు, కూరగాయాల ద్వారా విటమిన్లు లభిస్తాయి. మనకు ఇష్టమైన వాటిని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి. – రోజూ ముఖం కడుక్కునేటప్పుడు చల్లటి నీళ్లను కళ్లల్లో చల్లుకుని కడుక్కుంటే శుభ్రంగా ఉంటాయి. ఈ అలవాటు చూపు బాగా పనిచేయడానికి ఉపయోగపడుతుంది. అంతేకాదు ఎండలో బాగా తిరిగి, ఇంటికి వచ్చినప్పుడు కూడా చల్లని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే స్వేద రంధ్రాలు పూడుకుపోకుండా ఉంటాయి.

– ప్రత్యేకంగా కనిపించాలంటే మరొకటి దుస్తులు. మీ శరీర లావణ్యం, ఎత్తు, లావును బట్టి అందరికీ నచ్చే డ్రెస్‌ను ఎంపిక చేసుకోవాలి.

– చదివేటప్పుడు కళ్లను తరచూ ఆర్పుతూ ఉండడం మంచిది. మస్కారాను తరచూ వేసుకోవద్దు. ప్రత్యేకతకు నవ్వు వెలకట్టలేని ఆభరణం. కోపం వదిలేసి అందరితో కలిసిపోయేలా చిరునవ్వుతో ఎదుటివారిని పలకరించాలి.

– తీపిపదార్థాలు, నూనె ఎక్కువగా ఉండే వంటకాలు, కేకులు లాంటి తినుబండారాలకు దూరంగా ఉండడం మంచిది.

– దోసకాయ గుజ్జులో కాస్త నిమ్మరసం చేర్చి, ఎండమూలంగా ఏర్పడిన మచ్చలపై రాస్తే నలుపు తగ్గి చర్మం బిగువు కోల్పోకుండా ఉంటుంది.

– మొటిమలు ఎక్కువగా ఉన్నప్పుడు కీరా గుజ్జులో వేపాకు, తులసిఆకులు వేసి మెత్తగా రుబ్బి ఆ గుజ్జుని రోజూ రాసుకుంటూ క్రమం తప్పకుండా రాస్తే మొటిమలు, వాటి తాలూకు మచ్చలు పోతాయి. ఇలా చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుంటే మనం అందరిలో ఆరోగ్యంగా కనిపించడం ఖాయం.

జీవన సౌరభం

ఇతరులను జయించడం కంటే.. తనని తాను జయించడం చాలా కష్టం.

మీ కోసం

అరటిపండు గుజ్జును కానీ, బొప్పాయి గుజ్జును కానీ తీసుకుని కొద్దిగా తేనెను కలిపి పాదాలకు పూసుకోవాలి. ఆరిన తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా చేసే పాదాలు అందంగా ఉంటాయి.



నిర్లక్ష్యపు నీడలో ఆర్‌టిసి కాంప్లెక్స్

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

పట్టణంలోని విశాలమైన స్థలంలో లక్షలాది రూపాయలతో నిర్మించిన ఆర్‌టిసి కాంప్లెక్స్ అధికారుల పర్యవేక్షణా లోపం, ఉదాసీనతతో నిర్లక్ష్యపు నీడలో కొట్టుమిట్టాడుతుంది. కొన్ని బస్సులు ఆర్‌టిసి కాంప్లెక్స్‌లోకి వస్తే, మరికొన్ని బస్సులు కాంప్లెక్స్‌లోకి రాకుండానే వెళ్లిపోతుండడంతో బస్సు కోసం కాంప్లెక్స్‌లో ఎదురుచూడాలా, రోడ్డుపై ఎదురుచూడాలో తెలియక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. చాలామంది రోడ్డుపైనే బస్సులు కోసం ఎదురుచూస్తున్నారు. కాగా ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలోని విశాలమైన స్థలం అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మారింది. అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారే తప్ప బస్సులు పునరుద్దరణకు, కాంప్లెక్స్ అభివృద్ధికి ఎటువంటి చర్యలను తీసుకోకపోవడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్‌టిసి బస్సులు లోపలికి రాకపోవడం, ప్రైవేటు బస్సు లు, లారీలు కాంప్లెక్స్ ఆవరణలో ఉండడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంప్లెక్స్ ప్రవేశద్వారం వద్ద కల్వర్టు గండిపడడంతో కాంప్లెక్స్‌లోకి బస్సుల రాకపోకలు స్తంభించాయన్న వాదన వినిపిస్తుంది. ఏదిఏమైనా ఆర్‌టిసి కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేయాలన్న ఆలోచన అధికారుల్లో లేకపోవడం గమనార్హం. కొంతకాలంగా శ్రీకాకుళం, విశాఖపట్నంకు మూడు స్టాప్‌లు, ఐదు స్టాప్‌లు బస్సు సర్వీసులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. దీంతో ప్రయాణికులంతా ప్రైవేటు బస్సులపై ఆసక్తి చూస్తున్నారు. ఆదాయం వస్తున్న మార్గాల్లో ఎక్స్‌ప్రెస్ బస్సులు నడకపోవడంతో అధికారుల తీరును తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయం

ఎచ్చెర్ల: వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయమని శ్రీకాకుళం డిఎస్‌పి భార్గవరావునాయుడు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కుశాలపురంలో ఉన్న పారిశ్రామికవాడలో ఓసియాడ్ శాండ్స్ పరిశ్రమ ఆధ్వర్యాన ఉచిత మెగా వైద్యశిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమలు సామాజిక స్పృహతో మెలగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బాధ్యతను ఓసియాడ్ పరిశ్రమ నిర్వర్తించడం అభినందయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని సందర్భంగా ప్రత్యేక వైద్యనిపుణులతో వైద్యశిబిరం ఏర్పాటు చేశారని, దీనిని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. పరిశ్రమ ఎమ్‌డి బి.జి.గోపినాథ్ మాట్లాడుతూ కేరళ నుంచి నెక్, హెడ్, ఇఎన్‌టి ప్రత్యేక నిపుణులతో ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేరళకు చెందిన ప్రత్యేక నిపుణులు బాలకృష్ణనాయర్, ఒఎన్‌జిసి వైద్యులు పవన్‌కుమార్ వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో పరిశ్రమ టెక్నికల్ డైరక్టర్ చెరియన్ వర్గీస్, సంస్థ ప్రతినిధులు సురేష్‌కుమార్, చిరంజీవి, సజిన్, వై కృష్ణారావు, అశిరినాయుడు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వంతెన

ప్రజాశక్తి-సంతబొమ్మాళి/శ్రీకాకుళం

మండలంలో పలు వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ఖరీఫ్ సీజన్లో పంటలకు అందించాల్సిన నీటి కోసం తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదు. నీటిని నిల్వ చేసే ఆయకట్టు సామర్థ్యం ఆ వంతెనలకు పూర్తిగా తగ్గుతుంది. వివరాలోకెళ్తే మండలంలో సూరాడవానిపేట వద్ద నిర్మించిన వంశధార బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని, తక్షణమే నూతన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల రైతులు కోరుతున్నారు. వంతెనలు శిథిలావస్థకు చేరినా పలు మార్లు ప్రభుత్వానికి నివేదించినా ప్రభుత్వం స్పందించలేదు. ఆర్.మేఘవరం వంశధార కాలువపై 20 ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ వంతెన మీదుగా మూలపేట, సందిపేట, పాతమేఘవరం, డి.మరువాడ, చిన్నమరువాడ, ఎం.మరువాడ, సూరాడవానిపేట తదితర గ్రామాల్లోని పంట పొలాలకు వంశధార నీరు ప్రవహిస్తుంది. ఈ నీటితో సుమారు వెయ్యి ఎకరాల భూమి సాగు జరుగుతున్నప్పటికీ వంతెన కూలిపోతే వంశధార నీరు గ్రామాలకు అందకుండా పోతుందన్న భయంలో రైతులు ఉన్నారు. ఇదే విషయాన్ని పాలకులకు పలుమార్లు తెలియజేసినా స్పందించలేదని, ఈ వేసవిలోనైనా శిథిలావస్థ బ్రిడ్జిని తొలగించి నూతన బ్రిడ్జిని నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

చాయా చిత్రాలతో చైతన్యం

ప్రజాశక్తి-కడప/చాపాడు

వైజ్ఞానిక ఛాయాచిత్రాల ప్రదర్శనలతో విద్యార్థుల్లో చైతన్యం కల్గుతుందని లక్ష్మీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయలు బి.నరహరిశర్మ పేర్కొన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో జెవివి జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆర్. శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం- యోధుల గురించి ఛాయాచిత్ర ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప గడ్డలో గాంధీజీ నాయకత్వంలో నిర్వహించిన స్వాతంత్ర్య పోరాటం గురించి, కడప కోటిరెడ్డి, రావుల మునిరెడ్డి వంటి 28 మంది నాయకుల జీవిత చరిత్రల గురించి జెవివి ఏడేళ్లుగా ఛాయాచిత్రాల ద్వారా ప్రదర్శిస్తూనే ఉందన్నారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ జెవివి ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థులు సూర్యకళ, మునిశేఖర్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి సుమలత, ఎంపిటిసి జ్ఞానమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ రమణయ్య, ఉపాధ్యాయలు ఇస్రాయిల్, రాముడు, శ్రీనివాసులు,జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

భారీ స్కోరు దిశగా నెల్లూరు

ప్రజాశక్తి - కడప

వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో జరుగుతున్న ఎసిఎ అండర్-16 గ్రూప్-ఎ అంతర్‌జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో మంగళవారం నెల్లూరు-చిత్తూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన చిత్తూరు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 103 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. ఆ జట్టులోని రేవంత్‌రెడ్డి 83, సుబ్రమణ్యం 54, ఫర్హద్ 54 పరుగులు చేశారు.

64 పరుగులకే కుప్పకూలిన తూర్పుగోదావరి.....

కెఎస్‌ఆర్ఎం క్రికెట్ మైదానంలో ఈస్ట్‌గోదావరి-విశాఖపట్నం జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఈస్ట్ గోదావరి జట్టు 32.1 ఓవర్లలో 64 పరుగులకే కుప్పకూలింది. ఆజట్టులోని కునల్‌సింగ్ 11 పరుగులు చేశాడు. విశాఖ జట్టులోని నితిష్‌కుమార్‌రెడ్డి 5, నిఖిలేశ్వర్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విశాఖపట్నం మొదటి రోజు ఆటముగిసే సమయానికి 55 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసింది. ఆ జట్టులోని సుషీల్ 29, రహూల్ 27 పరుగులు చేశారు.

హోరాహోరీగా కృష్ణ -పశ్చిమగోదావరి మ్యాచ్.....

కెఓఆర్ఎం క్రికెట్ మైదానంలో జరుగుతున్న వేరొక మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. టాస్ గెలిచిన క్రిష్ణా జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన వెస్ట్‌గోదావరి జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 39.4 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులోని కెఎన్‌వి తేజ 38 పరుగులుచేశాడు. క్రిష్ణా జట్టులోని సుభాని 4, చక్రి 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కుదిగిన క్రిష్ణా జట్టు 35.5 ఓవర్లలో 128 పరుగులకే ఆలౌట్ అయింది. ఆజట్టులోని సుభాని 61 పరుగులు చేశారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన పశ్చిమగోదావరి మొదటి రోజు ఆట ముగిసేసమయానికి 11 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 14 పరుగులు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.VI (ఎ)

Ref.No.B1/383/2017 ది: 11-08-2017

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్-1 ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన తూర్పుగోదావరి జిల్లా వి.ఆర్.పురం మండలం ములకపల్లి గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరం అయినట్లు స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము - 2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణం ప్రభావం మదింపు (ఇఐఎ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం.జె-12011/74/2005-1 ఎ1, తేది.25-10-2005 ప్రకారం జారీ చేయబడినది. ఈ ప్రాజెక్టు వలన పైన పేర్కొన్న గ్రామం ముంపునకు గురి అగుటవలన అందలి 153 కుటుంబాలు నిర్వాశితులగుతున్నారు. అందు 102 కుటుంబాలు షెడ్యూలు తెగలుకు చెందిన వారు. చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్టు ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, రంపచోడవరం, తూర్పుగోదావరి జిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస, పునరుపాధికల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుమా ప్రభుత్వ జి.ఓ.యమ్.యస్.నెం.249, రెవిన్యూ (భూసేకరణ) డిపార్టుమెంటు, తేది.16-06-2016 నందు ప్రకటించబడెను. స్పెషల్ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్, చింతూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుంచి ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్, చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏవ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరవది) దినములలోగా ప్రత్యేక కలక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్, చింతూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు


జిల్లా: తూర్పుగోదావరి మండలం: వి.ఆర్.పురం గ్రామం: ములకపల్లి

ప. నెం.	సర్వే నెం.	క్లాసిఫికేషను	ప్లాటు నెం.	ఇంటి యజమాని పేరు, తండ్రి / భర్త పేరు	ఇల్లు కొలత (చ.మీ)	కాంపౌండ్ చుట్టు కొలత(చ.మీ)	ఉ	తూ	ద	ప	ఇతర కట్టడములు	చెట్లు మరియు ఇతరములు
	1	2	3	4	5	6	7				8	9
1	26/3	గ్రామ కంఠం	1	యడ్ల రామకృష్ణ తండ్రి చిన్నరాములు	సిమెంటు గోడల తాటాకుల ఇల్లు 18 చ.మీ	129	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్.2	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 12 చ.మీ	తాడి-2, సీతాఫలాలు-1 నిమ్మ-1
2	26/3	గ్రామ కంఠం	2	యడ్ల లక్ష్మణరావు తండ్రి చిన్నరాములు	తాటాకుల ఇల్లు 34 చ.మీ	93	ప్లాట్.1	ఖాళీ స్థలం	ప్లాట్ 3	ఖాళీ స్థలం	--	మామిడి-1 నారింజ-1 గానుగ-1 కొబ్బరి-1 సీతాఫలాలు-1
3	26/3	గ్రామ కంఠం	3	యడ్ల సత్యనారాయణ తండ్రి చిన్నరాములు	తాటాకులఇల్లు 25 చ.మీ	67	ప్లాట్ 2	ఖాళీ స్థలం	ప్లాట్ 5	ఖాళీ స్థలం	--	--
4	26/11	పట్టా భూమి	4	యడ్ల సూర్యనారాయణ తండ్రి పెంటయ్య	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	190	ఖాళీ స్థలం	ప్లాట్ 5	ప్లాట్ 9	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 7 చ.మీ పశువుల పాక 36 చ.మీ	దానిమ్మ-1 తాటి-2 బత్తాయి-2
5	26/3	గ్రామ కంఠం	5	యడ్ల చిన్నరాములు తండ్రి లక్ష్మయ్య	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	87	ప్లాట్ 3	ప్లాట్ 6	ప్లాట్ 8	ప్లాట్ 4	--	--
6	26/3	గ్రామ కంఠం	6	యడ్ల భాస్కర్‌రావు తండ్రి సీతయ్య	తాటాకుల ఇల్లు 40 చ.మీ	143	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 7	ప్లాట్ 5	తాటాకుల వంటపాక 10 చ.మీ పశువులపాక 16 చ.మీ	జామ-2 సీతాఫలాలు-2 బత్తాయి-2 ములగ-1 బొప్పాయి-1
7	26/3	గ్రామ కంఠం	7	అంగన్‌వాడీ కేంద్రం	ఆర్.సి.సి బిల్డింగ్ 30 చ.మీ	--	ప్లాట్ 6	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 8	--	--
8	26/3	గ్రామ కంఠం	8	పాగ కన్నమ్మ భర్త రాములు	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	67	ప్లాట్ 5	ప్లాట్ 7	దారి	ప్లాట్ 9	--	--
9	26/11	పట్టా భూమి	9	యడ్ల సుబ్బలక్ష్మి భర్త సూర్యనారాయణ	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	110	ప్లాట్ 4	ప్లాట్ 8	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పశువుల పాక 16 చ.మీ	వేప-1
10	26/11	పట్టా భూమి	10	సార పాండురాజు తండ్రి రాజు	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	81	దారి	ప్లాట్ 13	ప్లాట్ 11	ఖాళీ స్థలం	--	--
11	26/11	పట్టా భూమి	11	సార రమణయ్య తండ్రి పాండురాజు	తాటాకులఇల్లు 37 చ.మీ	86	ప్లాట్ 10	ప్లాట్ 12	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	మేకలపాక 13 చ.మీ	కొబ్బరి-1
12	26/3	గ్రామ కంఠం	12	సార కన్నయ్య తండ్రి ముసలయ్య	తాటాకులఇల్లు 41 చ.మీ	80	ప్లాట్ 13	ప్లాట్ 14	ఖాళీ స్థలం	ప్లాట్ 11	--	--
13	26/3	గ్రామ కంఠం	13	సార సీతమ్మ భర్త చిన్నయ్య	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	84	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 12	ప్లాట్ 10	తాటాకుల వంటపాక 18 చ.మీ	చింత-2
14	26/3	గ్రామ కంఠం	14	ముట్ల బాలరాజు తండ్రి కన్నంరాజు	తాటాకులఇల్లు 42 చ.మీ	161	ఖాళీ స్థలం	ప్లాట్ 18	ఖాళీ స్థలం	ప్లాట్ 12	--	--
15	26/3	గ్రామ కంఠం	15	కోట్ల నరసయ్య తండ్రి కృష్ణమూర్తి	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	183	ఖాళీ స్థలం	రోడ్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 33 చ.మీ పశువులపాక 13 చ.మీ	బత్తాయి-2 కొబ్బరి-2 నిమ్మ-1 జామ-1
16	26/3	గ్రామ కంఠం	16	దానబోయిన రాంబాబు తండ్రి నరసింహారావు	తాటాకుల ఇల్లు 60 చ.మీ	173	ఖాళీ స్థలం	రోడ్	ప్లాట్ 17	ఖాళీ స్థలం	రేకుల వంట పాక 8 చ.మీ పశువులపాక 7 చ.మీ	సీతాఫలం-1 జామాయిల్-1
17	26/3	గ్రామ కంఠం	17	పళ్లి రామకోట లక్ష్మణరావు తండ్రి రాజు	తాటాకుల ఇల్లు 32 చ.మీ	99	ప్లాట్ 16	రోడ్	ప్లాట్ 18	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 12 చ.మీ	సీతాఫలాలు-1
18	26/3	గ్రామ కంఠం	18	మునిరి సత్యనారాయణ తండ్రి సూరయ్య	తాటాకులఇల్లు 42 చ.మీ	138	ప్లాట్ 17	రోడ్	ఖాళీ స్థలం	ప్లాట్ 14	పశువులపాక 18 చ.మీ	--
19	26/12	పట్టా భూమి	19	జమ్ముల వెంకటేశ్వర్లు తండ్రి కోటేశ్	తాటాకులఇల్లు 26 చ.మీ	64	ఖాళీ స్థలం	ప్లాట్ 20	రోడ్	ఖాళీ స్థలం	--	--
20	26/12	పట్టా భూమి	20	బొప్పిరెడ్డి రాజేశ్వరి తండ్రి రాములు	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	125	ఖాళీ స్థలం	ప్లాట్ 21	రోడ్	ప్లాట్ 19	తాటాకులఇల్లు 26 చ.మీ	నిమ్మ-1 జామ-1 బొప్పాయి-1
21	26/12	పట్టా భూమి	21	తోట భూలక్ష్మి భర్త సుబ్బారావు	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	--	ప్లాట్ 22	ప్లాట్ 24	రోడ్	ప్లాట్ 20	తాటాకుల వసారా 8 చ.మీ	--
22	26/12	పట్టా భూమి	22	తోట శ్రీరాములు తండ్రి సుబ్బారావు	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	155	ఖాళీ స్థలం	ప్లాట్ 23	ప్లాట్ 21	ఖాళీ స్థలం	తాటాకులవసారా 17 చ.మీ పశువులపాక 25 చ.మీ	మామిడి-2 జీలిగ-1 తాడి-2
23	26/10	పట్టా భూమి	23	ముట్ల రమణయ్య భర్త భాస్కరరావు	తాటాకులఇల్లు 18 చ.మీ	128	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 24	ప్లాట్ 22	--	--
24	26/10	పట్టా భూమి	24	కదల జయమ్మ భర్త బాలకృష్ణారెడ్డి	ఆర్.సి.సి బిల్డింగ్ 17 చ.మీ	--	ప్లాట్ 23	దారి	రోడ్	ప్లాట్ 21	తాటాకులఇల్లు 46 చ.మీ పశువులపాక 25 చ.మీ	--
25	26/10	పట్టా భూమి	25	ముట్ల భాస్కరావు తండ్రి వెంకన్న	ఆర్‌సిసి బిల్డింగ్ 17 చ.మీ	84	ఖాళీ స్థలం	ప్లాట్ 26	రోడ్	దారి	--	--
26	26/10	పట్టా భూమి	26	ముట్ల రాజబాబు తండ్రి భాస్కరావు	తాటాకులఇల్లు 22 చ.మీ	--	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	రోడ్	ప్లాట్ 25	--	--
27	25	ప్రభుత్వ భూమి	27	కోప్పుల గోవిందమ్మ భర్త చందరరావు	తాటాకుల ఇల్లు 81 చ.మీ	285	రోడ్	ప్లాట్ 28	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	--	వేప-1 సీతాఫలాలు-6 ములగ-1
28	25	ప్రభుత్వ భూమి	28	రైతు కాశీఅన్నపూర్ణ భర్త చందరరావు	తాటాకులఇల్లు 35 చ.మీ	104	రోడ్	ప్లాట్ 29	ఖాళీ స్థలం	ప్లాట్ 27	--	--
29	25	ప్రభుత్వ భూమి	29	పాశం నాగేంద్రప్రసాద్ తండ్రి వెంకటేశ్వర్లు	ఆర్‌సిసి బిల్డింగ్ 16 చ.మీ	78	రోడ్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 28	--	జామ-2
30	27/14	ప్రభుత్వ భూమి	30	దానబోయిన కామేశ్వరరావు తండ్రి రాంబాబు	రేకుల ఇల్లు 30 చ.మీ	120	ప్లాట్ 31	ఖాళీ స్థలం	రోడ్	ఖాళీ స్థలం	పశువులపాక 12 చ.మీ	--
31	27/14	ప్రభుత్వ భూమి	31	దానెబోయిన సుధాకర్ తండ్రి రాంబాబు	తాటాకులఇల్లు 16 చ.మీ	170	ప్లాట్ 33	ప్లాట్ 32	ప్లాట్ 30	ఖాళీ స్థలం	పశువులపాక 9 చ.మీ	తాటి-2
32	27/14	ప్రభుత్వ భూమి	32	దానబోయిన నరసింహారావు తండ్రి రాంబాబు	తాటాకుల ఇల్లు 47 చ.మీ	156	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 31	వంటపాక 12 చ.మీ పశువుల పాక 9 చ.మీ	మామిడి-1 తాటి-2 సీతాఫలాలు-2 జామాయిల్-2
33	27/3	ప్రభుత్వ భూమి	33	బైరు రాజేశ్వరి భర్త రవి	తాటాకులఇల్లు 46 చ.మీ	157	ప్లాట్ 34	ఖాళీ స్థలం	ప్లాట్ 31	ఖాళీ స్థలం	--	బొప్పాయి-1
34	27/3	ప్రభుత్వ భూమి	34	బేతి బాలమ్మ భర్త దుర్గారావు	తాటాకులఇల్లు 40 చ.మీ	117	ప్లాట్ 35	ఖాళీ స్థలం	ప్లాట్ 33	ఖాళీ స్థలం	పశువులపాక 12 చ.మీ	--
35	27/3	ప్రభుత్వ భూమి	35	నూతి రామకృష్ణ తండ్రి వెంకటేశ్వర్లు	తాటాకులఇల్లు 35 చ.మీ	130	ప్లాట్ 36,37	ఖాళీ స్థలం	ప్లాట్ 34	ఖాళీ స్థలం	పశువులపాక 20 చ.మీ	నిమ్మ-1
36	27/3	ప్రభుత్వ భూమి	36	సార ముసలయ్య తండ్రి రాజులు	ఆర్.సి.సి 16 చ.మీ	107	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 35	ప్లాట్ 37	పశువులపాక 20 చ.మీ	తాటి-1 మామిడి-1
37	26/7	ప్రభుత్వ భూమి	37	ముట్ల నాగేశ్వరరావు తండ్రి వెంకన్న	తాటాకులఇల్లు 49 చ.మీ	130	దారి	ప్లాట్ 36	ప్లాట్ 35	ఖాళీ స్థలం	--	నిమ్మ-1 నారింజ-2
38	26/3	గ్రామ కంఠం	38	ముట్ల కన్నంరాజులు తండ్రి వెంకన్న	ఆర్‌సిసి 35 చ.మీ	125	ప్లాట్ 41	నుయ్యి	దారి	ప్లాట్ 39	వంటపాక 15 చ.మీ పశువుల పాక 16 చ.మీ	--
39	26/3	గ్రామ కంఠం	39	వల్లిరాజు తండ్రి పాపయ్య	తాటాకుల ఇల్లు 46 చ.మీ	121	ప్లాట్ 40	ప్లాట్ 38	దారి	రోడ్	వంటపాక 4 చ.మీ పశువులపాక 16 చ.మీ	నారింజ-1 నిమ్మ-1 జామ-1 సీతాఫలాలు-9
40	26/3	గ్రామ కంఠం	40	నూతి రాజు తండ్రి ముత్తయ్య	ఆర్.సి.సి 17 చ.మీ	273	ప్లాట్ 42	ప్లాట్ 41	ప్లాట్ 39	రోడ్	వంటపాక 39 చ.మీ పశువులపాక 9 చ.మీ	జామ-1 నిమ్మ-1
41	26/3	గ్రామ కంఠం	41	కనబల సోమిరెడ్డి తండ్రి కన్నంరెడ్డి	తాటాకుల ఇల్లు 42 చ.మీ	160	ప్లాట్ 43	ఖాళీ స్థలం	ప్లాట్ 38	ప్లాట్ 40	పశువులపాక 16 చ.మీ వంటపాక 6 చ.మీ	--
42	26/3	గ్రామ కంఠం	42	ముత్తబోయిన కుమార్ తండ్రి సాయిబాబు	తాటాకులఇల్లు 36 చ.మీ	258	ఖాళీ స్థలం	ప్లాట్ 43	ప్లాట్ 40	రోడ్	పశువులపాక 30 చ.మీ	బొప్పాయి-1
43	26/3	గ్రామ కంఠం	43	ముత్తబోయిన సాయిబాబు తండ్రి నరసింహులు	తాటాకులఇల్లు 36 చ.మీ	107	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 41	ప్లాట్ 42	పశువులపాక 25 చ.మీ	జామ-2 సీతాఫలాలు-2
44	26/4	ప్రభుత్వ భూమి	44	ముత్తబోయిన వెంకటేశ్వర్లు తండ్రి యర్రబ్బాయి	తాటాకుల ఇల్లు 49 చ.మీ	560	ప్లాట్ 45	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పశువులపాక 20 చ.మీ మేకలపాక 6 చ.మీ	జామ-1 సీతాఫలాలు-4 ములది-4
45	26/4	ప్రభుత్వ భూమి	45	ముత్తబోయిన జయమ్మ భర్త శ్రీను	తాటాకులఇల్లు 45 చ.మీ	180	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 44	ఖాళీ స్థలం	పశువులపాక 30 చ.మీ	తాటి-3
46	27/3	ప్రభుత్వ భూమి	46	వేటకాని మహాలక్ష్మి భర్త రాజు	తాటాకులఇల్లు 56 చ.మీ	153	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 47	దారి	వంటపాక 9 చ.మీ పశువులపాక 25 చ.మీ	బొప్పాయి-1
47	27/3	ప్రభుత్వ భూమి	47	వేటకాని నాగేశ్వరరావు తండ్రి చిన్నవెంకటయ్య	ఆర్.సి.సి బిల్డింగ్ 18 చ.మీ	77	ప్లాట్ 46	ఖాళీ స్థలం	ప్లాట్ 48	దారి	--	--
48	27/3	ప్రభుత్వ భూమి	48	పాశం వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య	తాటాకుల ఇల్లు 58 చ.మీ	143	ప్లాట్ 47	ప్లాట్ 49	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పశువులపాక 25 చ.మీ	--
49	27/3	ప్రభుత్వ భూమి	49	పాగా బాబురావు తండ్రి లక్ష్మణరావు	తాటాకుల ఇల్లు 37 చ.మీ	173	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 48	వంటపాక 6 చ.మీ పశువులపాక 20 చ.మీ	జామ-1
50	34/2	ప్రభుత్వ భూమి	50	సూట్రు సునీత భర్త రామిరెడ్డి	తాటాకులఇల్లు 31 చ.మీ	132	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 61	ఆర్‌అండ్ బి రోడ్	--	--
51	34/2	ప్రభుత్వ భూమి	51	సూట్రు కన్నమ్మ భర్త రామిరెడ్డి	తాటాకుల ఇల్లు 56 చ.మీ	244	ఖాళీ స్థలం	ప్లాట్ 52	ప్లాట్ 59	ఖాళీ స్థలం	వంటపాక 6 చ.మీ	నిమ్మ-1,చింత-1 వేప-1,జామ-1 తాటి-1
52	34/2	ప్రభుత్వ భూమి	52	శాంతి కుమారి తండ్రి అమ్ములరెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	--	ఖాళీ స్థలం	ప్లాట్ 53	ప్లాట్ 58	ప్లాట్ 51	--	మామిడి-1
53	34/2	ప్రభుత్వ భూమి	53	సూట్రు విజయ భర్త రవికుమార్‌రెడ్డి	తాటాకులఇల్లు 42 చ.మీ	162	ఖాళీ స్థలం	ప్లాట్ 54	ఖాళీ స్థలం	ప్లాట్ 52	వంటపాక 12 చ.మీ	కుంకుడు-1 నిమ్మ-1
54	34/2	ప్రభుత్వ భూమి	54	సూట్రు బుచ్చమ్మ భర్త రామిరెడ్డి	ఆర్.సి.సి 31 చ.మీ	180	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 53	బాత్‌రూమ్ 6 చ.మీ	మామిడి-2 చింత-2 తాటి-4 జీడిమామిడి-2
55	34/2	ప్రభుత్వ భూమి	55	పల్లెల రామిరెడ్డి తండ్రి మంగిరెడ్డి	తాటాకులఇల్లు 32 చ.మీ	--	ఖాళీ స్థలం	ప్లాట్ 56	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పందుల పాక 6 చ.మీ	మామిడి-1
56	34/2	ప్రభుత్వ భూమి	56	అందెల సీతమ్మ భర్త బోజ్జిరెడ్డి	ఆర్.సి.సి 32 చ.మీ	128	ఖాళీ స్థలం	ప్లాట్ 57	ఖాళీ స్థలం	ప్లాట్ 55	--	మామిడి-3 నిమ్మ-1
57	34/2	ప్రభుత్వ భూమి	57	చెదల రామిరెడ్డి తండ్రి బజార్‌రెడ్డి	ఆర్.సి.సి 32 చ.మీ	128	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 56	వంటపాక 42 చ.మీ	నిమ్మ-1 జీలిగ-2
58	34/2	ప్రభుత్వ భూమి	58	చెదల నాగమణి భర్త రాజిరెడ్డి	ఆర్.సి.సి 16 చ.మీ	112	ప్లాట్ 52	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 59	--	జామ-1,చింత-2 తాటి-7
59	34/2	పట్టా భూమి	59	అందెల లక్ష్మి భర్త వీరపురెడ్డి	తాటాకుల ఇల్లు 30 చ.మీ	189	ప్లాట్ 51	ప్లాట్ 58	దారి	ప్లాట్ 60	--	సీతాఫలాలు-1 కుంకుడు-1
60	34/2	పట్టా భూమి	60	చదల రామిరెడ్డి తండ్రి శ్రీరాములరెడ్డి	తాటాకుల ఇల్లు 57 చ.మీ	169	ఖాళీ స్థలం	ప్లాట్ 59	దారి	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 12 చ.మీ	నిమ్మ-1
61	34/2	పట్టా భూమి	61	చదల మేఘన భర్త కన్నారెడ్డి	తాటాకులఇల్లు 47 చ.మీ	126	ప్లాట్ 50	ఖాళీ స్థలం	ప్లాట్ 62	ఆర్‌అండ్ బిరోడ్	--	నిమ్మ-1
62	34/2	పట్టా భూమి	62	చదల కాంతారావురెడ్డి తండ్రి లచ్చిరెడ్డి	ఆర్.సి.సి 33 చ.మీ	264	ప్లాట్ 61	ఖాళీ స్థలం	ప్లాట్ 63	ఆర్‌అండ్ బి రోడ్	తాటాకులఇల్లు 33 చ.మీ సిమెంట్‌రేకుల బాత్రూమ్ 4 చ.మీ	కుంకుడు-1 తాడి-4
63	34/2	పట్టా భూమి	63	సూట్రు కాంతమ్మ భర్త బాబురావురెడ్డి	సిమెంటు రేకుల ఇల్లు 62 చ.మీ	156	ప్లాట్ 62	ఖాళీ స్థలం	ప్లాట్ 70	ఆర్‌అండ్ బిరోడ్	తాటాకులఇల్లు 12 చ.మీ	జామ-1 చింత-3 సీతాఫలాలు-4
64	34/2	పట్టా భూమి	64	కెచ్చల మంగమ్మ భర్త రూపష్‌రెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	117	దారి	ప్లాట్ 65	ప్లాట్ 69	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 4 చ.మీ	తాటి-1 చింత-2
65	34/2	పట్టా భూమి	65	కెచ్చల బుచ్చమ్మ భర్త నర్సింహారెడ్డి	తాటాకులఇల్లు 22 చ.మీ	72	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 68	ప్లాట్ 64	--	తాటి-3 చింత-1
66	34/2	పట్టా భూమి	66	చదల చంటిబాబురెడ్డి తండ్రి సోమరెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	78	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 67	--	మామిడి మొక్క-1 నిమ్మ-1
67	34/2	పట్టా భూమి	67	చదల సోమిరెడ్డి తండ్రి రామిరెడ్డి	తాటాకుల ఇల్లు 30 చ.మీ	169	ఖాళీ స్థలం	ప్లాట్ 66	దారి	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 30 చ.మీ	కొబ్బరి-1 మామిడి మొక్క-5 నిమ్మ-1,జామ-2
68	34/2	పట్టా భూమి	68	సూట్రు పందయ్య తండ్రి భీమరెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	72	ప్లాట్ 65	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 69	--	జామ-1
69	34/2	పట్టా భూమి	69	చదల గణేష్‌రెడ్డి తండ్రి శ్రీరాములెడ్డి	ఆర్.సి.సి 34 చ.మీ	151	ప్లాట్ 64	ప్లాట్ 68	దారి	ఖాళీ స్థలం	తాటాకుల వంటపాక 12 చ.మీ	చింత-2 గానుగ-2
70	34/2	పట్టా భూమి	70	చదల వెంకటేష్‌రెడ్డి తండ్రి కాంతారావురెడ్డి	తాటాకుల ఇల్లు 34 చ.మీ	210	ప్లాట్ 63	ఖాళీ స్థలం	దారి	ఆర్‌అండ్ బి రోడ్	తాటాకుల వంటపాక 12 చ.మీ తాటాకుల పశువులపాక 20 చ.మీ	చింత-1 మునగ-1 మామిడి-1
71	34/1	పట్టా భూమి	71	చదల ఆదిలక్ష్మి భర్త దేవిరెడ్డి	సిమెంటు గోడల రేకుల ఇల్లు 56 చ.మీ	115	దారి	ప్లాట్ 72	నుయ్యి	దారి	--	కొబ్బరి-1 తాడి-1
72	34/1	పట్టా భూమి	72	చదల బుల్లమ్మ భర్త దేవిరెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	48	దారి	ప్లాట్ 73	ఖాళీ స్థలం	ప్లాట్ 71	--	--
73	34/1	పట్టా భూమి	73	చదల భీమరెడ్డి తండ్రి దేవిరెడ్డి	వెదురు గోడలరేకుల ఇల్లు 38 చ.మీ	32	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 72	వంటరేకుల షెడ్డు 3 చ.మీ	--
74	34/2	పట్టా భూమి	74	కనబల రమేష్ తండ్రి కృష్ణారెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	--	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 75	ఖాళీ స్థలం	తాటాకుల వంటవసారా 12 చ.మీ	--
75	34/2	పట్టా భూమి	75	కనబల దేవిరెడ్డి తండ్రి సూరపురెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	286	ప్లాట్ 74	ఖాళీ స్థలం	ప్లాట్ 76	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు 52 చ.మీ మేకల పాక 20 చ.మీ	మామిడి-2 నిమ్మ-1 తాడి-1 చింత-1
76	34/2	పట్టా భూమి	76	చదల చినదేవిరెడ్డి తండ్రి రాజిరెడ్డి	తాటాకులఇల్లు 47 చ.మీ	150	ప్లాట్ 75	ప్లాట్ 77	ప్లాట్ 78	ఖాళీ స్థలం	--	చింత-4 మామిడి-1
77	34/2	పట్టా భూమి	77	చదల సూరమ్మ భర్త రాజిరెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	--	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 76	పశువులపాక 56 చ.మీ	తాడి-2 ములగ-1
78	34/2	పట్టా భూమి	78	చదల భారతమ్మ భర్త జోగిరెడ్డి	ఆర్.సి.సి బిల్డింగ్ 33 చ.మీ	257	ప్లాట్ 76	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు 36 చ.మీ తాటాకుల వంట వసార 18 చ.మీ	జామ-2 మామిడి-1 చింత-3 తాడి-3 మునగ-1
79	34/1	పట్టా భూమి	79	పల్లి శైలజ భర్త వెంకటేశ్వర్లు	తాటాకుల ఇల్లు 42 చ.మీ	196	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 80	ఆర్‌అండ్ బి రోడ్	తాటాకుల వంటవసారా 20 చ.మీ	బొప్పాయి-1
80	34/1	పట్టా	80	మొసలి మహేష్	తాటాకుల	252	ప్లాట్	ఖాళీ	ప్లాట్	ఆర్‌అండ్	వెదురు గోడల	--

(మిగతా 9వ పేజీలో)

బీమా వ్యాపారంలో 47% పెరుగుదల

ఎల్ఐసి నూతన ప్రీమియంలో 51% వృద్ధి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది జులై మాసంలో జీవిత బీమా నూతన ప్రీమియం వ్యాపారం రూ.20,427.68 కోట్లకు చేరింది. గతేడాది ఇదే మాసంలో రూ.13,854.44 కోట్లుగా నమోదయ్యింది. దీంతో పోల్చితే క్రితం మాసం వ్యాపారంలో 47 శాతం వృద్ధి చోటు చేసుకుందని బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డిఎ వెల్లడించింది. ఈ రంగంలో దాదాపుగా 24 కంపెనీలు వ్యాపారాలు చేస్తున్నాయి. దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఏకంగా 51.4 శాతం వృద్ధితో రూ.16,254.91 కోట్ల నూతన ప్రీమియం వసూళు చేసింది. 2016 ఇదే జులైలో ఎల్ఐసి రూ.10,737.92 కోట్ల వ్యాపారం చేసింది. క్రితం మాసంలో ఎల్ఐసి మినహా మిగితా 23 ప్రయివేటు కంపెనీలు తమ వ్యాపారంలో 34 శాతం పెరుగుదలతో రూ.4,172.76 కోట్ల వసూళ్లు చేశాయని ఇన్సూరెన్స్ రెగ్యూలేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎ) వెల్లడించింది. 2016 ఇదే నెలలో ప్రయివేటు కంపెనీలు రూ.3,116.52 కోట్ల వ్యాపారం నమోదు చేసుకున్నాయి. గత మాసంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం ఆదాయం 25.3 శాతం పెరిగి రూ.847.91 కోట్లకు చేరింది. ఐసిఐసిఐ ప్రూడెన్సీయల్ లైఫ్ ఆదాయం 34.2 శాతం వృద్ధితో రూ.759.08 కోట్లుగా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్ ఆదాయం 68.8 శాతం పెరిగి రూ.880.29 కోట్లకు చేరింది. గతేడాది ఇదే మాసంలో ఈ కంపెనీ రూ.521.43 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. గత జులైలో బిర్లా సన్ లైఫ్ నూతన ప్రీమియం వసూళ్ల57.2 శాతం పెరిగి రూ.195.61 కోట్లకు చేరింది. కాగా సహారా లైఫ్ ప్రీమియం ఆదాయం యథాతథంగా 2.27 కోట్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై కాలంలో అన్ని కంపెనీల బీమా నూతన ప్రీమియం వసూళ్లు 18 శాతం పెరిగి రూ.53,659.66 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.45,247 కోట్లుగా ఉంది.

పెరిగిన మారుతి సిఇఒ వేతనం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి (ఎంఎస్ఐ) మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ కెనిచి అయుకవ వేతనం పెరిగింది. 2016-17కు గాను 6.32 శాతం పెరిగి రూ.4.2 కోట్లు పొందారు. 2016-17 ఆ కంపెనీ రిపోర్టు ప్రకారం అన్ని ప్రోత్సాహకాలు కలుపుకుని రూ.4,20,67,808గా ఉంది. ఇందులో ఆయన ప్రతిభకు సంబంధించిన రూ.1,50,39,000 మొత్తం కూడా కలుపుకుని ఉంది. 2015-16లో ఆయన రూ.1,27,45,000 ప్రోత్సాహకం కలుపుకుని మొత్తం రూ.3,95,44,573 కోట్లుగా తీసుకున్నారు. మారుతి ఛైర్మన్ ఆర్‌సి భార్గవ 2016-17లో మొత్తంగా రూ.99 లక్షల వేతనం పొందారు.

ఐదారేళ్లలో ఓఎన్‌జిసి ఉత్పత్తి రెట్టింపు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి కంపెనీ ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పోరేషన్ (ఓఎన్‌జిసి) వచ్చే ఐదు, ఆరు సంవత్సరాల్లో తన ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రోజుకు ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్లు చేరుకోవాలని నిర్దేశించుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓఎన్‌జిసి ప్రధాన కార్యాలయం డెహ్రాడూన్‌లో జరిగిన కార్యాక్రమంలో ఈ ప్రకటన చేసింది. గత మూడేళ్లుగా పడిపోతున్న చమురు ధరల వల్ల లాభదాయకత తగ్గిందని పేర్కొంది. ఇదే కాలంలో రూ.76,000 కోట్ల విలువ చేసే 17 ప్రాజెక్టుల కోసం అనమతులు పొందామని తెలిపింది. 2020-21 నాటికి ఈ ప్రాజెక్టులు ఉత్పత్తిలోకి రానున్నాయని వెల్లడించింది. దీంతో 69 మిలియన్ టన్నుల ముడి చమురు, 118 బిలియన్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువు ఉత్పత్తి అందుబాటులోకి రానుందని పేర్కొంది.

రిలయన్స్‌కు మళ్లీ జరిమానా

- కొత్తగా రూ.1,700 కోట్ల పెనాల్టీ
- కెజి-డి6లో ఉత్పత్తి లక్ష్యాన్ని చేరని రిల్, బిపి
- రూ.20వేల కోట్లకు చేరిన మొత్తం పెనాల్టీ
- చమురు మంత్రిత్వ శాఖ వెల్లడి



న్యూఢిల్లీ : ఉత్పత్తి లక్ష్యాన్ని చేరని రిలయన్స్ ఇండస్ట్రీస్ దాని భాగస్వామి బ్రిటిష్ పెట్రోలియం (బిపి) కంపెనీలు మరోమారు భారీ జరిమానకు గురి అయ్యాయి. ఈశాన్యంలోని కెజి-డి6 క్షేత్రంలో ఆ కంపెనీలు ప్రభుత్వానికి హామీ ఇచ్చిన సహజ వాయువు ఉత్పత్తి లక్ష్యాన్ని నెరవేర్చకపోవడంతో కేంద్రం ఈ చర్యకు దిగింది. 2015-16కు గాను 264 మిలియన్ డాలర్లు (రూ.1,700 కోట్లు పైగా) జరిమాన విధించినట్లు చమురు మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. గత ఆరు సంవత్సరాల నుంచి ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఈ క్షేత్రంలో ఉత్పత్తి లక్ష్యాన్ని చేరలేకపోతోంది. 2010 ఏప్రిల్ ఒక్కటో తేది నుంచి ఇదే పరిస్థితి. దీంతో ఆ కంపెనీపై ఇప్పటి వరకు పడిన మొత్తం జరిమాన 3.2 బిలియన్ డాలర్లు (రూ.20వేల కోట్లకు పైగా) చేరుకుందని మంత్రిత్వ శాఖ సదరు అధికారి వెల్లడించారు. గ్యాస్ అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం నుంచి నిర్వహణ, పెట్టుబడి వ్యయాలన్నింటీని రిలయన్స్ దాని భాగస్వామ్య సంస్థలైన బ్రిటిష్ పెట్రోలియం, కెనడాకు చెందిన నికో రిసోర్సెస్‌లు వెనక్కి తీసుకునెందుకు ఉత్పత్తి పంపకం కాంట్రాక్టు అనుమతిస్తోంది. ఆ తర్వాతే ప్రభుత్వంతో లాభాలను పంచుకోవాలని నిర్దేశిస్తుంది. తాజా జరిమానాలతో ప్రభుత్వానికి 175 మిలియన్ డాలర్ల మేర అధిక ఆదాయం లభించనుందని అంచనా. కెజి-డి బ్లాక్‌లోని ధీరుబాయి-1, ధీరుబాయి-3 గ్యాస్ క్షేత్రాల్లో ప్రతీ రోజు 80 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్లు (ఎంఎస్ఎస్‌సిఎండి) గ్యాస్ ఉత్పత్తి చేపడుతామని రిలయన్స్ ఇండస్ట్రీస్ తొలుత ప్రభుత్వానికి హామీ ఇచ్చింది. కాగా 2011-12లో ఇది కేవలం 35.33 ఎంఎంఎస్ సిఎండి ఉత్పత్తిని మాత్రమే సాధించింది. 2012-13లో 20.88 ఎంఎంఎస్‌సి ఎండి, 2013-14లో 9.77 ఎంఎంఎస్ సిఎండిగా నమోదయ్యింది. ఇక్కడ ప్రతీ ఏడాది ఉత్పత్తి వరుసగా పడిపోతూ వస్తోంది. గ్యాస్ ధర పెంపున కోసం రిలయన్స్ ఉత్పత్తిని తక్కువ చేసి చూపిస్తోందన్న ప్రధాన ఆరోపణలు ఉన్నాయి.

ఉత్పత్తి లక్ష్యాన్ని నెరవేర్చని రిల్, దాని భాగస్వామ్య కంపెనీలపై కేంద్ర ప్రభుత్వం వరుసగా 2010-11లో 457 మిలియన్ డాలర్లు, 2011-12లో 548 మిలియన్ డాలర్లు, 2012-13లో 792 మిలియన్ డాలర్లు, 2013-14లో 579 మిలియన్ డాలర్లు, 2014-15లో 380 మిలియన్ డాలర్లు, 2015-16లో 264 మిలియన్ డాలర్ల చొప్పున జరిమాన విధించింది. 2016-17కు గాను ఉత్పత్తి లక్ష్యం ఖరీదును వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం లెక్కించనుందని సదరు అధికారి తెలిపారు.

బంగాళాఖాతంలోని ఈ క్షేత్రంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 60 శాతం వాటా ఉంది. దాని భాగస్వామ్య కంపెనీలు బ్రిటిష్ పెట్రోలియంకు 30 శాతం, నిక్కోకి 10 శాతం చొప్పున వాటాలున్నాయి. గత కొన్నేళ్లుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ గ్యాస్ ధరలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ధర 4 డాలర్లకు పైగా ఉంది. కెజి బేసిన్‌లో ఓఎన్‌జిసి గ్యాస్‌ను రిలయన్స్ ఇండస్ట్రీస్ అక్రమంగా తోడుకున్న మొత్తాన్ని తిరిగి ఇచ్చేయాల్సి ఉన్న విషయం తెలిసిందే. ఓఎన్‌జిసికి చెందిన బ్లాక్‌ల నుంచి రిలయన్స్ ఏడేళ్లుగా గ్యాస్‌ను తోడేసుకున్నట్లు జస్టిస్ ఏపీ షా కమిటీ తేల్చిచెప్పింది. ఇందుకుగాను ఓఎన్‌జిసికి నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంది. కెజి బేసిన్‌లో ఓఎన్‌జిసికి ఉన్న గోదావరి-పిఎంఎల్, కెజి-డిడబ్ల్యూఎన్-98/2 బ్లాక్‌లు ఆర్ఐఎల్‌కు ఉన్న కేజీ-డి6 ప్రధాన క్షేత్రం పక్కనే ఉన్నాయి. వీటి నుంచి 2009 ఏప్రిల్ 1 నుంచి 2015, మార్చి 31 మధ్య కాలంలో ఆర్ఐఎల్ కెజి-డి6కు 11.122 బిలియన్ ఘనపు మీటర్ల మేర గ్యాస్ తరలిపోయినట్లు స్వతంత్ర అధ్యయన సంస్థ డిఅండ్ఎం గతేడాది నవంబర్‌లో ఇచ్చిన నివేదికలో పేర్కొంది. అప్పటి సహజ వాయువు ధరలు (యూనిట్‌కు 4.2 డాలర్లు) ప్రకారం దీని విలువ 1.7 బిలియన్ డాలర్లు (సుమారు రూ.11,055 కోట్లు)గా లెక్కగట్టింది. ఓఎన్‌జిసికి రావాల్సిన ఈ మొత్తం చెల్లింపులపై ప్రభుత్వ చొరవ కొరవడిందనే విమర్శలు ఉన్నాయి.

పసిడి దిగుమతులు రెట్టింపు

- ఏప్రిల్-జులై కాలంలో 12 బిలియన్లు
- దక్షిణ కొరియా నుంచే అత్యధికం

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జులై కాలంలో బంగారం దిగుమతులు రెట్టింపు అయి 12.35 బిలియన్ డాలర్లకు చేరాయని కేంద్ర వాణిజ్య శాఖ గణంకాలు వెల్లడించింది. 2015-16 ఇదే కాలంలో 4.97 బిలియన్ డాలర్ల విలువ చేసే పసిడి దిగుమతి చోటు చేసుకుంది. పెరుగుతున్న ఈ దిగుమతులు భారత కరెంట్ ఎకౌంట్ లోటును మరింత భారం చేయనున్నాయి. గత జులైలో ఈ లోహం దిగుమతులు రెట్టింపై 2.10 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. 2016 ఇదే మాసంలో 1.07 బిలియన్ డాలర్లుగా ఉంది. మొత్తంగా భారత ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడం వల్ల జులైలో దేశ వాణిజ్య లోటు 11.46 బిలియన్ డాలర్లకు ఎగిసింది. గతేడాది ఇదే మాసంలో 7.76 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చేసుకుంది. దక్షిణ కొరియాతో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వల్ల ఆ దేశం నుంచి అత్యధికంగా పసిడి దిగుమతి జరుగుతోంది. 2010 నుంచి ఈ దేశంతో స్వేచ్ఛా వాణిజ్యం జరుగుతుంది. కాగా ఈ దేశం నుంచి జరిగే దిగుమతులను నియంత్రించడానికి కేంద్రం చర్యలు తీసుకుంటుందని సమాచారం. ప్రస్తుత ఏడాది జులై 1 నుంచి ఆగస్టు 3 మధ్య దక్షిణ కొరియా నుంచి 338.6 మిలియన్ డాలర్ల విలువ చేసే బంగారం దిగుమతి చోటు చేసుకుంది. 2016-17 ఇదే కాలంలో ఏకంగా 470.46 మిలియన్ల దిగుమతులు జరిగాయి.

ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)లో భాగంగా దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకునే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయించారు. దిగుమతులను తగ్గించుకోవడానికి కేంద్రం పలు పన్ను రక్షణ చర్యలపై దృష్టి కేంద్రీకరించింది. ప్రపంచంలోనే పసిడి దిగుమతుల్లో భారత్ రెండో అతిపెద్ద దేశంగా ఉంది. చైనా మొదటి స్థానంలో ఉంది. అభరణాల వర్తకులు ప్రధానంగా అత్యధిక పసిడి దిగుమతులు చేసుకుంటున్నారు. ప్రస్తుతం బంగారంపై 10 శాతం దిగుమతి సుంకం అమల్లో ఉంది. ఈ పన్ను రేటును తగ్గించాలని చాలా కాలం నుంచి అభరణాల వర్తకులు వాణిజ్య, ఆర్థిక మంత్రిత్వ శాఖలను కోరుతున్నారు.

నెమ్మదిగా పిఎస్‌యుల ప్రయివేటీకరణ

- కొనసాగుతోన్న ఖాయిలా పరిశ్రమల మూత
- అర్వింద్ పనగారియా వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలోని 18-20 ఖాయిలా పడిన ప్రభుత్వ రంగ సంస్థల మూత ప్రక్రియ బాగానే జరుగుతుందని ఈ మధ్య కాలంలోనే నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ పదవీకి రాజీనామా చేసిన అర్వింద్ పనగారియా తెలిపారు. కాగా నష్టాల్లో సాగుతున్న పిఎస్‌యుల ప్రయివేటీకరణ వేగంలో తగ్గుదల చోటు చేసుకుంటుందన్నారు. 17 పిఎస్‌యుల ప్రయివేటీకరణకు ఇప్పటికే కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. కాని ఈ ప్రక్రియ నెమ్మదిగా నడుస్తుందన్నారు. అనేక అంశాల్లో ఇలాగే జరుగుతుందన్నారు. పిఎస్‌యుల డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ కూడా స్తబ్దతలోనే కొనసాగుతుందన్నారు. పిఎస్‌యుల్లో రూ.72,500 కోట్ల విలువ చేసే పెట్టుబడుల ఉపసంహరణ చేపట్టాలని క్రితం బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే పలు పిఎస్‌యుల్లో మైనారిటీ వాటాలను విక్రయించడం ద్వారా రూ.46,500 కోట్లు రాబట్టుకోవాలని, స్ట్రాటజిక్ డిజిన్వెస్ట్‌మెంట్‌లో రూ,15,000 కోట్లు, బీమా కంపెనీలను లిస్టింగ్ చేయడం ద్వారా రూ.11,000 కోట్లు ఖజానాలో వేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. కార్మిక చట్టాల్లో 40కి పైగా మార్చాలని కేంద్రం యోచిస్తోంది. దీనిపై బిజెపి గుర్తింపు సంఘం బిఎంఎస్ కూడా విమర్శలు చేయడాన్ని పనగారియా దేశ ఆసక్తులకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

గ్రూప్స్, ఇతర పోటీపరీక్షల ప్రత్యేకం

విస్తీర్ణ వ్యాకోచ గుణకం అంటే ఏమిటి ?



ఎస్.పి. మనోహర్ కుమార్,
టీచర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నున్న, కృష్ణాజిల్లా.
సెల్ : 9490300637

(జనరల్ సైన్స్) ఉష్ణప్రసారం

ఘర్షణ, అభిఘాతాలవల్ల ఉత్పత్తయిన ఉష్ణం ఒక చోటు నుంచి మరొక చోటుకు ప్రసారం అవుతుంది. ఇది మూడు విధాలుగా జరుగుతుంది.

1. ఉష్ణవహనము
2. ఉష్ణసంవహనము
3. ఉష్ణవికిరణము.

★ **ఉష్ణవహనము :** యానకంలోని అణువులు కదలకుండా ఉష్ణం ఒకచోట నుంచి మరొక చోటుకు ప్రసారమవ్వడాన్ని ఉష్ణవహనము అంటారు. ఘనపదార్థాలలో జరిగే ఉష్ణప్రసారం ఉష్ణవహన విధానంలో జరుగుతుంది. అయితే వేడి, చల్లని వస్తువులు ఒకదానితో మరొకటి తాకినపుడు, రెండు వస్తువుల ఉష్ణోగ్రతల్లో తేడా ఉన్నప్పుడు మాత్రమే ఈ ప్రక్రియ జరుగుతుంది.

ఉదా : చెంచా ఒక వైపునుంచి వేడి చేస్తే దాని రెండో చివర కూడా వేడెక్కుతుంది. పాదరసంతో సహా అన్ని లోహాల్లోనూ ఉష్ణవహనం జరుగుతుంది. ఉష్ణవహనం ఆధారంగా పదార్థాలను రెండు రకాలుగా వర్గీకరించారు.

1. ఉష్ణవాహకాలు : తమగుండా ఉష్ణాన్ని ప్రసరింపజేసే పదార్థాలను ఉష్ణవాహకాలంటారు.

ఉదా : రాగి, వెండి, అల్యూమినియం, ఇనుము, ఉక్కు. అత్యుత్తమ ఉష్ణవాహక పదార్థం వెండి. ఉష్ణ ప్రసారం వివిధ లోహాలలో వేర్వేరు వేగాల్లో ఉంటుంది. ఉష్ణప్రసారం ఇనుము కంటే అల్యూమినియంలో వేగంగానూ, అల్యూమినియం కంటే రాగిలోనూ ఎక్కువగా జరుగుతుంది.

2. ఉష్ణబంధకాలు : తమద్వారా ఉష్ణాన్ని ఏవైతే ప్రసరింపజేయకుండా ఉంటాయో అటువంటి పదార్థాలను ఉష్ణబంధకాలు అంటారు.


ఉదా : గాలి, వజ్రం, కర్ర, కాగితం, దుస్తులు, థర్మోకోల్. ఉత్తమ ఉష్ణబంధకం వజ్రం.

వంట పాత్రలను తయారుచేయడానికి ఉష్ణవాహక పదార్థాలను ఉపయోగిస్తారు. వాటికి హ్యాండిల్స్‌గా ఉష్ణబంధక పదార్థాలను ఉపయోగిస్తారు. అలాగే ఇంట్లో వాడే వంట పాత్రల అడుగుభాగానికి రాగిపూత పూయడం ద్వారా జ్వాలలోని వేడినంతా గ్రహించి పాత్రలోకి పంపడం ద్వారా పదార్థాలు త్వరగా ఉడకడానికి తోడ్పడుతుంది.

★ **ఉష్ణసంవహనము :** యానకంలోని అణువులు రవాణాల వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఉష్ణ సంవహనము అంటారు. అణువులు ఉష్ణాన్ని గ్రహించి పైకిపోయి, చల్లని అణువులు కిందికి వచ్చి ఉష్ణాన్ని గ్రహించి పైకి పోవడం ద్వారా ఉష్ణం ఒక ప్రదేశంనుంచి మరొక ప్రదేశానికి ప్రసారం చెందుతుంది. అన్ని ద్రవ, వాయు, పదార్థాలలో ఉష్ణసంవహన విధానలోనే ఉష్ణప్రసారం జరుగుతుంది. పదార్థాల సాంద్రతలోని తేడాయే ఉష్ణసంవహనానికి కారణం.

ఉదా : ఉదయం వేళ సముద్రం కంటే భూమి త్వరగా వేడెక్కడం వల్ల సముద్రం పైనుంచి గాలి తీరప్రాంతాల పైకి వీస్తుంది. సాయంత్రం వేళ భూమి త్వరగా చల్లబడటం వల్ల భూమి పైనుంచి సముద్రంపైకి గాలివీస్తుంది. నీటిని వేడిచేస్తున్నప్పుడు పాత్ర అడుగుభాగాన వేడెక్కిన నీరు సాంద్రత తగ్గడం వల్ల పైకి వస్తుంది. పైభాగాన ఉన్న నీరు కిందికి చేరి వేడెక్కుతుంది. తద్వారా పాత్రలోని మొత్తం నీరు వేడెక్కుతుంది. అలాగే గదిలో వేడెక్కిన గాలి సాంద్రత తగ్గి పైభాగంలోని వెంటిలేటర్ ద్వారా బయటకు వెళితే, చల్లని గాలి కిటికీలగుండా లోపలికి వస్తుంది. సాంద్రతలోని తేడా వల్ల ఉష్ణ ప్రసారం జరుగుతుంది.


★ **ఉష్ణవికిరణం :** యానకంలోగుండా ఉష్ణప్రసారం జరిగే ప్రక్రియను ఉష్ణ వికిరణం అంటారు. ఉష్ణవహనం, ఉష్ణసంవహనములు యానకంలో జరిగితే, ఉష్ణవికిరణం యానకం లేకుండా ఉష్ణాన్ని ప్రసారంచేస్తుంది. సూర్యుని నుంచి భూమికి ఉష్ణం ఉష్ణవికిరణం ద్వారా చేరుతుంది. అంటే శూన్యంలో కూడా ఉష్ణప్రసారం జరుగుతుంది. ఇది అత్యంత త్వరగా జరిగే ప్రక్రియ. చలికాలంలో జంతువులు తమ శరీరాన్ని ముడుచుకొని తమ వైశాల్యాన్ని తగ్గించుకోవడం వలన ఉష్ణ నష్టం తగ్గి వెచ్చగా ఉంటుంది. పైరోమీటర్, ఆప్టికల్ పైరోమీటర్, థర్మోఫ్లాస్‌లు ఈ ధర్మం ఆధారంగానే



పనిచేస్తాయి. ఉష్ణవికిరణాన్ని కొలవడానికి థర్మోఫైల్ లేదా బోలోమీటర్ వంటి పరికరాలను ఉపయోగిస్తారు.

ఉష్ణప్రసారంలో ఒకతలం కోల్పోయే లేదా గ్రహించే ఉష్ణం ఆ తలం యొక్క వైశాల్యానికి అనులోమానుపాతంలో ఉంటుంది. పరిసరాల్లోని ఉష్ణోగ్రతా బేధానికి అనులోమానుపాతంలో ఉంటుంది. ఆ తలం యొక్క రంగు, ఆ పదార్థం యొక్క విశిష్టతపై ఆధారపడి ఉంటుంది.

★ **ఉష్ణవ్యాకోచం :** ఉష్ణం తమ ద్వారా ప్రసరించినపుడు



లేదా వేడి చేసినపుడు ఘన, ద్రవ, వాయు పదార్థాలు వ్యాకోచిస్తాయి. అదే విధంగా చల్లార్చినపుడు సంకోచిస్తాయి. వాయువుల్లో ఉష్ణవ్యాకోచం అత్యధికంగానూ, ద్రవాల్లో తక్కువగానూ, ఘనపదార్థాల్లో అతితక్కువగానూ ఉంటుంది.

★ **ఘనపదార్థాల్లో ఉష్ణ వ్యాకోచం :** ఘన పదార్థాల్లో వ్యాకోచాన్ని

1. దైర్ఘ్య వ్యాకోచం
2. విస్తీర్ణ వ్యాకోచం
3. ఘనపరిమాణ వ్యాకోచంగా వర్గీకరించారు.

★ **దైర్ఘ్య వ్యాకోచం :** ప్రమాణ పొడవు గల వస్తువు ఉష్ణోగ్రతను 1^0 సె కి పెంచినపుడు దానిపొడవులో పెరుగుదలను ఆ పదార్థ దైర్ఘ్యవ్యాకోచ గుణకం అంటారు. వస్తువు యొక్క వ్యాకోచం తొలిపొడవుకు అనులోమానుపాతంలో ఉంటుంది. ఉష్ణోగ్రత మార్పుకు అనులోమానుపాతంలో ఉంటుంది. పదార్థ స్వభావంపై ఆధారపడి ఉంటుంది.

దీనిని ఆల్ఫా (α)తో సూచిస్తారు.

★ **విస్తీర్ణ వ్యాకోచ గుణకం :** ప్రమాణ వైశాల్యం గల వస్తువు ఉష్ణోగ్రతను 1^0 సె కి పెంచినపుడు దాని వైశాల్యంలో పెరుగుదలను ఆ పదార్థ దైర్ఘ్యవ్యాకోచ గుణకం అంటారు. దీనిని బీటా (β)తో సూచిస్తారు.

★ **ఘనపరిమాణ వ్యాకోచ గుణకం :** ప్రమాణ ఘనపరిమాణం గల వస్తువు ఉష్ణోగ్రతను 1^0 సె కి పెంచినపుడు దాని ఘనపరిమాణంలో పెరుగుదలను ఆ పదార్థ దైర్ఘ్య వ్యాకోచ గుణకం అంటారు. దీనిని గామా (γ) తో సూచిస్తారు.

★ **ఘన పదార్థాల్లో వ్యాకోచం - అనువర్తనాలు :** వాతావరణంలో కలిగే ఉష్ణోగ్రతల మార్పులకు తగినట్లుగా వ్యాకోచించడం కోసం రైలుపట్టాల మధ్య ఖాళీ స్థలాన్ని వదులుతారు. విద్యుత్ స్థంబాల మధ్య తీగలను వదులుగా బిగిస్తారు. కాంక్రీట్ రోడ్డు నిర్మాణంలో మధ్య మధ్యలో ఖాళీలను వదులుతారు.

✧ కొన్ని పదార్థాలు వేడిచేస్తే వ్యాకోచిస్తాయి.

ఉదా : వెండి, రాగి, ఇనుము, పాదరసం, అల్యూమినియం.

✧ కొన్ని పదార్థాలు వేడిచేస్తే సంకోచిస్తాయి.

ఉదా : రబ్బరు, దుక్క ఇనుము, గాజు, ఫ్యూజువైరు.

✧ కొన్ని పదార్థాలు వేడి చేస్తే వ్యాకోచించవు, సంకోచించవు.

ఉదా : ఇన్వార్ స్టీల్. అందుకే స్కేలు, శృతిదండం, గడియార లోలకం వంటి పరికరాల తయారీలో మిశ్రమ లోహం అయిన ఇన్వార్ స్టీల్‌ను ఉపయోగిస్తారు.

★ **ద్రవ పదార్థాల్లో ఉష్ణ వ్యాకోచం :** ద్రవ పదార్థాలకు రెండు రకాల వ్యాకోచాలు ఉంటాయి.

1. దృశ్య వ్యాకోచం,
2. నిజ వ్యాకోచం

నీటి అసంగత వ్యాకోచం దీనికి మంచి ఉదాహరణ.

★ **వాయు పదార్థాల్లో ఉష్ణవ్యాకోచం :** వాయు అణువుల మధ్య దూరం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వీటిని వేడిచేస్తే మిగతా పదార్థాల కంటే ఎక్కువగా వ్యాకోచిస్తాయి. ఎండాకాలంలో వాహనాల టైర్లు పేలడానికి కారణం దానిలోని వాయు పదార్థం ఉష్ణ వ్యాకోచం చెందడమే.

ఆహార పదార్థాలను వండటానికి ఉపయోగించే ప్రెజర్ కుక్కర్ పీడనం పెంచినట్లయితే నీటి మరుగుదల స్థానం పెరుగుతుంది అనే సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. ప్రెజర్ కుక్కర్‌లో నీరు మరిగే ఉష్ణోగ్రత 120^0 సె గా ఉండటం వల్ల ఆహారపదార్థాలు వేగంగా ఉడుకుతాయి. మూత పైన ఉన్న వాల్వు ద్వారా ఎక్కువైన నీటి ఆవిరి బయటకుపోతుంది. మూతపైన ఉన్న మరొక వాల్వును 'సేఫ్టీ వాల్వు' అంటారు. దీనిని 'సీసం'తో తయారుచేస్తారు. ఇది ప్రెజర్ కుక్కర్ లోపల ఉష్ణోగ్రత, పీడనం వాటి స్థాయిని దాటినపుడు తెరుచుకుంటుంది. దీనివల్ల ప్రెజర్ కుక్కర్ పేలిపోకుండా ప్రమాదం నుండి రక్షణ ఉంటుంది. ★

ఉద్యోగాలు

ఐఐఎస్ఈఆర్-పూణెలో 17 ఖాళీలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) పూణెలో 17 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది. ఇది కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

పోస్టుల పేరు-ఖాళీలు : జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీ స్కిల్)-16 (అన్‌రిజర్వుడ్- 8, ఓబీసీ- 4, ఎస్సీ- 2, ఎస్టీ- 2), ల్యాబ్ టెక్నీషియన్-1 (అన్‌రిజర్వుడ్).

వేతనం : రూ.5,200-రూ.20,200.

అర్హతలు : జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు ఏదైనా డిగ్రీ/ ఇంటర్మీడియెట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు బీఎస్సీ (ఫిజిక్స్)/ డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్. దీంతోపాటు అన్ని పోస్టులకూ నిబంధనల మేర ఉద్యోగానుభవం తప్పనిసరి.

వయోపరిమితి : జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు 33 ఏళ్లు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు 39 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ నిబంధనలు వర్తిస్తాయి.

దరఖాస్తు విధానం : ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ : ఆగస్టు 31, 2017.

పూర్తి వివరాలు : వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

వెబ్‌సైట్ : www.iiserpune.ac.in

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్‌లో 21 ఖాళీలు

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీఎఫ్)లో 21 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

పోస్టు పేరు : సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్)

మొత్తం ఖాళీలు : 21 (పురుషులు- 18, మహిళలు- 3).

వేతనం : రూ.35,400-రూ.1,12,400.

అర్హతలు : ఐటీబీపీఎఫ్ నిబంధనలు అనుసరించి.

దరఖాస్తు విధానం : ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులకు చివరి తేదీ : సెప్టెంబర్ 22, 2017.

పూర్తి వివరాలు : వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

వెబ్‌సైట్ : www.itbpolice.nic.in, www.recruitment.itbpolice.nic.in

ఐబీపీఎస్‌లో 3,562 పీవో/ఎంటీ పోస్టులు

ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ (ఐబీపీఎస్). వివిధ బ్యాంకుల్లోని 3,562 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)/ మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టుల భర్తీకి కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్- సీడబ్ల్యూఈ పీవో/ ఎంటీ-7 ద్వారా దరఖాస్తులు కోరుతోంది.

అర్హత : ఏదైనా డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత కలిగి, వయసు 20-30 ఏళ్ల లోపు ఉన్న అభ్యర్థులు అర్హులు.

దరఖాస్తు ప్రారంభ తేదీ : ఆగస్టు 16, 2017

దరఖాస్తుకు చివరి తేదీ : సెప్టెంబర్ 5, 2017.

పూర్తి వివరాలు : వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

వెబ్‌సైట్ : www.ibps.in


మాట్లాడుతున్న కె.ధనలక్ష్మి

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

తొమ్మిదో రోజు దీక్షలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి - సత్యనారాయణపురం (విజయవాడ)

మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. 279 జిఒను రద్దు చేయాలని, 151 జిఒను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ జెఎసి ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 9వ రోజు ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటి వరకు నగరపాలక సంస్థ ఆధీనంలో కార్మికులు పని చేసేందుకు అవకాశం ఉందని, వర్క్ కాంట్రాక్టు ఇస్తే ప్రయివేటు వ్యక్తులు చెప్పినట్లు కార్మికులు పని చేయాల్సి వస్తుందని అన్నారు. మొత్తం వర్క్ కాంట్రాక్టు ఇస్తే ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. కార్మికుల ఉపాధికి ఎసరుపెట్టే టెండర్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. అంగన్‌వాడీలనూ రద్దు చేసే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై కార్మికులు సంఘటిత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. దీక్షలో విజయవాడకు చెందిన కార్మికులు కె.సామ్రాజ్యం, ఆకుల లక్ష్మి, టి.తిరుపతమ్మ, ఎస్.లక్ష్మి తదితరులు కూర్చుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జెఎసి నాయకులు కె.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముజఫర్ అహ్మద్, ఎం.డేవిడ్, ఎస్.జ్యోతిబాసు పాల్గొన్నారు.

కబేళా బాధితులకు సిపిఎం పరామర్శ

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లా కేంద్రంలోని కబేళా మూతపడటంతో ఉపాధి కోల్పోయిన బాధితులను సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మంగళవారం పరామర్శించారు. రెన్యువల్‌కు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో కంటోన్మెంట్ ప్రాంతంలోని కటికపేట పశువుల కబేళా నెల రోజుల క్రితం మూతపడింది. దీంతో సుమారు వెయ్యి మంది ముస్లిములు, దళితులు ఉపాధి కోల్పోయారు. ఈ నేపథ్యంలో గంజిపేటలో నివాసముంటున్న బాధితులను ఆయన కలిశారు. తాతల తరం నుంచి గొడ్డు మాంసం విక్రయించుకుని జీవనం సాగిస్తున్నామని, కబేళా మూతతో ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు తెలిపారు. తమ్మినేని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పశువులకిచ్చిన ప్రాధాన్యత మనుషులకు ఇవ్వడం లేదన్నారు. కులాలు, మతాలను రెచ్చగొట్టేందుకే గోవధ నిషేధం, కబేళాలపై ఆంక్షలు విధిస్తోందని విమర్శించారు. బాధితులందర్నీ సమీకరించి చైతన్య పర్చేందుకు ఈ నెల 17న ప్రత్యేక సదస్సు నిర్వహిస్తామన్నారు. తమ్మినేని వెంట కబేళా నిర్వాహకులు ఎండి ఉమర్, కెవిపిఎస్ నాయకులు ఆనంద్ ఉన్నారు.

భూస్వాములను వెంటనే అరెస్టు చేయండి

దళితుల సంఘీభావ పోరాట సమితి ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-గుడివాడ(కృష్ణా)

కృష్ణాజిల్లా గుడివాడ మండలం దొండపాడులో దళితులపై దాడి చేసిన భూస్వాములను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దళితుల సంఘీభావ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. గుడివాడ మున్సిపల్ కార్యాలయం నుంచి కొతిబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ చేసిన అనంతరం సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం తూర్పు కృష్ణా కార్యదర్శి ఆర్.రఘు మాట్లాడుతూ.. అక్రమ చెరువు తవ్వకానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న దళితులపై దాడి చేసిన భూస్వాములుపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప, పివి రావు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు జి.సూర్యవరప్రసాద్, ఎస్‌సి మాల, క్రిస్టియన్ మాల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు గంజి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞ

జవాబులు

1. అంటార్కిటికా,
2. 3 బిలియన్ టన్నులు
3. భోపాల్,
4. ఫేస్‌బుక్
5. శాంతి కోసం యువత

ఘనంగా జెండా వందనం

- స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం
- ప్రతిభావంతులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి- యంత్రాంగం

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లా మంత్రులు పాల్గొని, గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు.

విజయవాడలోని రైల్వే డిఆర్ఎం, కార్పొరేషన్ కార్యాలయం, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ జెండా వందనంకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. గుంటూరు జిల్లా కేంద్రంలోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం ఏలూరులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, జెండా ఆవిష్కరణ చేశారు. మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తాడేపల్లిగూడెంలో, మంత్రి జవహర్ కొవ్వూరులో జెండా ఆవిష్కరణలు చేశారు. శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పితాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఎగురవేశారు. ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జెడ్‌పి చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, జిల్లా కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి, ఎస్‌పి త్రివిక్రమవర్మ, జిల్లా జడ్జి నిర్మలా గీతాంబ పాల్గొన్నారు. విజయనగరంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎగురవేశారు. విశాఖ నగరంలో పోలీసు బ్యారెక్స్ మైదానంలో జాతీయ జెండాను ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆవిష్కరించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 416 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. డిఆర్‌డిఎ, ఎస్‌సి కార్పొరేషన్, బిసి కార్పొరేషన్, విభిన్నప్రతిభావంతుల శాఖల ద్వారా.4,355 మంది లబ్ధిదారులకు రూ. 13,565 కోట్లు విలువచేసే ఆస్తులను పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లాలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నారాయణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వర్షం కారణంగా శకటాలను ప్రదర్శించలేదు. కడపలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు బాల ఎల్లారెడ్డి, సమరయోధుల సతీమణులు సరస్వతమ్మ, అమ్మాణమ్మ, శీలరామలక్షుమ్మ, దస్తగిరమ్మ, నారాయణమ్మ సన్మానించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

కర్నూలులో రాష్ట్ర మంత్రి కాలువ శ్రీనివాసులు, కలెక్టర్ జి.వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్‌లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీకాంతం శ్యాంమూర్తిని సత్కరించారు. ప్రభుత్వ వివిధ శాఖల శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ చూపరులను ఆకట్టుకున్నాయి.


విశాఖలో స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

'వంశధార' పనులు అడ్డగింత

- యంత్రాలను వెనక్కి మళ్లించిన అధికారులు

ప్రజాశక్తి- హిరమండలం (శ్రీకాకుళం జిల్లా)

వంశధార జలాశయం నిర్మాణంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా హిరమండలంలోని తులగాం గ్రామంలో నిర్వాసితుల పంట పొలాల్లో చేపట్టిన మట్టి సేకరణ పనులను నిర్వాసితులు మంగళవారం అడ్డుకున్నారు. యంత్రాలను అడ్డుకొని ఎదురుతిరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అధికారులు వాటిని వెనక్కి మళ్లించారు.

వంశధార జలాశయం గట్టు నిర్మాణానికి తులగాం గ్రామ సమీపంలోని మట్టిని సేకరించేందుకు వరి నాట్లు వేసిన పొలాల్లోకి యంత్రాలను అధికారులు దింపారు. దీంతో గ్రామస్తులంతా తమ పొలాల వద్దకు చేరుకొని వాటిని అడ్డుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పాలకొండ ఆర్‌డిఒ ఆర్.గున్నయ్య అక్కడకు చేరుకున్నారు.

ప్రాజెక్టు పనులు సజావుగా జరిగేందుకు సహకరించాలని నిర్వాసితులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. తమ సమస్యల పరిష్కారం తర్వాతే పనులు చేపట్టాలని వారు తేల్చి చెప్పడంతో ఆయన వెనుదిరిగారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ ఈ ఏడాది వేసుకున్న వరి పంట పూర్తయిన తర్వాతే పనులు చేపట్టాలన్నారు. కేవలం తమ గ్రామ పొలాల్లోనే మట్టి సేకరణ పనులు చేపట్టడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అధికారులు మొండిగా వ్యవహరిస్తే, దేనికైనా సిద్ధమేనని హెచ్చరించారు. చివరకు పోలీసులు నిర్వాసితులను శాంతింపజేసి గ్రామానికి తిరిగి పంపించారు.


శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో నిర్వాసితులకు అడ్డుకుంటున్న పోలీసులు

ప్రభుత్వరంగ పరిశ్రమల రక్షణకు ఎలాంటి త్యాగానికైనా సిద్ధం

- పారిశ్రామికవాడల్లో 10 లక్షల సంతకాలే లక్ష్యంగా క్యాంపెయిన్
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు
- విశాఖలో ముగిసిన 'మేథోమథనం' వర్క్‌షాప్

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి

ప్రభుత్వరంగాన్ని, పరిశ్రమలను కాపాడుకోవడానికి కార్మికవర్గం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఎపిఐఐసి ఆటోనగర్‌లోని ఐలా (వాసివ్వా భవన్)లో మంగళవారం మూడో రోజు జరిగిన 'సేవ్ పబ్లిక్ సెక్టార్-సేవ్ విశాఖ' మేథోమథనంలో నర్సింగరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రభుత్వ రంగ పరిశ్రమలపై జరుగుతున్న దాడిని కార్మికవర్గం ఎలా ఎదుర్కోవాలో వివరించారు. రాబోయే 2 నెలల కాలంలో చేపట్టాల్సిన కర్తవ్యాలు, కార్యాచరణను వివరించారు. వాటి రక్షణకు విశాఖ పారిశ్రామికవాడల్లో 10 లక్షల సంతకాలు లక్ష్యంగా క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో కార్మికులు పనిచేయడం లేదనే దుష్ప్రచారాన్ని పాలకవర్గాలు చేపట్టాయని, నిజంగా కార్మికవర్గం పనిచేయకపోతే విశాఖలో ఇంత అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ 6.3 మిలియన్ టన్నుల సామర్థ్యానికి వెళ్లిందని, రూ.36 వేల కోట్ల పన్నులు, డివిడెండ్లను చెల్లిస్తుందని తెలిపారు. హిందుస్థాన్ షిప్‌యార్డు 172 సొంతషిప్‌లను నిర్మించుకుందని తెలిపారు. హెచ్‌పిసిఎల్ గతంలో కాల్‌టెక్స్ ఉన్నప్పుడు 0.65 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేపట్టగా నేడు హెచ్‌పిసిఎల్ ప్రభుత్వరంగంలో 8.33 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఆదర్శంగా నిలిచిందన్నారు. రూ.25 వేల కోట్లతో విస్తరణ పనులు పూర్తయితే హెచ్‌పిసిఎల్ 15 మిలియన్ టన్నుల సామర్థ్యానికి వెళ్లనుందన్నారు. రూ.4 కోట్లతో ప్రారంభమైన ఎల్‌ఐసి నేడు రూ.7 లక్షల కోట్ల ఆస్తులను కూడగట్టుకుని దేశ ఆర్థికవ్యవస్థకు వెన్నుదన్నుగా ఉందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రంగాలపై దాడి పెరిగిందని, కార్మికవర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ సిఐటియు నాయకులు ఎం.అయోధ్యరామ్ అధ్యక్షత వహించారు.

పాలకుల్లో కొరవడిన చిత్తశుద్ధి

- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ



మందస సెమినార్‌లో మాట్లాడుతున్న ఎ.అజశర్మ

ప్రజాశక్తి- మందస రూరల్ (శ్రీకాకుళం జిల్లా)

ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కొరవడిందని, పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఎ.అజశర్మ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా మందస మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో స్పందన సేవా సంస్థ ఆధ్వర్యాన 'వర్తమాన పరిస్థితులు - భారతదేశం' అనే అంశంపై మంగళవారం సెమినార్ జరిగింది. ముఖ్యవక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు అవలంభిస్తోన్న విధానాలతో అన్ని తరగతుల ప్రజలూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల భూములను బలవంతంగా లాక్కొని, కారుచౌకగా కార్పొరేట్లకు అప్పగిస్తున్నాయని విమర్శించారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, వారిని వ్యవసాయానికి దూరం చేసే పరిస్థితులను తీసుకొస్తున్నాయని తెలిపారు. రైతు సుఖంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందన్నారు. గతేడాది దేశంలో 16 వేల మంది, రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలే కారణమని తెలిపారు. యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు రాజాన పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో సిఐటియు, డివైఎఫ్ఐ, షిరిడీ సాయి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రజకులకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

రజకులకు ప్రత్యేక చట్టం చేసి రక్షణ కల్పించాలని కోరుతూ మంగళవారం కర్నూలు కొత్తబస్టాండ్ సమీపంలో ఎపి రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.గురుశేఖర్ అధ్యక్షత వహించారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎం.నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 71 ఏళ్లవుతున్నా నేటికి సిఎంసొంత జిల్లాలోని పెనుమూరు మండలం, మణియానంపల్లి గ్రామంలో రజక కుటుంబాన్ని గ్రామ పెద్దలు సాంఘిక బహిష్కరణ చేయడం సిగ్గుచేటన్నారు. ఆ గ్రామంలోని రజకుడు బాలయ్య తాను వయోభారంతో దుస్తులు శుభ్రం చేయలేనని చెప్పినా పట్టించుకోకుండా ఆయన కుటుంబంపై గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు కక్ష పెంచుకున్నారని చెప్పారు. అగ్రవర్ణాల వారు దాడిచేసి సాంఘిక బహిష్కరణ చేసిన బాలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వారికి మద్దతుగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇల్లు కూల్చిన చోటే ఇల్లు నిర్మించి వారికి రక్షణ కల్పించాలని కోరారు. దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

బదిలీలతో పోస్టులు ఖాళీ

- చిత్తూరు ప్రభుత్వాసుపత్రిని అపోలోకు అప్పగించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం
- సౌకర్యాలు లేక అల్లాడుతున్న రోగులు

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

అటు ప్రభుత్వం, ఇటు అపోలో సంస్థకు మధ్య చిత్తూరులోని పెద్దాసుపత్రి నలిగిపోతోంది. ఇటీవల నిర్వహించిన బదిలీలతో అక్కడున్న ప్రధాన పోస్టులన్నీ దాదాపుగా ఖాళీ అయ్యాయి. ఇతర ప్రాంతాల నుంచి ఆయా పోస్టులను తిరిగి భర్తీ చేయడం మానేసింది. జిల్లాలో ఆర్ఎంఓ పోస్టు ఆసుపత్రి కీలకమైంది. ఈ ఆసుపత్రిలో పాలనా వ్యవహారాలు నిర్వర్తించాల్సిన ఎఓ పోస్టూ ఖాళీ ఏర్పడింది. ఫార్మసీ సూపర్‌వైజర్, ఫార్మసీ గ్రేడ్-1, గ్రేడ్-3 పోస్టులు కూడా బదిలీపై వెళ్లిపోయారు. ఈ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఇద్దరు హెడ్‌నర్సులు, 12 మంది స్టాఫ్‌నర్సులు, ఆరుగురు గ్రేడ్-2 ఫార్మాసిస్టులు , 17 మంది ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు ఐదుగురు, సివిల్ సర్జన్ స్పెషలిస్టులు నలుగురు, అటెండర్లు, కుక్‌లు, స్వీపర్లు అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో మొత్తం 238 పోస్టులుంటే దాదాపు 120కి పైగా ఖాళీలున్నాయి. దీంతో ఇక్కడ వైద్య సేవలు పొందేందుకు పేద రోగులు ఇక్కట్లు పడుతున్నారు. అపోలోకి ఇచ్చేశామనే సాకుతో ప్రభుత్వం ఇక్కడి ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోగా, పారిశుద్ధ్యాన్నీ వదిలేసింది. వైద్య కళాశాలకూ అనుమతి రాకపోవడంతో అపోలో యాజమాన్యమూ దీన్ని సక్రమంగా పట్టించుకోకుండా ఒకరిద్దరిని పెట్టి మమ అనిపిస్తోంది.



మెటర్నిటీ విభాగంలో కనీసం ఐదుగురు డాక్టర్లు అవసరం. అయితే ప్రభుత్వం ముగ్గురినే నియమించింది. అపోలో వైద్యులు కేవలం ఓపికి మాత్రమే వస్తున్నారు. దీంతో ఉన్న ప్రభుత్వ డాక్టర్లు ముగ్గురు 24 గంటలూ ఉండాల్సి వస్తోంది.

గతేడాది ఏప్రిల్ 28న అపోలోకు ప్రభుత్వం 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. మెడికల్ కళాశాల కోసం పెద్దాసుపత్రిని అపోలో యాజమాన్యం తీసుకుంది. రెండు నెలల ముందు ఇక్కడ ఎంసిఐ తనిఖీలు నిర్వహించింది. మెడికల్ బోర్డు నిర్ణయించిన మేరకు సదుపాయాలు లేవని చెబుతూ కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా కొన్ని కళాశాలలకు అనుమతివ్వలేదు. ఇందులో భాగంగా అపోలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు నిరాకరించింది. దీంతో కళాశాలలన్నీ కలిసి సుప్రీంకోర్టుకు వెళ్లాయి. వీటి అభ్యర్థనను పరిశీలించాలని కోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. కచ్చితంగా ఇవ్వాలని ఎటువంటి ఆదేశాలూ ఇవ్వలేదు. దీంతో అపోలో యాజమాన్యం క్రమక్రమంగా పెద్దాసుపత్రిని పట్టించుకోవడం తగ్గిస్తోంది. ప్రారంభంలో ఎంసిఐ అనుమతి కోసం అపోలో రూ.10 కోట్లకుపైగా ఇక్కడ వెచ్చించింది. ఆధునాతన సౌకర్యాలూ కల్పించింది. తర్వాత తూతూమంత్రంగా ఇక్కడ వైద్యసేవలు అందిస్తోంది.

అటకెక్కిన పారిశుద్ధ్యం

ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్యం అటకెక్కింది. ప్రభుత్వం ఇది వరకు రూ.9 లక్షలు ఖర్చు పెట్టేది. 48 మంది పారిశుధ్య కార్మికులు, 15 మంది సెక్యూరిటీలో పని చేస్తున్నారు. కాంట్రాక్టు గత నెలతో ముగిసిపోయింది. నిర్వహణను అపోలో వారే నిర్వహించుకోవాలని ప్రభుత్వం నిధులివ్వడం మానేసింది. ఒప్పందాల్లో అలా లేదని అపోలో యాజమాన్యం పట్టించుకోవడం మానేసింది.

ఐక్య పోరాటాలతో సమసమాజ స్థాపన

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

సమసమాజ స్థాపన కోసం పోరాడుతున్న కార్మిక వర్గానికి ఒక విప్లవాత్మక సహకారం అవసరమని, ఐక్య పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం వికె మెమోరియల్ హాల్‌లో మూడు రోజులుగా జరుగుతున్న ఎఐటియుసి రాయలసీమ శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ.. కార్మిక వర్గ రాజ్య స్థాపనకు ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్క్సిజం, లెనినిజం అమలుకు కార్మిక వర్గం కృషి చేయాలని కోరారు. పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూనే పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. ఆర్థిక సమస్యలు పరిష్కారానికే కార్మికులు పరిమితం కాకూడదని వాటి కోసం పోరాడుతూనే కార్మిక రాజ్య స్థాపనకు పోరాడాలని కోరారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరై మాట్లాడారు. కార్మిక వర్గాలు నిరంతరం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు స్పందించని పరిస్థితి ఉందన్నారు. శాసనమండలిలో వారి సమస్యలపై నిలదీస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావులపల్లి రవీంద్రనాథ్, కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాలు నేటికీ సుదూరమే

మాజీ ఎంఎల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

దేశ ప్రజలు రాజకీయ స్వాతంత్ర్యం పొంది 71 సంవత్సరాలు అయినా ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాలు నేటికీ సుదూరంగానే ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు అన్నారు. 70 ఏళ్ల భారతదేశ స్వాతంత్ర్యం కార్మికుల స్థితిగతులు అనే అంశంపై చిట్టినగర్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో మంగళవారం సిఐటియు పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు ఏ ఆశయం, లక్ష్యం కోసం పోరాడారో వారి ఆశయసిద్ధి నేటికీ నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 80 శాతంగా ఉన్న అసంఘటిత రంగ కార్మిక వర్గానికి ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యం నేటికీ మృగ్యంగానే ఉందన్నారు. ఆర్థిక సంస్కరణల తర్వాత అసంఘటిత రంగ కార్మికుల బతుకులు మరింత దిగజారిపోయాయన్నారు. కార్మికులు తమ హక్కుల పరిరక్షణకు పోరాట బాట పట్టే పరిస్థితులను ప్రభుత్వాలే కల్పిస్తున్నాయని విమర్శించారు.

సమ్మెకు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు సన్నద్ధం

నేడు ప్రభుత్వానికి నోటీసివ్వనున్న 18 యూనియన్లు

విజయవాడలో భారీ ప్రదర్శన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సన్నద్ధమయ్యారు. విద్యుత్ సౌధలోని యాజమాన్యానికి బుధవారం 18 విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాలు ఐక్యంగా కలిసి సమ్మె నోటిసివ్వనున్నారు. ఈ విషయాన్ని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం బాలకాశి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 6న జరిగిన కాంట్రాక్టు కార్మిక సంఘాల సమావేశంలో సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 30 తరువాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెలోకి వెళ్ళాలని తీర్మానించామన్నారు. కాంట్రాక్టు కార్మికుల్ని రెగ్యులరైజ్ చేయాలని మూడేళ్లుగా కోరుతున్నా టిడిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల్ని అక్కడి ప్రభుత్వం విలీనం చేసిందని తెలిపారు. ఎపి ప్రభుత్వం కార్మికుల్ని మోసం చేసిందన్నారు. చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ప్రభుత్వం కనికరించడంలేదని, రెగ్యులరైజేషన్ కోసం సమ్మె తప్ప మరో మార్గం లేక కార్మికులందరూ సమ్మెకు సిద్ధమవుతున్నారని వివరించారు. జరగబోయే పరిణామాలకు ప్రభుత్వామే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికులందర్నీ క్రమబద్ధీకరణ లేదా విలీనం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 'సమాన పనికి సమాన వేతనం' చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులందర్నీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లకు పీస్‌రేటును రద్దుచేసి, సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలన్నారు. పీస్‌రేటు కార్మికులందరికీ కాంట్రాక్టు కార్మికులకు వర్తించే ప్రయోజనాలన్నీ అమలు చేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలు నష్టపరిహారాన్ని చెల్లించడంతో పాటు కుటుంబ సభ్యులకు సంస్థలో ఉద్యోగం కల్పించాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీన బ్యాంకుల ద్వారా జీతాలు చెల్లించాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల పరిష్కారం కోసం బుధవారం విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి అలంకార్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన, సభ జరుగుతుందని తెలిపారు. సభ అనంతరం విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా సమ్మె నోటీసు ఇవ్వనున్నాయని బాలకాశి పేర్కొన్నారు.


జాతీయజెండాతో పాదయాత్ర నిర్వహిస్తున్న ముద్రగడ

వందేమాతరం స్ఫూర్తితో పాదయాత్ర

సెక్షన్ 30, 144 కాపులకేనా?, ముఖ్యమంత్రికి వర్తించవా?

జాతీయజెండాను భుజాన వేసుకుని ముద్రగడ నిరసన

ప్రజాశక్తి - కిర్లంపూడి, జగ్గంపేట (తూర్పుగోదావరి)

జాతిపిత మహాత్మగాంధీ అనేక పోరాటాలు, దీక్షలు, పాదయాత్రలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని, వందేమాతరం స్ఫూర్తితో పాదయాత్ర నిర్వహిస్తానని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలోని తన నివాసం నుంచి మంగళవారం ఉదయం ముద్రగడ కాపు జెఎసి నాయకులతో కలిసి 21వ రోజు పాదయాత్రను ప్రారంభించారు. నియోజకవర్గంలో సెక్షన్ 30, 144 అమలులో ఉన్నాయంటూ తన పాదయాత్రకు అడ్డుకుంటున్న ప్రభుత్వాధికారులు జగ్గంపేటలో ముఖ్యమంత్రి బహిరంగసభకు అనుమతులు ఎలా ఇచ్చారంటూ పోలీసు అధికారులను ప్రశ్నించారు. సెక్షన్ 30,144 హక్కుల కోసం పోరాడే కాపుజాతికేనా?, ముఖ్యమంత్రికి వర్తించవా? అంటూ పోలీసులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం జాతీయజెండాను పట్టుకుని జెఎసి నాయకులు, మహిళలతో కలిసి వందేమాతరమంటూ నినాదాలు చేశారు. 2, 3 రోజుల్లో పాదయాత్రకు అనుమతించకపోతే రోజూమాదిరిగా ఇంట్లోకి వెళ్లనని తెలిపారు. సాయంత్రం వరకు గేటుముందే బైఠాయించి నిరసన తెలుపుతానని ముద్రగడ హెచ్చరించారు. కాపు జెఎసి నేత తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేదా బ్రిటీష్ పాలనలోనే కొనసాగుతున్నామా అంటూ చంద్రబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాపుజెఎసి నేతలు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, తోట రాజీవ్, గౌతు స్వామి, ఆరేటి ప్రకాష్, చెక్కపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

(6వ పేజీ తరువాయి)

		భూమి		తండ్రి పుల్లారావు	ఇల్లు 47 చ.మీ		79	స్థలం	81	బి రోడ్	రేకుల వంటషెడ్డు 32 చ.మీ పశువుల పాక 20 చ.మీ	
81	34/2	పట్టా భూమి	81	మొసలి సత్యనారాయణ తండ్రి బజారు	సిమెంట్ రేకుల ఇల్లు 46 చ.మీ	209	ప్లాట్ 80	ప్లాట్ 82	కాలువ	ఆర్అండ్ బి రోడ్	పశువులపాక 13 చ.మీ	జామ-1 గానుగ-2
82	34/2	పట్టా భూమి	82	మొసలి ప్రశాంత్ తండ్రి సత్యనారాయణ	తాటాకుల ఇల్లు 28 చ.మీ	--	ఖాళీ స్థలం	ప్లాట్ 83	కాలువ	ప్లాట్ 81	వెదురుగోడల కిరాణాషాపు 29 చ.మీ	--
83	34/2	పట్టా భూమి	83	మొసలి కామేశ్వరావు తండ్రి సత్యనారాయణ	రేకుల ఇల్లు 27 చ.మీ	292	ఖాళీ స్థలం	ప్లాట్ 84	కాలువ	ప్లాట్ 82	వంటపాక 20 చ.మీ	--
84	34/2	పట్టా భూమి	84	మొసలి రాంబాబు తండ్రి బజారు	తాటాకుల ఇల్లు 56 చ.మీ	805	ఖాళీ స్థలం	ప్లాట్ 85	కాలువ	ప్లాట్ 83	పశువులపాక 30 చ.మీ	నిమ్మ-2 బొప్పాయి-10
85	34/2	పట్టా భూమి	85	విష్ణు మొలకల లక్ష్మీకాంతమ్మ భర్త శ్రీనివాస్‌రావు	తాటాకుల ఇల్లు 47 చ.మీ	110	ఖాళీ స్థలం	ప్లాట్ 86	కాలువ	ప్లాట్ 84	--	వేప-3 సీతాఫలాలు-9 నిమ్మ-3 బొప్పాయి-25
86	34/2	పట్టా భూమి	86	మొసలి వీరేంద్రకుమార్ తండ్రి పుల్లారావు	రేకుల ఇల్లు 25 చ.మీ	81	ఖాళీ స్థలం	ప్లాట్ 87	కాలువ	ప్లాట్ 85	మేకల పాక 12 చ.మీ రేకుల కిరాణా కొట్టు, 22 చ.మీ	--
87	34/2	పట్టా భూమి	87	మొసలి పుల్లారావు తండ్రి బజారు	వెదురు గోడల పెంకుటిల్లు ఇల్లు 56 చ.మీ	182	ఖాళీ స్థలం	ప్లాట్ 88	కాలువ	ప్లాట్ 81	రేకులవంటపాక 24 చ.మీ మేకలపాక 42 చ.మీ పశువులపాక 42 చ.మీ	సీతాఫలాలు-3 బొప్పాయి-1
88	34/2	పట్టా భూమి	88	మొసలి దుర్గారావు తండ్రి పుల్లారావు	రేకుల ఇల్లు 56 చ.మీ	560	ఖాళీ స్థలం	ప్లాట్ 89	కాలువ	ప్లాట్ 87	పశువులపాక 20 చ.మీ	--
89	34/2	పట్టా భూమి	89	మొసలి బజారు తండ్రి పుల్లయ్య	తాటాకుల ఇల్లు 28 చ.మీ	260	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కాలువ	ప్లాట్ 88	వంటపాక 12 చ.మీ	సీతాఫలాలు-5
90	34/2	పట్టా భూమి	90	గద్దం లక్ష్మణరావు తండ్రి బాబ్జీ	ఆర్.సి.సి 39 చ.మీ	230	కాలువ	ఖాళీ స్థలం	ప్లాట్ 91	ఆర్అండ్ బి రోడ్	తాటాకుల ఇల్లు 53 చ.మీ పశువులపాక 30 చ.మీ మేకలపాక 25 చ.మీ	--
91	34/2	పట్టా భూమి	91	గద్దం ఏసుబాబు తండ్రి సర్వయ్య	తాటాకుల ఇల్లు 53 చ.మీ	205	ప్లాట్ 90	ప్లాట్ 92	దారి	ఆర్అండ్ బి రోడ్	పశువులపాక 20 చ.మీ	తాటి-2 సీతాఫలాలు-1 బొప్పాయి-2 పనస-1
92	34/2	పట్టా భూమి	92	తోట నాగేశ్వరావు తండ్రి కృష్ణ	తాటాకుల ఇల్లు 22 చ.మీ	197	ఖాళీ స్థలం	ప్లాట్ 93	దారి	ప్లాట్ 91	--	ఉసిరి-1 అరటి-1 సీతాఫలాలు-1
93	34/2	పట్టా భూమి	93	తోట దుర్గమ్మ భర్త కృష్ణ	రేకుల ఇల్లు 41 చ.మీ	--	ఖాళీ స్థలం	ప్లాట్ 94	దారి	ప్లాట్ 92	పశువులపాక 20 చ.మీ	ములగ-1
94	34/2	పట్టా భూమి	94	మర్ల అచ్చయమ్మ భర్త వీర్రాజు	తాటాకుల ఇల్లు 20 చ.మీ	98	ఖాళీ స్థలం	ప్లాట్ 95	దారి	ప్లాట్ 93	--	--
95	34/2	పట్టా భూమి	95	సంకు రామకృష్ణ తండ్రి సూర్యరావు	తాటాకులఇల్లు 49 చ.మీ	140	ఖాళీ స్థలం	ప్లాట్ 96	దారి	ప్లాట్ 94	వంటపాక 16 చ.మీ	--
96	34/2	ప్రభుత్వ భూమి	96	బుగ్గా వెంకటరమణ తండ్రి నాగేశ్వరరావు	తాటాకుల ఇల్లు 53 చ.మీ	132	ఖాళీ స్థలం	ప్లాట్ 97	దారి	ప్లాట్ 95	పశువులపాక 6 చ.మీ	జామ-1 తాటి-1 ములగ-1
97	34/2	ప్రభుత్వ భూమి	97	వల్లి సర్వేశ్వరరావు తండ్రి పాపయ్య	తాటాకుల ఇల్లు 49 చ.మీ	110	ఖాళీ స్థలం	ప్లాట్ 98	దారి	ప్లాట్ 96	--	జామ-1 మునగ-1 తాటి-1
98	34/2	ప్రభుత్వ భూమి	98	వల్లి సావిత్రి భర్త పాపయ్య	తాటాకులఇల్లు 9 చ.మీ	72	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 97	--	--
99	34/2	ప్రభుత్వ భూమి	99	గద్ద సత్యనారాయణ తండ్రి బాబ్జీ	ఆర్.సి.సి బిల్డింగ్ 40 చ.మీ	164	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 100	ఆర్అండ్ బి రోడ్	వంటపాక 27 చ.మీ పశువులపాక 30 చ.మీ మేకలపాక 12 చ.మీ గేదల పాక 16 చ.మీ	--
100	34/2	ప్రభుత్వ భూమి	100	గద్దం రాజేంద్రప్రసాద్ తండ్రి సత్యనారాయణ	రేకుల ఇల్లు 24 చ.మీ	108	ప్లాట్ 99	ఖాళీ స్థలం	ప్లాట్ 101	ఆర్అండ్ బి రోడ్	కిరణాకొట్టు 22 చ.మీ పశువులపాక 20 చ.మీ	--
101	34/2	ప్రభుత్వ భూమి	101	గద్దం వెంకటేశ్వర్లు తండ్రి బాబ్జీ	తాటాకుల ఇల్లు 27 చ.మీ	182	ప్లాట్ 100	ప్లాట్ 102	దారి	ఆర్అండ్ బిరోడ్	పశువులపాక 20 చ.మీ	--
102	34/2	ప్రభుత్వ భూమి	102	గద్దం లక్ష్మీదేవి భర్త వెంకన్న	ఆర్.సి.సి 28 చ.మీ	--	ఖాళీ స్థలం	ప్లాట్ 150	దారి	ప్లాట్ 101	--	--
103	34/2	ప్రభుత్వ భూమి	103	ముత్తబోయిన కామేష్ తండ్రి బాబురావు	తాటాకుల ఇల్లు 49 చ.మీ	64	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 104	ఖాళీ స్థలం	పశువులపాక 28 చ.మీ మేకలపాక 20 చ.మీ	చింత-1 వేప-1
104	34/2	పట్టా భూమి	104	ముత్తబోయిన బాబురావు తండ్రి కన్నయ్య	సిమెంట్ గోడలరేకుల ఇల్లు 34 చ.మీ	151	ప్లాట్ 103	ఖాళీ స్థలం	ప్లాట్ 105	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు 14 చ.మీ పశువులపాక 16 చ.మీ మేకలపాక 25 చ.మీ	నిమ్మ-1
105	34/2	పట్టా భూమి	105	ముత్తబోయిన అన్నపూర్ణమ్మ భర్త వెంకన్న	వెదురు గోడలరేకుల ఇల్లు 18 చ.మీ	--	ప్లాట్ 104	ఖాళీ స్థలం	ప్లాట్ 106	ఖాళీ స్థలం	మేకలపాక 35 చ.మీ	కొబ్బరి-1 సీతాఫలాలు-1
106	34/2	పట్టా భూమి	106	బుగ్గ నరసింహులు తండ్రి వెంకన్న	తాటాకుల ఇల్లు 51 చ.మీ	123	ప్లాట్ 105	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 102	మేకలపాక 17 చ.మీ పశువులపాక 20 చ.మీ	జామ-1 నిమ్మ-1 నారింజ-1 మునగ-1 కొబ్బరి-1
107	34/2	పట్టా భూమి	107	పాగ రత్తమ్మ భర్త పాగవెంకన్న	వెదురు గోడల రేకుల ఇల్లు 20 చ.మీ	248	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 108	ఆర్అండ్ బిరోడ్	--	నిమ్మ-2
108	34/2	పట్టా భూమి	108	పాగ రాంబాబు తండ్రి సూర్యనారాయణ	ఆర్.సి.సి బిల్డింగ్ 35 చ.మీ	176	ప్లాట్ 107	ప్లాట్ 109	ప్లాట్ 111	ఆర్అండ్ బిరోడ్	పశువులపాక 25 చ.మీ	జామ-1 సీతాఫలాలు-2 బొప్పాయి-1 నిమ్మ-1
109	34/2	పట్టా భూమి	109	పాగా సూర్యనారాయణ తండ్రి కృష్ణమూర్తి	ఆర్.సి.సి బిల్డింగ్ 36 చ.మీ	115	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 110	ప్లాట్ 108	--	గానుగ-1
110	34/2	పట్టా భూమి	110	ముత్తబోయిన ఆదినారాయణ తండ్రి వెంకన్న	తాటాకుల ఇల్లు 55 చ.మీ	216	ప్లాట్ 109	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 111	పశువులపాక 30 చ.మీ	--
111	34/2	పట్టా భూమి	111	ముత్తబోయిన సత్యనారాయణ తండ్రి వెంకన్న	తాటాకుల ఇల్లు 47 చ.మీ	158	ప్లాట్ 108	ప్లాట్ 110	ఖాళీ స్థలం	ఆర్అండ్ బిరోడ్	పశువులపాక 6 చ.మీ	గానుగ-1
112	34/2	పట్టా భూమి	112	ముత్తబోయిన సీతారాములు తండ్రి మహాలక్ష్మయ్య	ఆర్.సి.సి బిల్డింగ్ 42 చ.మీ	239	దారి	ప్లాట్ 113	ప్లాట్ 114	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు 18 చ.మీ పశువులపాక 25 చ.మీ మేకలపాక 6 చ.మీ	సీతాఫలాలు-10 బత్తాయి-1
113	34/2	పట్టా భూమి	113	ముత్తబోయిన లక్ష్మీనర్సమ్మ భర్త వెంకటరమణ	తాటాకుల ఇల్లు 28 చ.మీ	--	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 112	పశువుల పాక 12 చ.మీ	--
114	34/2	పట్టా భూమి	114	గగ్గారి వరలక్ష్మి భర్త రాంబాబు	తాటాకుల ఇల్లు 47 చ.మీ	200	ప్లాట్ 112	ఖాళీ స్థలం	దారి	ప్లాట్ 115	పశువులపాక 20 చ.మీ మేకలపాక 9 చ.మీ	--
115	34/2	పట్టా భూమి	115	ముత్తబోయిన ముత్యాలరావు తండ్రి సీతారాములు	తాటాకుల ఇల్లు 25 చ.మీ	188	ఖాళీ స్థలం	ప్లాట్ 114	దారి	ఆర్అండ్ బిరోడ్	పశువులపాక 25 చ.మీ	సీతాఫలాలు-3 మామిడి-1 తాడి-5
116	34/2	పట్టా భూమి	116	మొసలి వెంకటేశ్వర్లు తండ్రి బజారు	తాటాకుల ఇల్లు 54 చ.మీ	208	దారి	ప్లాట్ 117	ప్లాట్ 119	ఆర్అండ్ బిరోడ్	వెదురు గోడల రేకుల దుకాణం 11 చ.మీ పశువులపాక 30 చ.మీ మేకల పాక 25 చ.మీ	గానుగ-1 జామ-1 ములగ-1 సీతాఫలాలు-1
117	34/2	పట్టా భూమి	117	ముత్తబోయిన మోహన్‌రావు తండ్రి సీతారాములు	తాటాకుల ఇల్లు 42 చ.మీ	144	దారి	ప్లాట్ 118	ఖాళీ స్థలం	ప్లాట్ 116	--	సీతాఫలాలు-2
118	34/2	పట్టా భూమి	118	ముత్తబోయిన ప్రసాద్ తండ్రి సీతారాములు	తాటాకులఇల్లు 33 చ.మీ	66	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 117	పశువులపాక 20 చ.మీ	--
119	34/2	పట్టా భూమి	119	ముత్తబోయిన రామస్వామి తండ్రి శ్రీరాములు	సిమెంట్‌గోడల రేకుల ఇల్లు 50 చ.మీ	180	ప్లాట్ 116	ఖాళీ స్థలం	ప్లాట్ 120	ఆర్అండ్ బిరోడ్	పశువులపాక 20 చ.మీ	జామ-1 సీతాఫలాలు-1 గానుగ-1
120	34/2	పట్టా భూమి	120	ముత్తబోయిన రామలక్ష్మి భర్త శ్రీరాములు	తాటాకుల ఇల్లు 20 చ.మీ	84	ప్లాట్ 119	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆర్అండ్ బిరోడ్	--	--
121	34/2	పట్టా భూమి	121	ముత్తబోయిన స్వామి తండ్రి వెంకటేశ్వర్లు	తాటాకుల ఇల్లు 44 చ.మీ	148	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 122	ఖాళీ స్థలం	వెదురు గోడల రేకుల దుకాణం 25 చ.మీ పశువులపాక 12 చ.మీ	బొప్పాయి-2
122	34/2	పట్టా భూమి	122	చనుగొండ సరేష్ తండ్రి సూరిబాబు	వెదురు గోడల రేకుల ఇల్లు 20 చ.మీ	152	ప్లాట్ 121	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 123	--	--
123	34/2	పట్టా భూమి	123	యర్రాపులి పద్మ భర్త ముత్తయ్య	తాటాకుల ఇల్లు 25 చ.మీ	104	ఖాళీ స్థలం	ప్లాట్ 122	ప్లాట్ 129	ప్లాట్ 124	--	బొప్పాయి-1
124	34/2	పట్టా భూమి	124	సీనుగుండ కళావతి భర్త సూరిబాబు	తాటాకుల ఇల్లు 28 చ.మీ	45	ఖాళీ స్థలం	ప్లాట్ 123	ప్లాట్ 128	ప్లాట్ 125	పశువులపాక 20 చ.మీ	--
125	34/2	ప్రభుత్వ భూమి	125	చనుగొండ ప్రసాద్ తండ్రి సూరిబాబు	రేకుల ఇల్లు 22 చ.మీ	136	ఖాళీ స్థలం	ప్లాట్ 124	ప్లాట్ 127	ఖాళీ స్థలం	--	జామ-1
126	34/2	ప్రభుత్వ భూమి	126	తోట వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బారావు	ఆర్.సి.సి. 17 చ.మీ	187	ఖాళీ స్థలం	ప్లాట్ 127	దారి	ఆర్ అండ్ బి రోడ్	రేకుల ఇల్లు 22 చ.మీ మేకలపాక 6 చ.మీ వంటపాక 4 చ.మీ	జామ-1
127	34/2	ప్రభుత్వ భూమి	127	కనబల కృష్ణరెడ్డి తండ్రి సోమరెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	89	ప్లాట్ 125	ప్లాట్ 128	దారి	ప్లాట్ 126	వంటపాక 36 చ.మీ	--
128	34/2	ప్రభుత్వ భూమి	128	ముత్తబోయిన మాదనరావు తండ్రి నరసింహులు	రేకుల ఇల్లు 41 చ.మీ	148	ప్లాట్ 124	ప్లాట్ 129	దారి	ప్లాట్ 127	పశువులపాక 20 చ.మీ	వేప-1 మామిడి-1
129	34/2	ప్రభుత్వ భూమి	129	ముత్తబోయిన జయమ్మ భర్త జయబాబు	తాటాకులఇల్లు 60 చ.మీ	216	ప్లాట్ 123	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 128	పశువులపాక 9 చ.మీ	సీతాఫలాలు-1
130	34/2	ప్రభుత్వ భూమి	130	యమ్.పి.పి.స్కూల్	ఆర్.సి.సి 9 చ.మీ	189	దారి	ఖాళీ స్థలం	ప్లాట్ 133	ప్లాట్ 131	--	--
131	34/2	ప్రభుత్వ భూమి	131	ముత్తబోయిన నారాయణమ్మ భర్త నరసింహులు	తాటాకుల ఇల్లు 56 చ.మీ	91	దారి	ప్లాట్ 130	ప్లాట్ 132	ఆర్అండ్ బిరోడ్	వంటపాక 22 చ.మీ	--
132	34/2	ప్రభుత్వ భూమి	132	మునురు వెంకటేశ్వర్లు తండ్రి సూరయ్య	ఆర్.సి.సి 44 చ.మీ	195	ప్లాట్ 131	ప్లాట్ 133	ప్లాట్ 135	ఆర్అండ్ బిరోడ్	వంటపాక 20 చ.మీ	సీతాఫలాలు-2 తాటి-2
133	34/2	ప్రభుత్వ భూమి	133	గద్దం లక్ష్మరావు తండ్రి తాతారావు	తాటాకుల ఇల్లు 32 చ.మీ	34	ప్లాట్ 130	ఖాళీ స్థలం	ప్లాట్ 134	ప్లాట్ 132	--	--
134	34/2	ప్రభుత్వ భూమి	134	మూట్ల ముత్తయ్య తండ్రి వెంకన్న	తాటాకుల ఇల్లు 12 చ.మీ	--	ప్లాట్ 133	ఖాళీ స్థలం	ప్లాట్ 137	ప్లాట్ 135	--	--
135	34/2	ప్రభుత్వ భూమి	135	మూట్ల చంటిబాబు తండ్రి వెంకన్న	ఆర్.సి.సి 17 చ.మీ	204	ప్లాట్ 132	ప్లాట్ 134	ప్లాట్ 136	ఆర్అండ్ బిరోడ్	వంట వసార 4 చ.మీ పశువులపాక 30 చ.మీ	తాటి-2 సీతాఫలాలు-1
136	34/2	ప్రభుత్వ భూమి	136	గద్దం జయలక్ష్మి భర్త తాతారావు	ఆర్.సి.సి 17 చ.మీ	164	ప్లాట్ 135	ప్లాట్ 137	ప్లాట్ 139	ఆర్అండ్ బిరోడ్	వంట వసార 12 చ.మీ పశువులపాక 30 చ.మీ	నారింజ-1 కొబ్బరి-1 చింత-1 గానుగ-2
137	34/2	ప్రభుత్వ భూమి	137	గద్దం వెంకన్నబాబు తండ్రి తాతారావు	తాటాకుల ఇల్లు 36 చ.మీ	126	ప్లాట్ 134	ఖాళీ స్థలం	ప్లాట్ 138	ప్లాట్ 136	--	తాటి-5 మామిడి-1 సీతాఫలాలు-1 జామ-1
138	34/2	ప్రభుత్వ భూమి	138	పాగ శ్రీను తండ్రి రాజు	తాటాకుల ఇల్లు 72 చ.మీ	117	ప్లాట్ 137	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ప్లాట్ 139	వంట వసార 12 చ.మీ ఆర్.సి.సి. 17 చ.మీ	--
139	34/2	ప్రభుత్వ భూమి	139	వదంగి రమణమ్మ భర్త గంగరాజు	ఆర్.సి.సి 17 చ.మీ	110	ప్లాట్ 136	ప్లాట్ 138	ప్లాట్ 140	ఆర్అండ్ బిరోడ్	--	--
140	34/2	ప్రభుత్వ భూమి	140	నూతి రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు	తాటాకుల ఇల్లు 42 చ.మీ	89	ప్లాట్ 139	ఖాళీ స్థలం	ప్లాట్ 141	ఆర్అండ్ బిరోడ్	--	--
141	34/2	ప్రభుత్వ భూమి	141	నూతి అక్కమ్మ భర్త వెంకటేశ్వర్లు	ఆర్.సి.సి 17 చ.మీ	156	ప్లాట్ 140	ఖాళీ స్థలం	ప్లాట్ 142	ఆర్అండ్ బిరోడ్	--	జామ-1
142	34/2	ప్రభుత్వ భూమి	142	పాగ కన్నంరాజులు తండ్రి లక్ష్మణరావు	ఆర్.సి.సి 17 చ.మీ	65	ప్లాట్ 141	ఖాళీ స్థలం	ప్లాట్ 143	ఆర్అండ్ బిరోడ్	--	--
143	34/2	ప్రభుత్వ భూమి	143	పాగ సారలమ్మ తండ్రి లక్ష్మణరావు	ఆర్.సి.సి 17 చ.మీ	130	ప్లాట్ 142	ఖాళీ స్థలం	ప్లాట్ 144	ఆర్అండ్ బిరోడ్	రేకుల షెడ్ 30 చ.మీ వంటపాక 20 చ.మీ	సీతాఫలాలు-4 గానుగ-2
144	34/2	ప్రభుత్వ భూమి	144	పాగ వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మణరావు	ఆర్.సి.సి 17 చ.మీ	130	ప్లాట్ 143	ఖాళీ స్థలం	ప్లాట్ 145	ఆర్అండ్ బిరోడ్	వంటపాక 31 చ.మీ	--
145	34/2	ప్రభుత్వ భూమి	145	కనబల లచ్చిరెడ్డి తండ్రి కన్నయ్యరెడ్డి	ఆర్.సి.సి 17 చ.మీ	110	ప్లాట్ 144	ఖాళీ స్థలం	ప్లాట్ 146	ఆర్అండ్ బిరోడ్	వంటపాక 12 చ.మీ	--
146	34/2	ప్రభుత్వ భూమి	146	వెన్నెల వాసురెడ్డి తండ్రి సత్యనారాయణ	ఆర్.సి.సి 17 చ.మీ	80	ప్లాట్ 145	ఖాళీ స్థలం	ప్లాట్ 147	ఆర్అండ్ బిరోడ్	--	--
147	34/2	ప్రభుత్వ భూమి	147	యడ్ల వెంకటేశ్వర్లు తండ్రి సీతయ్య	ఆర్.సి.సి 22 చ.మీ	139	ప్లాట్ 146	ఖాళీ స్థలం	ప్లాట్ 148	ఆర్అండ్ బిరోడ్	వంటపాక 6 చ.మీ పశువులపాక 12 చ.మీ	గానుగ-1
148	34/2	ప్రభుత్వ భూమి	148	యడ్ల రమణరావు తండ్రి సీతయ్య	ఆర్.సి.సి 17 చ.మీ	182	ప్లాట్ 147	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆర్అండ్ బిరోడ్	వంటపాక 35 చ.మీ పశువులపాక 20 చ.మీ	మామిడి-2
149	34/2	ప్రభుత్వ భూమి	149	సార చిన్నరాజులు తండ్రి పాండరాజు	ఆర్.సి.సి 17 చ.మీ	86	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఆర్అండ్ బిరోడ్	--	--
150	36/2	ప్రభుత్వ భూమి	150	సార పద్మ భర్త పెద్దరాజు	ఆర్.సి.సి 17 చ.మీ	186	ఆర్అండ్ బిరోడ్	ప్లాట్ 151	ఖాళీ స్థలం	రాజుల గుట్ట	తాటాకుల ఇల్లు 43 చ.మీ వంటపాక 12 చ.మీ పశువుల పాక 6 చ.మీ	సీతాఫలాలు-2 బత్తాయి-4
151	36/1	ప్రభుత్వ భూమి	151	సార కోర్రరాజులు తండ్రి వెంకయ్య	ఆర్.సి.సి 17 చ.మీ	--	ప్లాట్ 150	ఆర్అండ్ బిరోడ్	ప్లాట్ 152	రాజుల గుట్ట	--	--
152	36/1	ప్రభుత్వ భూమి	152	సార రమణమ్మ భర్త సర్వయ్య	ఆర్.సి.సి 17 చ.మీ	195	ప్లాట్ 151	ఆర్అండ్ బిరోడ్	ప్లాట్ 153	రాజుల గుట్ట	వంటవసర 12 చ.మీ	జామ-1 సీతాఫలాలు-1 నిమ్మ-1 మామిడి-2
153	36/1	ప్రభుత్వ భూమి	153	వేటకాని పెంటమ్మ తండ్రి వెంకటేశ్వర్లు	ఆర్.సి.సి 17 చ.మీ	70	ప్లాట్ 152	ఆర్అండ్ బిరోడ్	ప్లాట్ 154	రాజుల గుట్ట	--	--
154	36/1	ప్రభుత్వ భూమి	154	వెన్నెల రెడ్డి విజయలక్ష్మి భర్త శ్రీనివాసురావు	ఆర్.సి.సి 17 చ.మీ	88	ప్లాట్ 153	ఆర్అండ్ బిరోడ్	ఖాళీ స్థలం	రాజుల గుట్ట	--	--
155	34/2	ప్రభుత్వ భూమి	155	సూట్రు దేవిరెడ్డి తండ్రి గంగిరెడ్డి	తాటాకుల ఇల్లు 42 చ.మీ	77	దారి	దారి	ఖాళీ స్థలం	ఆర్అండ్ బిరోడ్	--	తాటి-3 సీతాఫలాలు-3

సం/- **సిహెచ్.భానుప్రసాద్**, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

శిధిలావస్థలో రిమ్స్ భవనాలు

ప్రజాశక్తి - కడప

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అప్పటి ముఖ్యమంత్రి, జిల్లావాసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నగరంలో రిమ్స్‌ను ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం పాలకులు రిమ్స్‌ను పట్టించుకోకపోవడంతో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఫస్ట్ ఎయిడ్ చేసే హాస్పిటల్‌గా రిమ్స్ మారిందే తప్ప జబ్బులు పూర్తిగా నయం కావడం లేదన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. రిమ్స్ ఒపి బ్లాక్, ఐపి బ్లాక్‌లలో పరిస్థితి దారుణంగా ఉంది. ఈ రెండు బ్లాకులలోని బిల్డింగ్‌ల బాత్‌రూమ్‌ల పైపులు చిలుముతో తుప్పుపట్టి లీకవుతున్నాయి. బిల్డింగుల గోడలు నాని దెబ్బతినడంతో పాటూ కొన్ని చోట్ల నెర్రెలు కనిపిస్తు న్నాయి. తుప్పుపట్టి, పగిలిపోయిన పైపుల నుంచి లీకయ్యే మురికినీటి నుంచి దుర్గంధం వెదజల్లుతోంది. రిమ్స్‌లో మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఎన్నో ప్రయాసల కోర్చి ఎంతో ఆశతో ఎక్కడెక్కడి నుంచో వైద్యం కోసం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారు వస్తుంటారు. అయితే వీరికి ఇక్కడ ఫస్ట్‌ఎయిడ్ తప్ప సరైన వైద్యం లభించడం లేదన్న విమర్శలు రోగుల బంధువుల్లో ఎక్కువ శాతం విని పిస్తున్నాయి. రోగాలు బాగవ్వాలంటే మంచి వాతావరణం ఎంతో అవసరం. రోగులుండే వార్డులలో, బిల్డింగులు అపరిశు భ్రంగా ఉండడంతో వైద్యం కోసం చేరిన రోగులకు కొత్త రోగాలు ప్రబలే అవకాశం ఉందని పలువురు విమర్శి స్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు, వైద్యశాఖాధి కారులు, జిల్లా ఉన్నతాధికారులు నిద్రవిడిచి రిమ్స్‌కు పట్టిన తుప్పును వది లించేందుకు చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.

అక్రమ మద్యం షాపులను ఎత్తివేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పట్టణ పరిధిలో కొర్రపాడురోడ్డు, రామేశ్వరంలలో అక్రమంగా వెలసిన మద్యం దుకాణాలను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి జమీలా, సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణలతో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అక్రమ మద్యం షాపులకు నిరసనగా మంగళవారం స్థానిక శివాలయం సెంటర్‌లో సిపిఐ, సిపిఎం, ఐద్వా, బిసి ప్రజాచైతన్య సమాఖ్య, మానవహక్కుల వేదిక, విప్లవరచయితల సంఘం, కాంగ్రెస్, రాయలసీమ స్టూడెంట్‌ఫోరం, ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జమీల మాట్లాడుతూ మద్యం అమ్మకాలతో పాలన సాగించాలనుకోవడం సిగ్గుచేటు అన్నారు. మహిళలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రభుత్వ విధానాలతో చిన్నపిల్లలపై చెడు ప్రభావం పడుతుందని తెలిపారు. సిపిఐ నాయకులు రామయ్య, సుబ్బరాయుడు మాట్లాడుతూ మద్యం షాపులు ఎత్తివేయాలని గత కొంతకాలంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం అప్రజాస్వామికం అన్నారు. జయశ్రీ మాట్లాడుతూ తమ ఇళ్ళ వద్ద మద్యం షాపులు, మంత్రుల ఇళ్ళ వద్ద పోలీసులు ఉండడం విచారకరం అన్నారు. ప్రజల అభీష్టం మేరకు పాలన చేయాల్సిన ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక విధానాలు అవలంభించడం అన్యాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ అక్రమ మద్యం షాపులు ఎత్తివేయకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. విద్యాలయాలు, ప్రార్థనాలయాల ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులు ఉండడం వల్ల సమాజం తిరోగమనం వైపు పయనిస్తుందని ఈ విషయాన్ని ఎక్సైజ్ అధికారులు గమనించకుండా ధనార్జనే ధ్యేయంగా విదులు నిర్వహించడం విచారకరం అన్నారు. ప్రజాచైతన్య సమాఖ్య అధ్యక్షుడు బొర్రా రామాంజినే యులు మాట్లాడుతూ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని వారు స్పందించడంలో జాప్యం జరిగేకొద్దీ ప్రజల్లో నిరసన సెగలు ఉధృతం అవుతాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కోడుమూరు మండలంలో తాగునీటి ఎద్దడి

ప్రజాశక్తి - కోడుమూరు

వర్షాలు కురువకపోవడం, ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో హంద్రీనది పూర్తిగా ఎండిపోయి ఎడారిగా మారింది. మండలంలోని ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. 15 రోజుల క్రితం కోడుమూరు పట్టణానికి తీవ్రమైన త్రాగునీటి సమస్య ఏర్పడంతో ప్రజలు వామపక్షాల సహకారంతో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో స్పందించిన అధికారులు ఎల్ఎల్‌సి నీటిని హంద్రీనదికి వదలడంతో తాత్కలికంగా తాగునీటి సమస్య పరిష్కారమైంది. హంద్రీనది తీర ప్రాంతాల్లో గోరంట్ల, అమడగుంట్ల, అనుగొండ గ్రామాల్లో సైతం తాగునీటి సమస్య తీవ్రంగా వుంది. మండలంలోని గోరంట్ల గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడడంతో ప్రజలు నీటికోసం అష్టకష్టాలు పడుతున్నారు. 5 వేలకు పైగా జనాభా వున్న గోరంట్ల గ్రామంలో హంద్రీ నదిలో 4 బోర్లు వుండగా ఒక్కటి మాత్రమే పనిచేస్తుంది. ప్రజలు గ్రామ పరిసరాలల్లో ఎక్కడా మంచినీరు లేకపోవడంతో వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్న పరిస్థితి ఉంది. కేవలం ఎస్సీ కాలనీలో ఒక్క బోరు మాత్రమే పని చేస్తుండడంతో ప్రజలు బిందెలతో ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై వెళ్లి తెచ్చుకుంటున్నారు. అధికారులు కనీసం ట్యాంకర్లతోనైనా గ్రామానికి నీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే జిడిపి నుంచి నీరు హంద్రీనదికి నీరు వదలితే తీర గ్రామ ప్రాంతాల ప్రజలకు తాత్కాలికంగా కొంత ఉపశమనం కలుగుతుంది. గత మూడు నెలల నుంచి చుక్క వర్షం లేకపోవడంతో మండలంలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చింది.

లక్షల్లో ప్రజాధనం దుర్వినియోగం..

మందుబాబులకు నిలయంగా ఆర్‌టిసి బస్టాండ్

ప్రజాశక్తి - వెల్దుర్తి రూరల్

వెల్దుర్తి పట్టణంలో కొత్తబస్టాండ్ నిర్మాణం జరిగి దాదాపు 23 సంవత్సరాలు అవుతోంది. కానీ కొత్తబస్టాండ్‌ను అభివృద్ధి చేయడంలో ఆర్టిసి అధికారులు పూర్తిగా విఫలం చెందారు. పట్టణంలో విలువ గల ప్రదేశంలో బస్టాండ్ ప్రాంగణం ఉన్నప్పటికీ ఎలాంటి సౌకర్యాలకు నోచుకోవడం లేదు. గతంలో ఆర్‌టిసి బస్టాండ్ అభివృద్ధి చెందితే చిన్న వ్యాపారులకు జీవనోపాధి దొరుకుతుందనే ఆశ కలగానే మిగిలిపోయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు 1994లో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్‌టిసి బస్టాండ్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్‌టిసి బస్టాండ్‌లో సంబంధింత అధికారులు దాదాపు మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు మాత్రమే విధులు నిర్వహించారు. నాడు వెల్దుర్తి నుండి కోడుమూరుకు, వెల్దుర్తి నుండి గోవర్ధనగిరి, ఎల్.బండ గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించేవారు. అలాగే వెల్దుర్తి నుండి రామకృష్ణాపురం, పిక్కిలివానిపల్లె గ్రామాలకు సైతం బస్సు సౌకర్యాలు నిరంతరం తిరుగుతుండేవని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రస్తుతం తిరగడం లేదని చెబుతున్నారు. గతంలో ఆర్‌టిసి బస్టాండ్‌ను సంబంధింత అధికారులు సజావుగా కొనసాగిస్తూ అభివృద్ధి చేసి ఉంటే నేడు మందుబాబులకు అడ్డాగా మారి ఉండేది కాదు. నేడు సాయంత్రం అయితే చాలు మందుబాబులు వారి విన్యాసాలను కొనసాగిస్తున్నారు. రోడ్డు వెంట పోయే పాదచారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో గ్రామ పంచాయతీ అధికారులు విద్యుత్ దీపాలను వెలిగించకపోవడంతో మందుబాబులకు నిలయంగా మారింది. బస్టాండ్ పక్కనే నివాస గృహాలు ఉన్నాయి. బస్టాండ్ ఆవరణం చెత్తాచెదారంతో నిండిపోవడంతో విషసర్పాలు గృహాల్లోకి చొరబడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. బస్టాండ్ పక్కనే రైల్వే ట్రాక్ ఉంది.గతంలో మందుబాబులు ట్రాక్‌ను దాటేందుకు వెళ్లి ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

ముఖ్యమంత్రి హామీ నెరవేరేనా...?

ప్రజాశక్తి- బ్రహ్మసముద్రం

ప్రస్తుతం కరువు నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీడిపల్లి కృష్ణా జలాలను బిటిపికి చేర్చేందుకు కృషి చేస్తున్నారని అప్పట్లో నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. తాను బిటిపికి నీరిచ్చేందుకు చెరువుల పరిశీలనలో ఉన్నామని స్థానిక ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి, గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు గతంలో పడమటికోడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చెప్పారు. ప్రస్తుతం బిటిపి జలాశయానికి రూ.1,326 కోట్ల మేర ప్రభుత్వం నిధులను వెచ్చించిందని, అందులో భాగంగానే బిటిపికి నీరు చేరేందుకు ఒక కమిటీని నియమించిందని తెలిపారు. ఆ కమిటీ సిఫార్సు మేరకే ప్రాథమిక నిధుల నుంచి రూ.156 కోట్ల మేర కమిటీ తగ్గించి, రూ.1,170 కోట్లు మాత్రమే ప్రస్తుతం బిటిపికి వెచ్చించింది. ఇదే కోణంలో బిటిపికి నీరు వచ్చేనా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు. బిటిపి కుడి కాలువ కింద భైరవానితిప్ప, పోలేపల్లి, గుండిగానిపల్లి, వేపులపర్తి, గోవిందయ్యదొడ్డి, చెలిమేపల్లి, అజ్జయ్యదొడ్డి, బుడిమేపల్లి, కన్నేపల్లి, కన్నేపల్లిపైదొడ్డి తదితర గ్రామాల గుండా 12 కిలోమీటర్ల మేర ఉన్న ఆయకట్టు రైతులకు నీరు అందిస్తామని పాలకులు హామీఇచ్చారు.

మౌలిక సమస్యలు పరిష్కరించకుంటే స్వాతంత్ర్యానికి విలువ లేదు

మాణిక్ సర్కార్



త్రిపురలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తున్న మాణిక్ సర్కార్

అగర్తల : పేదరికం, అవిద్య, నిరుద్యోగం.. వంటి మౌలిక సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించకుంటే స్వాతంత్ర్య సమపార్జన లక్ష్యాలు విఫలమైనట్లేనని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పూర్తయినా పేదరికం, నిరక్ష్యరాస్యత, అణిచివేత, సంపద పంపిణీలో అసమానతలు.. వంటి సమస్యలు ఎదుర్కొంటున్నా మని, దీంతో యువత తీవ్ర నిస్పృహ ఎదుర్కొంటున్నా రని మాణిక్ సర్కార్ పేర్కొన్నారు. ఇక్కడ అస్సాం రైఫిల్స్ గ్రౌండ్‌లోని జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ప్రసంగించారు. 'దేశంలో 90 శాతం సంపద కేవలం ఒక్క శాతం మంది వద్దే పోగుబడి వుందని, మిగిలిన సంపద కూడా 7 శాతం మంది వద్దే వుంది. ఇలాంటి పరి స్థితిలో ఎలాంటి మార్పు లేకపోతే సామాన్యుడికి స్వాతంత్ర్య ఫలం ఎలా సిద్ధిస్తుంది' అని మాణిక్ సర్కార్ ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలతో రోజులు గడుస్తున్నకొద్దీ దేశంలో ధనిక, పేదల మధ్య అంతరం పెరుగుతోందని విమర్శించారు. ధనవంతులను రక్షించే విధంగానే కేంద్ర ప్రభుత్వ విధానాలు వుంటున్నాయని అన్నారు. 'దేశంలో ఒక శాతం మందికి అనుకూలంగానే కేంద్రం విధానాలు వుంటున్నాయి. కేంద్ర విధానాలను ప్రభావితం చేసే అవకాశం రాష్ట్రాలకు వుండదని' మాణిక్ సర్కార్ తెలిపారు. నిరుద్యోగ సమస్య కూడా దేశానికి ప్రమాదకరంగా మారిందని అన్నారు. దేశంలో మొత్తం జనాభాలో 55 శాతం మంది 20 నుంచి 24 మధ్య వున్న యువతీయువకులేనని అన్నారు. చిన్న రాష్ట్రాలుగా విభజన అనే డిమాండ్లపై కూడా మాణిక్ సర్కార్ ఆందోళన వెలిబుచ్చారు. ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌లతో శాంతికి విఘాతం కలిగించడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వాటిని విఫలం చేయడానికి మనం కృషి చేయాలన్నారు. చిన్న రాష్ట్రాల పట్ల ప్రజలు అనుకూలంగా లేరని అనేక సార్లు నిరూపించబడిందని, అయినా అలాంటి అభివృద్ధి నిరోధక ప్రయత్నాలు జరుగుతున్నాయని సర్కార్ విమర్శించారు.

మత సంకుచితత్వం ప్రమాదకరం

స్వాతంత్ర్య వేడుకల్లో కేరళ ముఖ్యమంత్రి విజయన్



తిరువనంతపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌరవ వందనం స్వీకరిస్తున్న పినరయి విజయన్

తిరువనంతపురం : జాతీయతను విషతుల్యం చేయడాన్ని ఓడించాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. భిన్నత్వం, లౌకికవాదం, ప్రజాస్వామిక విలువలతో మన దేశ జాతీయత నిర్మితమైనదని ఆయన అన్నారు. జాతీయత అంటే సంకుచితమైన మత జాతీయత, విద్వేషం కాదని ఆయన అన్నారు. అటువంటి జాతీయత దేశానికి ప్రమాదకరమని ఆయన స్పష్టం చేశారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. జాతీయవాదం అంటే ఇతర మతస్తులు, ఇతర భాషలవారు, ఇతర జాతీయులను ద్వేషించడం కాదని విజయన్ స్పష్టం చేశారు. యూపీలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చిన్నారులు మృతి చెందిన ఘట నను గుర్తు చేస్తూ ఆయన ఉద్వేగానికి లోనయ్యారు. ఆక్సిజన్ లేక చిన్నారులు మృతి చెందిన సమయంలో స్వాతంత్ర్య వేడుకలను ఎవరైనా సంతోషంగా జరుపుకోగలరా..? అని ఆయన ప్రశ్నించారు. చిన్నారుల మృతి పూడ్చలేని నష్టమని ఆయన అన్నారు. వారి కుటుంబ సభ్యులకు విజయన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కులం, మతం, ప్రాంతం, భాషలకు అతీతంగా ప్రజలు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. జాతీయతలోకి మత సంబంధమైన అంశాలను చొప్పిస్తే పౌరుల మధ్య ఐక్యత ప్రమాదంలో పడుతుందని, దేశ సమగ్రత దెబ్బతింటుందని ఆయన అన్నారు. మైనారిటీలలో భయాందోళనలు నెలకొన్నాయంటూ మాజీ ఉపరాష్ట్రపతి హమీద్‌అన్సారీ తన మనసు లోని మాటలను బయటకు చెప్పారని విజయన్ అన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్నవారు కూడా ఆయనపై విమర్శలు చేయడం తగదని విజయన్ అన్నారు. కేరళలో ఆరోగ్య, వ్యవసాయ, మౌలిక రంగాల అభివృద్ధిని విజయన్ వివరించారు.

నిబంధనలకు పాతరేసిన మోహన్ భగవత్

ఎయిడెడ్ స్కూల్‌లో జెండా ఎగురవేసిన వైనం..



తిరువనంతపురం: ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లలో రాజకీయ, ఇతర సంఘాల నేతలు జాతీయ జెండా ఎగురవేయరాదని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. కానీ, ఇవేం పట్టనట్టు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ వ్యవహరించి జెండాను ఎగురవేశారు. కలెక్టర్ ఆదేశాలను కూడా ఆయన ఖాతరు చేయకపోవడం గమనార్హం. కేరళలోని పాలక్కడ్ జిల్లా కర్నాకియామ్మాన్ ఎయిడెడ్ పాఠశాలలో భగవత్ మంగళవారం ఉదయం 9 గంటలకు ఎగురవేసేందుకు షెడ్యూల్ ఖరారైంది. కాగా.. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెకర్ మేరి కుట్టీ సోమవారం స్కూల్ యాజమాన్యానికి లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేశారు. ఎయిడెడ్ పాఠశాలలో రాజకీయ, అనుబంధ సంఘాల నేతలు జెండా ఎగురవేయడానికి వీల్లేదని తెలిపారు. స్కూల్‌లో పని చేస్తున్న వారెవరైనా లేదంటే ఎన్నికల ప్రక్రియ ద్వారా గెలుపొందిన ప్రజాప్రతినిధులు దీనికి అర్హులని పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్కూల్ యాజమాన్యం.. భగవత్ దృష్టికి తీసుకొచ్చారు. కానీ, కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని ఆయన షెడ్యూల్ ప్రకారమే జెండా ఎగురవేశారు. పైగా.. జెండా కోడ్ ప్రకారం.. త్రివర్ణ పతాకాన్ని ఎవరైనా ఎగురవేయవచ్చని ఆర్ఎస్ఎస్ నేతలు చెబుతుండడం గమనార్హం.

అనర్హత వేటుపై నవాజ్ షరీఫ్ రివ్యూ పిటిషన్

కరాచీ : తనపై అనర్హత వేటు విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయాన్ని ఆయన న్యాయవాది ధృవీకరించారు. అక్రమ ఆస్తుల కేసుకు సంబంధించి షరీఫ్‌పై గత నెల 28న పాక్ సుప్రీంకోర్టు అనర్హత వేటు వేసింది. దీంతో పాక్ ప్రధానిగా షాహిద్ ఖకన్ అబ్బాసీ తాత్కాలికంగా నియమితులయ్యారు. పాక్ జాతీయ అకౌంటబులిటీ బ్యూరో, అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన కేసులో అక్రమ ఆస్తుల కేసులో నవాజ్ షరీఫ్‌తో పాటు ఆయన సంతానం హస్సన్, హుస్సైన్, మర్యం నవాజ్ కూడా దోషులుగా వున్నారు. ఈ నెల 12 నుంచి పంజాబ్ రాష్ట్రంలోని వివిధ నగరాల్లో షరీఫ్ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీల్లో సుప్రీంకోర్టు తీర్పుతో పాటు, ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తకాకుండానే తనను ప్రధాని నుంచి తప్పించడంపై నవాజ్ ప్రశ్నిస్తున్నారు.

ఛండీగఢ్‌లో మరో యువతికి వేధింపులు

ఛండీగఢ్ : హర్యానా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ బరాలా కుమారుడు వికాస్ బరాలా ఓ ఐఏఎస్ అధికారి కుమార్తెను ఉద్దేశ్యపూర్వకంగా వెంబడించిన ఘటన మరవక ముందే ఇదే తరహాలో మరో ఘటన చోటుచేసుకుంది. కారులో ముగ్గురు యువకులు తనను వెంబడించినట్లు ఛండీగఢ్ పోలీసులకు ఓ యువతి మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి మార్కెట్ నుంచి ద్విచక్ర వాహనంలో ఇంటికి తిరిగివెళ్తున్న సమయంలో కారులో వచ్చిన ముగ్గురు యువకులు తనను వెంబడించారనీ, సెక్టార్ 36 ప్రాంతం నుంచి సెక్టార్ 40 ప్రాంతం వరకు తనను లక్ష్యం చేసుకుని వేధించారని ఆ యువతి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మార్కెట్‌కు వెళ్లి పండ్లు కొనుక్కొని ఇంటికి తిరిగి వెళ్తున్న సదరు యువతిని ముగ్గురు యువకులు వెంబడించారని ఛండీగఢ్ డిఎస్పీ దీపక్ యాదవ్ తెలిపారు. హిస్సార్‌కు చెందిన బాధిత యువతి ఛండీగఢ్‌లో పేయింగ్ గెస్ట్‌గా ఉంటున్నారనీ, నిందితుల కారు నెంబరును కూడా బాధిత తమకు రాసి ఇచ్చిందని యాదవ్ చెప్పారు. నిందితులపై భారత శిక్షా స్మృతిలోని సెక్షన్ 341 (ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకోవడం), సెక్షన్ 354డి (వెంబడించడం), సెక్షన్ 34 (పలువురు వ్యక్తులు ఉమ్మడి నేరపూరిత చర్యలకు పాల్పడటం) కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ వివరించారు. త్వరలోనే నేరస్తులను పట్టుకుంటామని ఆయన చెప్పారు. ఈ నెల 5న 29 ఏళ్ల డిజె, సీనియర్ ఐఏఎస్ కూతురును ఛండీగఢ్‌లో హర్యానా బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కుమారుడు, అతని స్నేహితునితో కలిసి వెంబడించిన సంగతి తెలిసిందే.



బీహార్ వరదల్లో 56కు చేరిన మృతుల సంఖ్య

పాట్నా : బీహార్‌లో వరద సంబంధిత ఘటనల్లో మృతి చెందిన వారి సంఖ్య 56కు పెరిగినట్లు ఆ రాష్ట్ర విపత్తు నివారణ విభాగం మంగళవారం వెల్లడించింది. చాలా ప్రాంతాల్లో వరద ఉధృతి ఇంకా తగ్గుముఖం పట్టడంలేదని తెలిపింది. వరద ప్రాంతాల జిల్లాల్లో పరిస్థితి చాలా దయనీయంగా ఉందని స్థానిక టివి ఛానెళ్ల కథనాలు ప్రసారం చేశాయి. ఇప్పటి వరకు తమను కాపాడేందుకు ఒక్క అధికారి కూడా రావడంలేదని ఆయా కథనాల్లో బాధితులు విమర్శించారు.

విలవిల్లాడుతున్న నేపాల్

నేపాల్‌లో ఉధృతి తగ్గుముఖం పట్టకపోవడంతో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. వర్ష ప్రభావిత ఘటనల వల్ల మరణించినవారి సంఖ్య 91కి పెరిగింది. మరో 38 మంది ఆచూకీ ఇంకా తెలియరావడం లేదు. వర్షాల కారణంగా నీటిలో దాదాపు 60 లక్షల మంది ప్రజలు చిక్కుకున్నారు. రోజువారీ కార్యక్రమాలు పూర్తిగా స్థంభించిపోయాయి. 2,847 ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు నేపాల్ హోంమంత్రిత్వ శాఖ ప్రకటించింది.

10 రోజుల్లో డెంగ్యూ, చికున్‌గున్యా నివారణ

కేజ్రీవాల్



న్యూఢిల్లీ : వచ్చే పదిరోజుల్లో డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాధులను నివారిస్తామని, వ్యాపించకుండా చర్యలు తీసుకుంటామని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. చత్రసాల్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ వ్యాధులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొంటోందని అన్నారు. అలాగే సరి-బేసి కారు నిబంధనల పథకానికి సహకరించాలని ప్రజలను కేజ్రీవాల్ కోరారు. ఢిల్లీ నగరంలో వ్యాధులు విజృంభిస్తున్నాయి. 500కు పైగా డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 12 నాటికి మలేరియాతో 385 మంది, చికున్‌గున్యాతో 283 మంది బాధపడుతున్నారు.



కొల్‌కతాలోని పార్క్ సర్కస్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి

లౌకికతత్వం కోసం పోరాటానికి పునరంకితం

బెంగాల్‌లో సిపిఎం కార్యకర్తల ప్రతీన

కోల్‌కతా : దేశంలో లౌకికతత్వాన్ని కాపాడుకునేందుకు, సార్వభౌమత్వ, సామ్యవాద సిద్ధాంతాల కోసం పోరాటం చేస్తామని పశ్చిమ బెంగాల్‌లోని సిపిఎం కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శనలు, సభలు జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతీన బూనడం అక్కడి వామపక్ష కార్యకర్తల సంప్రదాయం. పలు పట్టణాల్లో మానవహారాలు ఏర్పాటు చేశారు. కొల్‌కతాలోని పార్క్ సర్కస్ సర్కిళ్ వద్ద నిర్వహించిన మానవహారంలోనూ, అనంతరం జరిగిన బహిరంగ సభలోనూ సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పాల్గొన్నారు.

ఇతర భాషలను రుద్దడం రాజ్యాంగ విరుద్ధం



బెంగళూరు : ప్రతీ రాష్ట్రానికి అధికార భాష వుంటుందని, ఇతర భాషలను బలవంతంగా రుద్దడం రాజ్యాంగ విరుద్ధమని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. నమ్మ మెట్రో సైన్ బోర్డులపై హిందీని ఉపయోగించడంపై నిరసనలు జరుగుతున్న నేపథ్యంలో సిద్ధారామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు మెట్రో రైల్వే స్టేషన్లలో హిందీ భాష లేకుండా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్రానికి సిద్ధ రామయ్య లేఖ రాసారు. అలాగే రాష్ట్రంలోని షెడ్యూల్డ్, గ్రామీణ బాంకుల్లో పనిచేసే కర్నాటకేతర సిబ్బంది ఆరు నెలల్లో కన్నడం నేర్చుకోవాలని కన్నడ అభివృద్ధి సమాఖ్య కోరింది. 'ప్రతీ రాష్ట్రానికి ఒక అధికారిక భాష వుంటుంది. ఇతర భాషలను రుద్దడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది' అని ఇక్కడ జరిగిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సిద్ధ రామయ్య అన్నారు. అలాగే దేశంలో హెచ్చుమీరుతున్న మతతత్వం, కులతత్వంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రమాదకర విషయమని ఆయన పేర్కొన్నారు.

పది దాటితే 'పార్టీలు' బంద్

అర్ధరాత్రి మ్యూజిక్ పార్టీల నిషేధించిన గోవా ప్రభుత్వం

డ్రగ్స్ అమ్మకాలు అరికట్టేందుకేనని వెల్లడి


పనాజీ: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన గోవాలో రాత్రి పది దాటిన తరువాత బహిరంగ 'మ్యూజిక్ పార్టీ'లను పారికర్ ప్రభుత్వం నిషేధించింది. ఆ పార్టీల్లో డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర గోవా ఎస్పి చందన్ చౌదరి వెల్లడించారు. డ్రగ్స్ అంశంపై సిఎం పారికర్‌తో పాటు డిజిపి, డిఐజి, ఎస్పిలతో చర్చించిన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చందన్ చెప్పారు. ఇటీవల డ్రగ్స్ సేవించిన వ్యక్తులు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో అపస్మారక స్థితిలో పడిపోయిన ఘటనలు వెలుగుచూశాయి. ఈ ఘటనలపై వైద్యుల నుంచి ఎటువంటి వివరణ లేనప్పటికీ మాదకద్రవ్యాల కోణాన్ని తోసిపుచ్చలేమని చందన్ పేర్కొన్నారు. పార్టీలు చేసుకోవడానికి వేర్వేరు రాష్ట్రాల నుంచి ఇక్కడకు వస్తున్న యువత వివిధ మాదకద్రవ్యాలను తమతో పాటు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు. ముఖ్యంగా తమిళనాడు, కేరళ నుంచి వచ్చే యువత ఎక్కువగా డ్రగ్స్ తీసుకొస్తున్నారని, అయితే వారి గురించి సమాచారం అందిన వెంటనే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని చౌదరి తెలిపారు. వారు వెల్లడించిన వివరాల మేరకు డ్రగ్స్ ఎక్కడ నుంచి వస్తున్నాయన్నదానిపై విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

సరిహద్దులో వెల్లివిరిసిన సౌహార్థం పాక్ రేంజర్లకు మిఠాయిలు



న్యూఢిల్లీ : భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో స్నేహ పరిమళాలు వెల్లివిరిసాయి. మంగళవారం దేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అత్తారి-వాఘా సరిహద్దు వద్ద భారత బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) సిబ్బంది పాకిస్తాన్ రేంజర్లకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంలో ఇరు దేశాల సైనికులు పరస్పరం హత్తుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా, సోమవారం పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత సైనికులకు పాక్ దళాలు స్వీట్లు పంచాయి. సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాల సైనికులు సౌహార్ధంగా వ్యవహరించడం గమనార్హం.


అవినీతిని నిర్మూలించనంత వరకూ మన బానిసలమే : కమల్ హాసన్



చెన్నై : దేశంలో అవినీతిని నిర్మూలించనంత వరకూ భారతీయులు నిజమైన స్వేచ్ఛ లభించనట్లేనని, బానిసత్వంలో వున్నట్లేనని ప్రముఖ నటుడు కమల్‌హాసన్ వ్యాఖ్యానించారు. 'అవినీతి నుంచి స్వేచ్ఛ లభించనంత వరకూ మన బానిసలమే.. నూతన స్వాతంత్ర్య ఉద్యమం కోసం ధైర్యంగా ముందుకు రావాలి. వస్తే మనం విజయం సాధిస్తాం' అని ట్విటర్‌లో కమల్‌హాసన్ వ్యాఖ్యానించారు. అలాగే మరొక ట్వీట్‌లో 'నా లక్ష్యం ఉత్తమ తమిళనాడు. దీనికి డిఎంకె, అన్నాడిఎంకె సహకరించాలి. అవి విఫలమైతే, ఇతరులను వెతుక్కుంటాం' అని తెలిపారు. అలాగే తమిళనాడు ముఖ్యమంత్రి రాజీనామా గురించి ప్రశ్నిస్తున్నారని కానీ, రాష్ట్రంలో అవినీతి, అనారోగ్యాల గురించి ఎందుకు అడగరు అని కమల్ హాసన్ ప్రశ్నించారు.

మతోన్మాదుల అసహనం

ఆర్థికవేత్త జాన్ డ్రీజీ ప్రసంగాన్ని అడ్డుకున్న బిజెపి నేతలు



రాంచి : ప్రముఖ ఆర్థికవేత్త జాన్ డ్రీజీ ప్రసంగానికి బిజెపి నేతలు అడ్డు తగిలారు. మాట్లా డడం పూర్తి కాకుండానే వేదిక మీది నుంచి దిగిపోయేలా ఒత్తిడి చేశారు. ఈ ఘటన జార్ఖండ్‌లోని రాంచిలో ఆదివారం చోటు చేసుకున్నది. రాంచిలో ఓ హిందీ దినపత్రిక ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డ్రీజీ హాజరయ్యారు. ఈ క్రమంలో సమావేశానుద్దేశించి ఆయన మాట్లాడుతున్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను మహాత్మగాంధీకి ఆపాదిస్తూ ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు. స్వయాన రాష్ట్ర ప్రభుత్వమే కులాల మధ్య వైరాన్ని సృష్టించినప్పుడు మతతత్వం మరింత ప్రమాదకరంగా మారుతుందన్నారు. (క్రిస్టయన్లనే లక్ష్యంగా చేసుకొని ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన వివాదాస్పదమైంది. గిరిజనుల మతమార్పిడికి క్రిస్టియన్ మిషనరీలు ప్రయత్నిస్తున్నాయని గాంధీజీ అన్నట్టుగా అడ్వర్‌టైజ్‌మెంట్‌లో పేర్కొన్నది). రాష్ట్రంలో నేరాలు, మత ఘర్షణలు పెరుగుతుండడంపై కూడా డ్రీజీ ఆందోళన వ్యక్తం చేశారు. డ్రీజీ అలా మాట్లాడటాన్ని సహించలేని కేంద్రమంత్రి రాధామోహన్ సింగ్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రణ్‌దీర్ సింగ్, పట్టణాభివృద్ధి శాఖమంత్రి సీపీ సింఘేర్, మరి కొందరు తమ సీట్లల్లో నుంచి లేచి ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రీజీ.. స్టేజీ మీది నుంచి దిగిపోవాలని పట్టుబట్టడంతో ఆయన ప్రసంగాన్ని మధ్యలోనే ముగించారు.



డ్రీజీపై బిజెపి నేతల దౌర్జన్యాన్ని నిరసిస్తూ రాజ్ భవన్ ఎదుట ఆందోళన చేపట్టిన సామాజిక కార్యకర్తలు

రాజ్‌భవన్ ఎదుట సామాజిక కార్యకర్తల ఆందోళన

డ్రీజీ పట్ల బిజెపి నేతలు, మంత్రులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ జార్ఖండ్ రాజ్‌భవన్ ఎదుట సామాజిక కార్య కర్తలు సోమవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. డ్రీజీని అవమా నించిన వారందరూ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నవీన్ పట్నాయక్‌కు అస్వస్థత

భువనేశ్వర్ : మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఒడిషా ముఖ్యమంత్రి అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. అయితే ఆయన వెంటనే కోలుకున్నారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ మార్గ్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి తన ప్రసంగం చివరిలో అస్వస్థతకు గురయ్యారు. అయితే తరువాత వేదిక వద్దకు చేరుకుని, వందన స్వీకార కార్య క్రమంలో పాల్గొన్నారు. తరువాత అయనను ఆసుపత్రికి తరలించారు. అయన ఆరోగ్య పరిస్థితి సంతృప్తి కరంగానే వుందని అధికారులు తెలిపారు.

శౌర్య అవార్డు గ్రహీతల గౌరవార్థం...

వెబ్‌సైట్ ప్రారంభించిన మోడీ

న్యూఢిల్లీ: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం జరిగిన యుద్ధాలు, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో ధైర్య సాహసాలు ప్రదర్శించి శౌర్య బహుమతి పొందినవారి గౌరవార్థం ప్రధాని మోడీ ఆదివారం ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రారంభించిన ఈ వెబ్‌సైట్‌లో శౌర్య బహుమతి పొందినవారి జీవిత గాథలు, విశేషాలను పొందుపరిచినట్లు మోడీ ట్వీట్ చేశారు. http://gallantryawards.gov.in అని బ్రౌజర్‌లో కొడితే వెబ్‌సైట్ ప్రారంభమౌతుంది. తెలిసిన సమాచారాన్ని ఇచ్చి వెబ్‌సైట్‌ను మెరుగుపరిచే అవకాశాన్ని దేశ ప్రజలకు కల్పించినట్లు మోడీ పేర్కొన్నారు. శౌర్య అవార్డు గ్రహీతలకు సంబంధించిన సమాచారం, వారి పూర్తి వివరాలు, ఫొటోలు వంటి వాటిని ఫీడ్‌బ్యాక్ లింక్ ద్వారా వెబ్‌సైట్ నిర్వాహకులకు పంపించాలంటూ ప్రజల్ని ఆయన ఆహ్వానించారు.


స్వాతంత్ర్య దినోత్సవాన స్వేచ్ఛకు సంకెళ్లు

(మొదటి పేజీ తరువాయి)

భగవత్ చేసిన ప్రసంగాన్ని దూరదర్శన్ ప్రసారం చేయడం విశేషం. మాణిక్ సర్కార్ ప్రసంగాన్ని ప్రసారం చేయకుండా నిలిపివేయడాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర ప్రజలకు తన సందేశాన్ని వినిపించాలనుకున్న ముఖ్యమంత్రి హక్కుపై జరిగిన దాడిగా దీన్ని అభివర్ణించింది. ఎమర్జెన్సీ రోజులను మోడీ ప్రభుత్వం గుర్తుకు తెస్తోందని తన ప్రకటనలో విమర్శించింది. మాణిక్ సర్కార్ ప్రసంగాన్ని దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలు తొలుత రికార్డు చేశాయని, అయితే యదాతథంగా ఆ వీడియోను ప్రసారం చేసేందుకు అభ్యంతరం తెలిపాయని పొలిట్‌బ్యూరో వివరించింది. అంతేగాక కొన్ని మార్పులు కూడా సూచించినట్లుగా తెలిపింది. ప్రజల చేత ఎన్నికైన వ్యక్తి ప్రసంగానికి సెన్సార్‌షిప్ విధించడాన్ని ఖండించింది. ప్రసారభారతి, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోల స్వయంప్రతిపత్తికి మోడీ ప్రభుత్వం గండికొడుతోందని చెప్పింది. ప్రసారభారతిని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖగా పరిగణించొద్దని మోడీ ప్రభుత్వానికి సూచించింది. మాణిక్ సర్కార్ ప్రసంగం ప్రసారం నిలిపివేతకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. మరోవైపు మాణిక్ సర్కార్ కూడా ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగంలో మోడీ పేర్కొన్న సమాఖ్య వ్యవస్థ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. రానున్న ఆరేడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలున్న నేపథ్యంలో రాష్ట్రంలో కొన్ని సీట్లు అయినా సాధించేందుకు బిజెపి పన్నుతున్న కుయుక్తుల్లో ఇది భాగమని పలువురు నేతలు విమర్శించారు. గతంలో ప్రజా తిరస్కారానికి గురైన బిజెపి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఘోరంగా ఓడిపోతుందని వ్యాఖ్యానించారు.

ఆంక్షలు ప్రకటిస్తే 'అణు' ఒప్పందం విరమిస్తాం

అమెరికాకు ఇరాన్ స్పష్టీకరణ



దుబాయ్ : అమెరికా కొత్తగా మరిన్ని ఆంక్షలు విధిస్తే గంటల వ్యవధిలో అణు ఒప్పందం నుండి తాము బయటకు వస్తామని ఇరాన్ హెచ్చరించింది. మళ్ళీ ఆంక్షలు విధించే ఆలోచనను అమెరికా చేసినట్లైతే ప్రపంచ దేశాలతో కుదిరిన అణు ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేస్తామని ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహని మంగళవారం తెలిపారు. ఒప్పందం నుండి బయటకు రావాలనుకుంటే వారాలు, నెలలు కాదు, కేవలం గంటల వ్యవధిలోనే జరుగుతుందని పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడుతూ రౌహని అన్నారు. ఆంక్షలు ఎత్తివేస్తే ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలుపుచేయడానికి అంగీకరిస్తూ 2015లో ఒప్పందం కుదిరిందని, కానీ ఇప్పుడు దాన్ని ఉల్లంఘిస్తూ అమెరికా కొత్త ఆంక్షలను విధించిందని ఇరాన్ విమర్శిస్తోంది. బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాన్ని అభివృద్ధి పరుస్తున్నారని పేర్కొంటూ జులై నెల చివరిలో అమెరికా ఆర్థిక శాఖ ఆరు ఇరాన్ సంస్థలపై ఆంక్షలు విధించి ంది. ఆగస్టు ప్రారంభంలో ఇరాన్, రష్యా, ఉత్తర కొరియాలపై కొత్త ఆంక్షలు విధించే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని ఉల్లంఘిస్తూ తాము క్షిపణి కార్యక్రమాన్ని మరింతగా అభివృద్ధి చేశామనడాన్ని ఇరాన్ తిరస్కరిస్తోంది. తాము ఏ తీర్మానాలను ఉల్లంఘించలేదని స్పష్టం చేసింది. అణ్వాయుధాలను మోసుకెళ్లగలిగేలా తమ క్షిపణులు రూపొందించబడలేదని తెలిపింది. ట్రంప్ హయాంలో అమెరికా, అంతర్జాతీయ ఒప్పందాలను ఉల్లంఘించడాన్నియావత్ ప్రపంచం గమనిస్తోందని విమర్శించింది. పైగా అణు ఒప్పందాన్ని దెబ్బతీస్తూ పారిస్, క్యూబా ఒప్పందాలపై ఇచ్చిన హామీలను అమెరికా విస్మరిస్తోందని ఇరాన్ పేర్కొంది.

సమాజంలో వర్ణ వివక్షకు తావుండరాదు : ఐరాస

ఐక్యరాజ్య సమితి : చార్లెట్స్‌విల్లెలో పౌరులను లక్ష్యంగా చేసుకుని జరిగిన హింసాకాండను ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ తీవ్రంగా ఖండించారు. సమాజంలో ఇటువంటి వర్ణ వివక్షకు తావుండరాదని స్పష్టం చేశారు. "మూఢ విశ్వాసాలు, మత దురభిమానాలకు, అన్ని రకాలైన వర్ణ వివక్షలకు మనం వ్యతిరేకంగా వుండాలి. మన సమాజాల్లో ఇటువంటి ఆలోచనలకు, చర్యలకు అస్సలు తావివ్వకూడదు." అని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డిప్యూటీ ప్రతినిధి ఫర్హాన్ హక్ ఇక్కడ విలేకర్లతో అన్నారు. ప్రజలు ప్రభావితులయ్యే అన్ని రకాల హింసాకాండను ఐక్యరాజ్య సమితి ఖండిస్తుందని చెప్పారు.

ఘర్షణ నివారించండి

- అమెరికాను కోరిన ఉత్తర కొరియా
- ఆలోచించుకుని అడుగేయాలని ట్రంప్‌కు సూచన



ప్యాంగాంగ్ : 'సరైన అవకాశాన్ని' ఎంచుకుని సైనిక ఘర్షణలను నివారించాల్సిందిగా ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ అమెరికాను కోరారు.. కెపిఎకి చెందిన వ్యూహాత్మక బలగాల కమాండ్ ఏరియాను కిమ్ సందర్శించారు.. కొరియా ద్వీపకల్పంలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు, పరిస్థితిని మరింత ప్రమాదపుటంచులకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న అమెరికాకు ఒక అవకాశం ఇవ్వాలని భావిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో అమెరికాకు సలహా ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాదకరమైన సైనిక ఘర్షణలను నివారించాలంటే అమెరికా సరైన అవకాశాన్ని ఎంచుకోవాల్సి వుంటుందని, ఆ మేరకు కార్యరూపంలో చూపించాల్సి వుంటుందని కిమ్ పేర్కొన్నారు. తమను కవ్వించేలా ఉత్తర కొరియా చుట్టూ భారీ ఎత్తున అణ్వాయుధ, వ్యూహాత్మక ఆయుధాలను అమెరికా మోహరించిందని కిమ్ పేర్కొన్నారు. ఏకపక్షంగా చేపట్టే కవ్వింపు చర్యలను అమెరికా వెంటనే నిలిపివేయాలని కోరారు..

క్షిపణి దాడి జరిగితే ఇక యుద్ధమే

హెచ్చరించిన అమెరికా

అమెరికాకు వ్యతిరేకంగా జరిగే ఏ దాడైనా వెంటనే అది యుద్ధంగా పరిణ మిస్తుందని పెంటగాన్ హెచ్చరించింది. అమెరికా భూభాగం పైకి ఉత్తరకొరియా క్షిపణిని ప్రయోగించిందంటే 'యుద్ధం ప్రకటించినట్లుగానే" పరిగణిస్తామని రక్షణ మంత్రి జేమ్స్ మాటిస్ స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితులేను గమనిస్తే తక్షణమే ముప్పు పొంచి వున్నట్లు కనిపించడం లేదని ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అన్నారు. తదుపరి ఏం చేయాలనేది నిర్ణయించుకోవాల్సింది రాజకీయ నేతలేనని ఆయన వ్యాఖ్యానిం చారు. యుద్ధం ప్రారంభించాలా వద్దా అనేది నిర్ణయించాల్సింది అధ్యక్షుడు ట్రంప్, పార్లమెంటేనని అన్నారు. అయితే దాడి నుండి దేశాన్ని కాపాడేందుకు తాము సిద్ధంగా వున్నామని చెప్పారు. ఒకవేళ క్షిపణిని ప్రయోగిస్తే అమెరికా సైన్యం దాని మార్గాన్ని 'క్షణాల్లో కనిపెట్టగలదని ' మాటిస్ చెప్పారు.

థాడ్ తొలగించాల్సిందే!

సియోల్‌లో భారీ ప్రదర్శన



సియోల్ : తమ దేశంలో అమెరికా మోహరించిన థాడ్ క్షిపణి రక్షణ వ్యవస్థను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సెంట్రల్ సియోల్‌లో మంగళవారం ప్రదర్శన జరిగింది. కుండపోతగా వర్షం కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా వేలాదిమంది ప్రజలు, శాంతి కార్యకర్తలు సియోల్‌లోని అమెరికా ఎంబసీ ఎదురుగా గల మైదానంలో ప్రదర్శన నిర్వహించారు. అమెరికా, దక్షిణ కొరియా నిర్వహించే యుద్ధ విన్యాసాలను తక్షణమే విరమించాలని వారు డిమాండ్ చేశారు. యులిచి ఫ్రీడమ్ గార్డియన్ (యుఎఫ్‌జి) కోడ్ నేమ్ గల సంయుక్త వార్షిక సైనిక విన్యాసాలను ఈ నెల 21న ప్రారంభించాల్సి వుంది. కాగా తమపై దురాక్రమణకు రిహార్సల్స్ అని పేర్కొంటూ ఉత్తర కొరియా ఈ విన్యాసాలను తీవ్రంగా నిరసిస్తోంది. రెండవ ప్రపంచ యుద్ధం 72వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేసిన ప్రసంగంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్ కొరియా ద్వీపకల్పంలో శాంతి స్థాపన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మూన్ అధికారంలోకి వచ్చిన వెంటనే థాడ్ మోహరింపును నిలిపివేయాలని కోరారు. థాడ్ మోహరింపు ప్రదేశంలో పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయడంతో సహా చట్టబద్ధమైన కార్యక్రమాలన్నీ ముగించిన తర్వాతనే క్షిపణి రక్షణ వ్యవస్థను మోహరించడంపై తుది నిర్ణయం తీసుకుంటామని మూన్ ప్రభుత్వం ప్రకటించింది. సియోంగ్జు ప్రాంతం నుండి థాడ్‌ను తొలగించాలని, క్షిపణి రక్షణ వ్యవస్థ మోహరింపుపై తొలి నుండి తీసుకున్న నిర్ణయాలను సమీక్షించాలని శాంతి కార్యకర్తలు, ప్రదర్శకులు డిమాండ్ చేశారు. అదనపు థాడ్ మోహరింపు నిర్ణయాన్ని చైనా, రష్యాలతో సహా పొరుగు దేశాలు తీవ్రంగా వ్యతిరేకిం చాయి. దీనివల్ల ఈ ప్రాంతంలో వ్యూహాత్మక సమతుల్యత దెబ్బతింటుందని, ఇరుదేశాల భద్రతా ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశాయి.

తాల్ అఫర్ పట్టణంపై ఇరాక్ వైమానిక దాడులు

ఎర్బిల్ (ఇరాక్) : మోసుల్‌కు పశ్చిమంగా ఐసిస్ అధీనంలో వున్న తాల్ అఫర్ పట్టణంపై ఇరాక్ వైమానిక దాడులు చేసిందని ఇరాక్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తెలిపారు. వైమానిక దాడులు ముగిసిన తర్వాత పట్టణాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాల్లో భాగంగా పదాతి దాడి చేపడతామని తెలిపారు. మోసుల్‌కు 80కిలోమీటర్ల దూరంలోని తాల్ అఫర్ పట్టణం తమ తదుపరి లక్ష్యమని ఇరాకీ అధికారులు ప్రకటించారు. 2014లో ఇరాక్, సిరియాల్లో భూభాగాన్ని ఆక్రమించుకుని ఐసిస్ ప్రకటించిన ఖలీఫా రాజ్యానికి ఇరాకీ బలగాలు గత నెల్లో విముక్తి కలిగించాయి. దాదాపు 9మాసాల పాటు పోరు సాగించి మోసుల్‌ను తిరిగి స్వాధీనం చేసుకున్నాయి.

ఐసిస్ అధీనంలోకి వెళ్ళక ముందు తాల్‌అఫర్‌లో 2లక్షల మంది ప్రజలు నివసించేవారు. 2003లో అమెరికా దాడి తర్వాత ఈ పట్టణంలో సున్నీలు, షియాల మధ్య పలుసార్లు దాడులు చోటు చేసుకున్నాయి. ఐసిస్ సీనియర్ కమాండర్లు అనేకమంది ఇక్కడ నుండే తయారయ్యారు.

అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు

బీజింగ్ : అమెరికా, చైనాల మధ్య మంగళవారం వాణిజ్య సంబంధమైన ఉద్రిక్తతలు చెలరేగాయి. చైనా మేథో సంపత్తి హక్కుల అమలును పరిశీలించాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు జారీ చేయడంపై చైనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా ఆదేశాలు, చర్యలు ఆంక్షలకు దారితీసేలా వుంటే తాము చేతులు ముడుచుకుని కూర్చోబోమని స్పష్టం చేసింది. అమెరికా వాణిజ్య ప్రతినిధి వాస్తవాలను గౌరవించి నిజాయితీగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నట్లు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. మౌలిక వాస్తవాలను, బహుళపక్ష వాణిజ్య నిబంధనలను గౌరవించడంలో అమెరికా పక్షం విఫలమైనట్లైతే, ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు హాని కలిగించేలా చర్యలను చేపడితే చైనా మౌనంగా చూస్తూ ఊరుకోదని ఆ ప్రకటన పేర్కొంది. చట్టబద్ధమైన తమ హక్కులను, ప్రయోజనాలను పరిరక్షించుకునేందుకు కచ్చితంగా తగు చర్యలను చేపడుతుందని స్పష్టం చేసింది. తాను తీసుకోబోయే చర్యల వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు ప్రమాదంలో పడతాయనే ఆందోళనలు నెలకొన్నప్పటికీ ఈ దిశగా చర్రయలు తీసుకోవాలని సోమవారం అమెరికా వాణిజ్య ప్రతినిధి (యుఎస్‌టిఆర్) రాబర్ట్ లైట్జిర్‌ను ట్రంప్ ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులపై సంతకం చేశారు. చైనా విధానాలు అమెరికన్ పెట్టుబడిదారులను, లేదా కంపెనీలను దెబ్బతీస్తున్నాయా లేదా అనేది నిర్ధారించాలని ట్రంప్ కోరారు.

అమెరికన్ల ఉద్యోగాలను నాశనం చేసే నకిలీ, పైరసీలపై తాము పోరాడతామని ట్రంప్ పేర్కొన్నారు. "కాపీరైట్‌లు, పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, వాణిజ్య రహస్యాలు ఇతర మేథో సంపత్తి హక్కులను మేం పరిరక్షించుకుంటాం. అవి మా భద్రతకు, మా సంక్షేమానికి అత్యంత కీలకం." అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా పారిశ్రామిక రహస్యాలను బీజింగ్ చౌర్యం చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. కూలంకషంగా దర్యాప్తు జరుపుతామని, అమెరికా పరిశ్రమల భవిష్యత్‌ను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని లైట్జిర్ పేర్కొన్నారు. దీనిపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందిస్తూ, అమెరికా తీసుకునే ఏ వాణిజ్య రక్షణ చర్య అయినా కచ్చితంగా ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని హెచ్చరించింది. తమ చట్టబద్ధమైన హక్కులను, దేశ ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి చైనా కూడా సముచితమైన అన్ని చర్యలను తీసుకుంటుందని పేర్కొంది.

జపాన్ లొంగుబాటుకు 72 ఏళ్లు

- నాన్జింగ్‌లో చైనా శాంతి సభ
- ప్రపంచ శాంతికి పాటుపడాలని వినతి

నాన్జింగ్ : రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ బేషరతుగా లొంగిపోయి 72ఏళ్ళు అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని తూర్పు చైనాలోని జియాంగ్సు ప్రావిన్స్‌లో నాన్జింగ్‌లో శాంతి సభను చైనా నిర్వహించింది. చైనా, జపాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జోర్డాన్ వంటి దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ అసెంబ్లీలో పాల్గొన్నారు. ప్రపంచ శాంతి పేరుతో జరిగిన ఊచకోతలో మరణించిన దాదాపు 3లక్షల మంది బాధితుల సంస్మరణార్థం ఇక్కడి స్మారక హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. 1937 డిసెంబరు 13న నాన్జింగ్‌లో జపాన్ బలగాలు ఆరు వారాల పాటు విధ్వంసాన్ని సృష్టించాయి. అత్యాచారాలకు, ఊచకోతకు పాల్పడ్డాయి. నిరాయుధులైన సైనికులు, అమాయకులైన పౌరులతో సహా 3లక్షల మందికి పైగా చైనీయులు చనిపోయారు. జపాన్ యువ కేంద్రానికి చెందిన విద్యార్థి హిదా యుయిచి స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛముంచి, రెండు నిముషాలు మౌనం పాటించారు. తాను చైనాకు రావడానికి ముందుగా ఈ ఊచకోతకు సంబంధించిన డాక్యుమెంటరీని చూసి దిగ్భ్రాంతి చెందానని చెప్పారు. బంగ్లాదేశ్‌కి చెందిన విద్యార్థి రకిబల్ హసన్ మాట్లాడుతూ జరిగిన యుద్ధ నేరాలకు జర్మనీ క్షమాపణ చెప్పిందని, జపాన్ మాత్రం ఇంతవరకు అలా చేయలేదని ఇప్పటికైనా చైనీయులకు క్షమాపణ చెప్పాలని కోరారు. జపాన్ నగరాలపై అమెరికా అణు బాంబులు వేయడం వల్ల తామే అసలైన బాధితులమని జపాన్ ఇప్పటికీ భావిస్తోందని జపాన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన మియాచి యోకో వ్యాఖ్యానించారు. యుద్ధం నుండి ప్రతి ఒక్కరూ గుణపాఠం నేర్చుకోవాల్సిందేనని పాక్ విద్యార్థి ఒకరు పేర్కొన్నారు.

పోలవరంపై తప్పుదోవ పట్టిస్తున్న టిడిపి : పిసిసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టుపై ప్రజలను టిడిపి తప్పుదోవ పట్టిస్తోందని పిసిసి అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ, ప్రధాన కార్యదర్శి ఎన్ నరసింహారావు విమర్శించారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముడుపుల కోసమే సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారన్నారు. ఈ విషయాన్ని ఎవరు ప్రస్తావించినా టిడిపి నాయకులు తట్టుకోలేక ఎదురుదాడి చేస్తున్నారన్నారు. పోలవరం పురోగతి, నిధుల కేటాయింపుపై కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా కేంద్రాన్ని ప్రశ్నిస్తుంటే ప్రాజెక్టును అడ్డుకుంటున్నారంటూ సిఎంతోపాటు ఇతర నాయకులు ఎదురుదాడి చేస్తున్నారన్నారు. పోలవరం, ప్రత్యేక హోదా సాధించుకునేందుకు ముందుకు రాకుండా చంద్రబాబు స్వార్థంతో వ్యవహరిస్తున్నారన్నారు.

మొదటి పేజీ తరువాయి

రెండు నెలల్లో నిరుద్యోగ భృతి

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఉన్న భారతీయులందరికీ ఈ స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తి నింపాలన్నారు. స్వేచ్ఛా భారతం కోసం మహాత్మాగాంధీ నాయకత్వంలో బ్రిటీష్ వారిపై రాజీలేని పోరా టం చేశారన్నారు. ఇందులో భాగంగానే భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ వంటి మహనీయులు వీరోచిత ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. వారి త్యాగస్ఫూర్తితో భారతదేశ పౌరులు మరింత ముందుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు పేరు తలచుకుంటే ఆవేశంతో పాటు మంచి స్ఫూర్తిని నింపుతుందన్నారు. ముువ్వన్నెల జెండాను రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య మన తెలుగువాడేనని చెప్పారు. 'జనగనమణ' గేయాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లిలో ఆలపించారన్నారు. ఏ ప్రపంచంలో లేనటువంటి యువత, విద్యార్థులు భారతదేశంలో ఉన్నారని, ఇది శుభపరిణామమని అన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఆంగ్లాన్ని మాట్లాడేవారు అమెరికా కంటే మన భారతీయులే ఎక్కువగా ఉన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా తెలుగువారంతా ఒకేచోట ఉండాలని పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ముక్కలైన తరువాత కట్టుబట్టలతో, అప్పులతో నవ్యాంధ్రకు వచ్చామన్నారు. అయినా ఆత్మస్థైర్యంతో ముందుకెళుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ జూన్ 8న మహాసంకల్పం పేరుతో రాజధాని కట్టుకునేందుకు సిద్ధమయ్యాయమన్నారు. జిల్లాల అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఒక్కో సంవత్సరం ఒక్కో జిల్లాలో నిర్వహిస్తూ 71వ స్వాతంత్ర్య దినోత్సవం శ్రీవారి చెంత తాను పుట్టిన తిరుపతిలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి సుందరంగా అభివృద్ధి చెందుతూ దేశంలోనే తొమ్మిదోస్థానంలో నిలిచిందన్నారు. నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు మరెంతో కాలం పట్టదన్నారు. పేదవానికి ఇల్లు కట్టివ్వడమే ధ్యేయంగా బాధ్యతను తీసుకోనున్నట్లు చెప్పారు. అందరికీ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తానన్నారు. గ్రామీణ ప్రాంతంలో 12.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 4.25 లక్షల ఇళ్లను రెండేళ్లలో నిర్మించి ఇవ్వనున్నామని చెప్పారు. గ్రామాల్లో 1.50 లక్షల సబ్సిడీ, పట్టణ ప్రాంతాల్లో 3 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువులకు సంక్షేమ వసతి సముదాయాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. దాణా, గడ్డి అంతా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈ నెల 20 నుంచి 30 వరకు 'జలసిరికి హారతి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మూడేళ్ల కాలంలో ప్రాజెక్టుల అభివృద్ధికి 40 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మరో 13 వేల కోట్లతో 28 ప్రాజెక్టులను పూర్తి చేయనున్నామని చెప్పారు. 2019 కల్లా పోలవరాన్ని పూర్తిచేయనున్నట్లు చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కాయగూరలు, పండ్లు వంటి ఉద్యానవన పంటలు పండించి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అందుకే ఏరువాక కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. యువత పెడమార్గాలు పట్టకుండా జాగ్రత్త పడాలని సూచించారు. అపుడే ఎదుగుతున్న రాష్ట్రానికి గుర్తింపు ఉంటుందన్నారు. శాంతిభద్రతల్లో భాగంగా ర్యాగింగ్, లైంగిక వేధింపులకు పాల్పడితే రెండు నిమిషాల్లో పట్టుకునే వ్యవస్థను పోలీసు శాఖలో తీసుకురానున్నామని చెప్పారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్, డిజిపి నండూరి సాంబశివరావు వేదికపై ఆశీనులయ్యారు.

నాలుగు వేల ఎకరాలు వేలం

వ్యాపారం చేయడం తప్ప, మరొకటి ఉండదని అప్పట్లో ప్రతిపక్షాలు విమర్శించాయి. దీనిపై ప్రభుత్వ పెద్దలంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ చివరికి రియల్ ఎస్టేట్‌కే మొగ్గు చూపుతున్నారు. ఈ విధి విధానాలు తయారు చేసే పనిలో యంత్రాంగం పడింది. న్యాయపరంగా చిక్కులు లేకుండా ఉండేందుకు ముందుగానే న్యాయ నిపుణుల సలహాలూ తీసుకుంటున్నారు.

నవభారత్ దిశగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

దాడులతోనే భారత్ శక్తి ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. అంతర్గతంగా, బాహ్యంగాను ఎదురయ్యే అన్ని రకాల ముప్పులను ఎదుర్కోగల సామర్థ్యం భారత్ కలిగి ఉందన్నారు. దేశ రక్షణలో సాయుధ బలగాల కృషిని ప్రశంసించారు. సమాఖ్య స్ఫూర్తి జిఎస్‌టితో వెల్లడైందన్నారు. జాతి యావత్తు జిఎస్‌టికి మద్దతిచ్చిందన్నారు. అతి తక్కువ సమయంలో జిఎస్‌టిని అమలు చేయడంలో దేశ సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో తోడ్పడిందన్నారు.

ఉగ్రవాదం పట్ల ఉదార వైఖరి అవలంబించే ప్రసక్తే లేదన్నారు. ఉగ్రవాదంపై జరుపుతున్న పోరాటంలో ప్రపంచ దేశాలన్నీ భారత్ సరసనే ఉన్నాయన్నారు. బుల్లెట్లు, బల ప్రయోగాలు కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో సహాయపడవని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రతి కాశ్మీరీయుని ఆలింగనం చేసుకోవడం ద్వార సమస్య పరిష్కారమవుతుందన్నారు.కాశ్మీర్ కోల్పోయిన కీర్తి ప్రతిష్టలను పునరుద్ధరించి, భూతల స్వర్గంగా తీర్చిదిద్దడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు..కేవలం 9 నెలల వ్యవధిలోనే మంగళయాన్‌ను ప్రయోగించగలిగామని, 9 కోట్ల మంది రైతులు భూ ఆరోగ్య కార్డులను పొందరాని, 2.5 కోట్ల మందికి పైగా పేద మహిళలను ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్లు పొందారని చెప్పారు. పెద్ద నోట్లను రద్దుచేసిన సమయంలో ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తమైనప్పటికీ, దేశ ప్రజల సహకారంతో అది విజయవంతమైందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలకు ప్రజల నుంచి మద్దతు లభించిందన్నారు. భారత్ శాంతి, సద్భావన, ఐక్యమత్యాలకు నిలయమని, కుల, మతవాదాలు అభివృద్ధికి సహాయపడవన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాలను, ఉత్తర ప్రదేశ్‌లోని ఆసుపత్రిలో పిల్లల మృతి సంఘటనను ప్రస్తావిస్తూ బాధిత కుటుంబాలకు జాతి యావత్తు సానుభూతి ప్రకటిస్తోందన్నారు. దేశ ప్రజలందరూ వారి వెంటే ఉన్నారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు పెను సవాలుగా మారాయన్నారు. మంచి వర్షాలు దేశాన్ని సుసంపన్న ంచేస్తుంటే ప్రకృతి వైపరీత్యాలు సమస్యలను సృష్టిస్తున్నాయన్నారు. దేశ భద్రత ఎంతో ప్రాధాన్యతగల అంశమని, అన్ని దిశల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోగల సామర్థ్యం దేశానికున్నదని చెప్పారు. భూ, సముద్ర, సైబర్ స్పేస్‌ల నుంచి ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించుకోగల సామర్థ్యం బారత్‌కున్నదని చెప్పారు.

మోడీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

- ప్రసంగాన్ని ప్రారంభిస్తూ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు
- ప్రకృతివైపరీత్యాల సమయంలోనూ, గోరఖ్‌పూర్ విషాద సంఘటన సందర్భంగా ప్రజలు భుజంభుజం కలిపి బాధితులకు అండగా నిలిచారన్నారు.
- ఈ సంవత్సరం ప్రత్యేకతను సంతరించుకున్నదని, క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం, చంపారన్ సత్యాగ్రహం శత వార్షికోత్సవం, గణేష్ ఉత్సవాలకు సంబంధించి 125వ వార్షికోత్సవాలు ఈ సంవత్సరంలో జరుపుకుంటున్నామన్నారు.
- నవభారత్ నిర్మాణానికి కృత నిశ్చయంతో ఉన్నామని, 1942–1947 మధ్య కాలంలో కూడా ఇదే నిశ్చయంతో దేశ ప్రజలు పనిచేశారన్నారు.
- జనవరి 1, 2018 ఒక అసాధారణమైన రోజని, ఈ శతాబ్దంలో జన్మించిన వారంతా ఆ నాటికి 18 ఏళ్ళు పూర్తి చేసుకుంటారని చెప్పారు. వారంతా మన దేశ భాగ్య విధాతలని పేర్కొన్నారు
- దేశ భద్రతకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు
- సామాన్యుడిని నియంత్రించే వ్యవస్థ కాకుండా, వ్యవస్థను నియంత్రించే సామాన్యుడు ఉండే నవభారత్ లక్ష్యమన్నారు.
- మన దేశ ప్రజాస్వామ్యానికి నవ భారత్ పెద్ద బలమన్నారు
- కాలం మారుతోందని, డిమాండ్‌లోనూ, సాంకేతికతలోనూ స్థిరమైన మార్పు కనిపిస్తోందన్నారు. దీంతో ఉద్యోగుల స్వభావం కూడా మారుతుందన్నారు. మనం కాలానుగుణంగా మారాలన్నారు.
- మన దేశ యువత ఉద్యోగాలు పొందేవారిగా కాకుండా, ఉద్యోగాలు కల్పించేవారిగా మారాలన్నారు.
- ట్రిపుల్ తలాక్‌పై పోరాడుతున్న మహిళల ధైర్యసాహసాలను ప్రశంసించారు. ఈ పోరాటంలో వారి పక్షాన నిలుస్తామని చెప్పారు.
- దేశంలో పన్ను చెల్లించే వారి సంఖ్యపెరిగిందన్నారు. జిఎస్‌టి, నోట్ల రద్దు నేపథ్యంలో ఆదాయాన్ని మించి ఆస్తులు కలిగిన 18 లక్షల మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారి నుండి పన్ను వసూలు చేశామన్నారు.
- అక్రమాలకు పాల్పడుతున్న 1.75 లక్షల కంపెనీలను మూసివేశామన్నారు. దాదాపు 300 హవాలా కంపెనీలను కూడా మూసివేసినట్లు చెప్పారు. విదేశాలలోని బినామీ కంపెనీలపై కూడా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.
- దేశ భవిష్యత్‌ను బంగారుమయం చేసేందుకు అవినీతిపై పోరాడుతున్నామన్నారు.
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థవైపు భారత్ వడివడిగా అడుగులు వేస్తోందన్నారు.

బియ్యం వదులుకోండి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి బియ్యం సేకరణ తలకు మించిన భారంగా మారింది. ప్రస్తుతం రాష్ట్రంలో 1.42 కోట్ల తెల్లరేషన్ కార్డులుండగా, జాతీయ భద్రత చట్టం కింద 92 లక్షల కార్డులకు మాత్రమే కేంద్రం సబ్సిడీ బియ్యాన్ని అందిస్తోంది. మిగిలిన 50 లక్షల కార్డులకు పంపిణీ చేస్తున్న బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ భరించాల్సి వస్తోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడుతోందని గతంలో అధికారులు అనేక సందర్భాల్లో చెప్పడం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు కొత్త ఎత్తుగడ వేసింది. తెల్ల రేషన్ కార్డుల్ని తొలగిస్తే లబ్ధిదారుల నుంచి తీవ్రమైన ప్రతిఘటనలు ఎదురవుతాయని భావించిన ప్రభుత్వం నూతన విధానానికి తెరలేపింది. తెల్ల రేషన్ కార్డులున్న లబ్ధిదారులందరూ సబ్సిడీ బియ్యం వద్దనుకుంటేనే వారి కార్డును రద్దు చేయకుండా కొనసాగిస్తామని ప్రకటించేలా ప్రణాళిక వేసింది. సబ్సిడీ బియ్యంతోపాటు మిగిలిన సరుకులు కూడా వద్దని స్పష్టంగా రాసిచ్చిన వారికే తెల్ల రేషన్ కార్డులుంచాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టాలంటూ అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం సూచించింది. రాయితీ సరుకులు వద్దని లిఖితపూర్వకంగా రాసిచ్చిన వారికే కార్డుల్ని కొనసాగించాలని, లేనిపక్షంలో అర్హత లేని కార్డులుగా పరిగణించి వాటిని తొలగించాలని అధికారులకు మౌఖిక ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న ఫీజు రియింబర్స్ మెంట్, ఆరోగ్య భద్రత వంటి సంక్షేమ పథకాలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డును పరిమితం చేయనుంది. గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ బియ్యంపై ఆధారపడి దాదాపు 60శాతం మంది ప్రజలు బతుకుతున్నారు.

మళ్లీ నోరు తెరిచిన బోరు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుని పొలానికి వెళ్లింది. అక్కడ గడ్డి కోసుకుని పక్కన పెట్టింది. అనంతరం బాలుడిని పశువుల కొష్టం వద్ద కూర్చొబెట్టి గొర్రెలను పొలంలోకి తోలేందుకు వెళ్లింది. ఆమె అటుగా వెళ్లగానే బాలుడు అడుగులు వేసుకుంటూ బావి వద్దకు వెళ్లి అందులో పడిపోయాడు. తరువాత కాసేపటికి వచ్చిన ఆమె బాలుడు కన్పించకపోయే సరికి గగ్గోలు పెడుతూ విషయాన్ని గ్రామస్తులకు తెలిపింది. గ్రామస్తులు పరిశీలించి బాలుడు బావిలో పడిపోయినట్టు గుర్తించి అధికారులకు సమాచారమిచ్చారు. ఘటన స్థలానికి చేరిన వివిధ శాఖల అధికారులు బావిలో 15 అడుగుల లోతులో బాలుడు ఉన్నట్టు గుర్తించారు. బాలుడిని రక్షించేందుకు సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పైపు ద్వారా బాలుడు ఉన్న ప్రదేశం వరకూ ఆక్సిజన్ అందిస్తున్నారు. అగ్నిమాపక శాఖ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖ అధికారులు సహాయక చర్యలను ప్రారంభించారు. అధికారులు ఈ బోరు బావికి ప్రతిగా పొక్లెయినర్‌తో మరో బావిని తవ్వుతున్నారు. ప్రస్తుతానికి 15 అడుగుల లోతులో ఉండటం వల్ల బాలుడి ప్రాణాలకు ముప్పు ఉండదని భావిస్తున్నారు. బోరు బావి బాలుని తండ్రి మల్లికార్జునరావుకు చెందిన అరెకరంలోనే ఉంది. నీరు పడకపోవడంతో వదిలేశారు. ఘటన స్థలంలో సహాయక చర్యలను జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఆర్‌డిఒ జి.రవీంద్ర, రూరల్ ఎస్‌పి సిహెచ్.వెంకట అప్పలనాయుడు పర్యవేక్షిస్తున్నారు. డిప్యూటీ సిఎం నిమ్మకాయల చినరాజప్ప, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఘటనపై జిల్లా అధికారులతో మాట్లాడారు.

ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రంగ ప్రవేశం

బోరుబావిలో పడిపోయిన బాలుడిని రక్షించేందుకు మంగళవారం రాత్రి ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలికి చేరాయి. బోరుబావికి సమాంతరంగా తవ్విన బావిని ఈ బృందాలు పరిశీలించాయి. ఫ్లెడ్‌లైట్లతో రాత్రి 9 గంటల వరకూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోరులోకి సిసి కెమెరాను పంపి కదలికలను గమనిస్తున్నారు. బాలుని తల్లి అనుష ద్వారా మాట్లాడించే ప్రయత్నం చేశారు. చంద్రశేఖర్.. చంద్రశేఖర్ అంటూ అమె మూడుసార్లు పిలిచింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా..

ఘటనపై సిఎం చంద్రబాబు అధికారులకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యలను ముమ్మరం చేసి బాలుడిని కాపాడాలని ఆదేశించారు. తక్షణం ఘటనా స్థలానికి వెళ్లి సహాయ చర్యలను పర్యవేక్షించాలని సిఎం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావును ఆదేశించారు.

వర్ధమాన సినీ నటిపై అత్యాచార యత్నం

- పటమట పోలీసులకు ఫిర్యాదు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



ప్రజాశక్తి - విజయవాడ సిటీ ప్రతినిధి

సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇస్తామని చెప్పి విజయవాడ నుండి భీమవరానికి కారులో తీసుకెళ్తూ తనపై అత్యాచార యత్నానికి పాల్పడ్డారని ఓ వర్ధమాన నటి పటమట పోలీసులను ఆశ్రయించింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కథనం ప్రకారం ఒకటి రెండు సినిమాల్లో నటించిన ఆ యువతిని భీమవరం వద్ద తీసే సినిమాలో హీరోయిన్‌గా తీసుకుంటామని చెప్పి సినీ దర్శకుడు చలపతి, హీరో సృజన్ కారులో తీసుకెళ్లారు. భీమవరం వెళుతుండగా కారులోనే ఆమెపై అత్యాచారయత్నం జరగగా.. ఆమె వారిని ప్రతిఘటించింది. ఈ సమయంలో వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురైంది. వెంటనే ఆమె వారి బారి నుండి తప్పించుకోగలిగింది. ఈ సంఘటన జరిగి రెండు రోజులైంది. తాను సురక్షితంగా బయటపడిన తరువాత పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆ యువతి తెలిపింది. పటమట పోలీస్ స్టేషన్ బయట ఆమె మీడియాతో మాట్లాడుతూ తనలాగా ఎవరూ అన్యాయానికి గురికాకూడనే పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపింది. తనకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేసింది. ఇలాంటి మృగాళ్లను కఠినంగా శిక్షంచాలని కోరింది. తనపై దారుణంగా దాడి చేశారని పేర్కొంది. ఈ సంఘటనకు సంబంధించి డైరెక్టర్, కారు డ్రైవరును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.


ఇద్దరిదీ అప్పుడే

తమ అభిమాన హీరోలు పుట్టిన రోజు వస్తే ఫ్యాన్స్‌కు పండుగ. వారి సినిమాలకు సంబంధించిన కొత్త కబురు ఏదొకటి తెలుస్తుందని. అందుకే కథానాయకులు ఆ రోజు వారి చిత్రాలకు సంబంధించిన ఫస్ట్‌లుక్, టీజర్ వంటి వాటిని ఫ్యాన్స్‌కు గిఫ్ట్‌గా రిలీజ్ చేస్తుంటారు. గతంలో ఇది తక్కువగా ఉన్నా, ప్రచార మాధ్యమాలు బాగా పెరిగాక ఈ తరహా ట్రెండ్ బాగా ఎక్కువైంది.

ప్రస్తుతం చిరంజీవి, పవన్ కళ్యాణ్ కూడా ఆ బాటలోనే నడుస్తున్నారు. వీరిద్దరి చిత్రాలు ప్రస్తుతం రూపొందుతోన్నాయి. అందులో స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత కథా ఆధారంగా 'ఉయ్యాలవాడ నరసింహారెడ్డి' చిత్రం రూపొందుతోంది. ఇది ప్రస్తుతానికి వర్కింగ్ టైటిల్ మాత్రమే. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్ లోగో తదితర వాటిని చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 22న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే రోజు సినిమా చిత్రీకరణ కూడా ప్రారంభం కావచ్చు. సురేందర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. అనుష్క కథానాయికగా చేస్తుందని ప్రచారం జరుగుతోంది. కొణిదెల ప్రొడక్షన్‌లో రామ్ చరణ్ నిర్మిస్తున్నాడు. తెలుగు, తమిళ్ భాషల్లో భారీ బడ్జెట్‌లో నిర్మిస్తున్నారు.

పవన్ కళ్యాణ్ హీరోగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతీ తెలిసిందే. వేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ చిత్రంలో పవన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా కనిపించబోతున్నారు. ఈ సినిమాకి ఇప్పటి వరకూ టైటిల్ ఖరారు కాలేదు. సెప్టెంబరు రెండో తేదీన పవన్ పుట్టినరోజు నాడు చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కీర్తి సురేష్, అను ఇమ్మాన్యుయేల్ కథానాయికులుగా నటిస్తున్నారు.


చిరంజీవి


పవన్ కళ్యాణ్


శ్రద్ధా కపూర్


ప్రభాస్

'సాహో'కు శ్రద్ధా కపూర్

'బాహుబలి' తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమా 'సాహో'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఈ క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకునే సినిమా అన్ని పరిశ్రమల ఆడియన్స్‌కు కనెక్టయ్యే విధంగా ఉండాలని దర్శక నిర్మాతలు పనిచేస్తున్నారు. అందులో భాగంగానే హీరోయిన్ బాలీవుడ్ నటిని తీసుకోవాలని భావించిన వారు పలువురి పేర్లను పరిశీలించారు. చివరగా శ్రద్ధా కపూర్‌ను ఖరారు చేసింది చిత్రబృందం. ఈ మేరకు నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ మంగళవారం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. వీరిద్దరి కలయిక వలన సినిమాకు మరింతగా హైప్ దక్కనుంది. సుజీత్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో ప్రముఖ నటులైన నీల్ నితిన్ ముఖేష్, చుంకీ పాండేలు కూడా నటించనున్నారు. శంకర్, ఇహసాన్, లోయ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం వంటి మూడు భాషల్లో రిలీజ్ చేయనున్నారు.



తమిళ్ నటుడు షణ్ముగ సుందరం మృతి

తమిళ్ సీనియర్ నటుడు షణ్ముగ సుందరం అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు. ఇతను చాలా కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. 1963లో శివాజీ గణేశన్ నటించిన 'రథ తిలగం'తో షణ్ముగ సుందరం చిత్ర పరిశ్రమకు పరిచయమయ్యారు. ఇందులో ఆయన ప్రతినాయకుడి పాత్రను పోషించారు. 1980 నుంచి షణ్ముగ సుందరానికి క్యారెక్టర్ ఆర్టిస్టుగా అవకాశం వచ్చింది. అప్పటి నుంచి మొన్నటిదాకా ఆయన తన నటనతో ప్రేక్షకుల్ని అలరించారు. 2007లో దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన 'చెన్నై 600028'లో ఆయన అతిథి పాత్రలో కనిపించారు. ఇటీవల విడుదలైన శింబు చిత్రం 'ఏఏఏ'లో కూడా షణ్ముగ సుందరం నటించారు. ఇలా ఆయన దాదాపు 100 సినిమాలు చేశారు. రాధికతో కలిసి 'అన్నామలై', 'సెల్వి', 'అరసి' టెలివిజన్ సీరియల్స్‌లో కూడా నటించారు. సుమారుగా చిత్రసీమలో 50ఏళ్ల పాటు పనిచేశారు.

నాటకాల రోజులు గుర్తుకొస్తున్నాయి


చిన్ని కృష్ణ, స్వాతి, రక్షిత్, మారుతి తదితరులు

రక్షిత్, స్వాతి జంటగా రూపొందిన చిత్రం 'లండన్ బాబులు'. చిన్నికృష్ణ దర్శకుడు. మారుతి నిర్మాత. ఏవీఎస్ స్టూడియో సమర్పణలో మారుతి టాకీస్ పతాకంపై రూపొందుతోంది. ఈ సినిమా పాట విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. కె.సంగీతం అందించిన ఈ సినిమాలోని తొలి పాటను స్వాంతత్ర్య దినోత్సవం సందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్పెషల్ టీజర్‌ను ఆవిష్కరించారు.

హరీష్ శంకర్ మాట్లాడుతూ 'సినిమా జీవితాన్ని పెద్దగా చూపిస్తే, టీవీ చిన్నగా చూపెడుతుంది. కానీ జీవితాన్ని జీవితంగా చూపెట్టేది నాటకం మాత్రమే. ఈ టీజర్, సాంగ్ చూస్తుంటే నాకు నాటకాల్లో పనిచేసిన రోజులు గుర్తుకు వచ్చాయి. ఆరోజులను నాకు గుర్తు చేసిన దర్శకుడు చిన్నికృష్ణకు థాంక్స్. స్వాతి ఏదైనా సినిమా చేస్తుందంటే కచ్చితంగా ఆ కథ బావుంటుందనే అర్థం. హీరో రక్షిత్ కొత్తవాడైనా మంచి ఎక్స్‌పీరియెన్స్ ఉన్న యాక్టర్‌లా చేశాడు. ఈ సినిమాలో తన పేరు గాంధీ. ఛాలెంజ్‌లో కూడా చిరంజీవి పేరు గాంధీ. నిర్మాతగా మారుతి నాకు ఇన్‌స్పిరేషన్. కొత్త కాన్సెప్ట్ సినిమాలు ఆడితేనే కొత్త నటీనటులు, టెక్నిషియన్స్ రావడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

మారుతి మాట్లాడుతూ 'దర్శకుడు చిన్నికృష్ణ అండ్ టీం జెన్యూన్‌గా చేసిన మంచి ప్రయత్నమిది. కె.మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పెద్ద ఎసెట్ అవుతుంది. వచ్చే నెల ఫస్ట్ వీక్‌లో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. ఆండవన్ కట్టళై అనే తమిళ సినిమాను స్వీట్ మ్యాజిక్ ప్రసాద్ చూసి, నన్ను చూడమన్నారు. ఫక్తు కమర్షియల్ సినిమా అని అనుకున్నా. కానీ విజయ్ సేతుపతి చాలా ప్యాషన్‌తో చేశారని ఆయనతో మాట్లాడితే తెలిసింది. స్వాతిలో మంచి రైటర్, డైరక్టర్ కూడా ఉన్నారు. ఆవిడకి కథ నచ్చి చేస్తానని అనగానే చాలా హ్యాపీగా అనిపించింది. ఈ సినిమా రెగ్యులర్‌గా ఉండదు. మామూలుగా నేను నిర్మించే సినిమాలకు పేరు వేసుకోవడానికి చాలా ఆలోచిస్తాను. కానీ నాకు బాగా నచ్చడంతో వేసుకున్నాను' అని చెప్పారు.


అంజలి


'తారామణి' ఎవరు?

అంజలి, ఆండ్రియా, వసంత్ రవి ప్రధాన పాత్రలు పోషించిన 'తారామణి' చిత్రం ఈనెల 11న తమిళనాడులో విడుదలైంది. ఈ చిత్రాన్ని అదే పేరుతో డివి సినీ క్రియేషన్స బ్యానర్‌పై డి.వెంకటేష్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. డి.వెంకటేష్ మాట్లాడుతూ 'ముక్కోణపు ప్రేమకథ. కాంటెంపరరీ పాయింట్‌తో దర్శకుడు రామ్ తెరకెక్కించిన సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది. తెలుగులో అనువాద కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. వాటిని త్వరలోనే పూర్తిచేసి సెప్టెంబర్ మొదటి వారంలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. తారామణి మా బ్యానర్‌లో మంచి హిట్‌మూవీ అవుతుందని' అన్నారు.

ప్రతీ క్షణం ఉత్కంఠే

స్వర్ణ ప్రొడక్షన్స్ పతాకంపై ఆమోగ్ దేశపతి, అర్చన, శ్రేయవ్యాస్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కుతోన్న సినిమా 'షాలిని'. షెరాజ్ దర్శకత్వంలో లయన్' సాయి వెంకట్ సమర్పణలో పి. వి. సత్యనారాయణ నిర్మిస్తున్నారు. ఈ చిత్ర యూనిట్ ప్లాటినం డిస్క్ వేడుకను నిర్వహించింది. ప్లాటినం డిస్క్ షీల్డ్‌లను ప్రతాని రామకృష్ణ గౌడ్, కవిత చేతులు మీదగా చిత్ర యూనిట్ సభ్యులకు అందజేశారు. గౌడ్ మాట్లాడుతూ 'షెరాజ్ మేకింగ్ చాలా బాగుంది. చిన్నదైనా పెద్ద సినిమాలాగా ఉంది. సాయి వెంకట్ ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్నాడు. ఇప్పటి తరానికి తగిన కథతో ముందుకు వస్తున్నారు' అని అన్నారు. పాటలు చాలా బాగున్నాయనీ సంగీతం అమరిందనీ, నవనీత్ మంచి భవిష్యత్తు ఉందని కవిత పేర్కొంది.

సమర్పకుడు సాయి వెంకట్ మాట్లాడుతూ 'సినిమాకు షాలిని పేరు చాల బాగుంది. ఇందులో హార్రర్ ఎక్కువగా ఉండడంతో 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. పాటలు లక్షల వ్యూస్‌ను పొందాయి. టైటిల్ సాఫ్ట్ అయినా సినిమా మాత్రం భయపెడుతుందని తెలిపారు. దర్శకుడు షెరాజ్ మాట్లాడుతూ 'నిర్మాత సత్యనారాయణతో నా రెండో సినిమా. ఈ కథ చెప్పిన వెంటనే ఒకే చెప్పారు. హార్రర్ ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది. ప్రతీ క్షణం ఉత్కంఠ కలిగిస్తుంద'ని అన్నారు.




యామి గౌతమ్

మనుషులు మారకపోతే దేశం మారదు

రాజ్ కుమార్ రావ్ అంటే విభిన్న కథలకు పెట్టింది పేరు. ఈ కథానాయకుడు ఇప్పుడు రెండు సినిమాలు చేస్తున్నాడు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాధారంగా 'బోస్–డెడ్/ఎలైవ్', దేశంలో జరిగే ఎన్నికల నేపథ్యంలో మరో చిత్రం 'న్యూటన్'ల్లో నటిస్తున్నాడు. 'బోస్–డెడ్/ ఎలైవ్' టీజర్‌ను సోమవారం విడుదల చేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'న్యూటన్' చిత్రం టీజర్‌ను మంగళవారం ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడు.

భారతదేశంలో ఎన్నికల ప్రక్రియను సాఫీగా నిర్వహించాలనుకునే ఓ ప్రభుత్వ ఉద్యోగి పాత్రలో రాజ్ కుమార్ రావ్ నటిస్తున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లోని ఓ ప్రాంతానికి ఎన్నికల డ్యూటీ నిమిత్తం న్యూటన్(రాజ్ కుమార్ రావ్)ను పంపిస్తారు. అక్కడ సాఫీగా ఎన్నికలు జరగనివ్వకుండా గూండాలు, రౌడీలు అడ్డుపడుతుంటారు. వీరిందరినీ ఎదుర్కొని తన డ్యూటీని న్యూటన్ ఎలా చేస్తాడు అన్న నేపథ్యంలో ఈ చిత్రాన్ని అమిత్ వి.మసుర్‌కర్ తెరకెక్కిస్తున్నారు.

భారత్‌లో ఎన్నికలు నిర్వహించడం ఎంత శ్రమతో కూడుకున్న వ్యవహారమో టీజర్‌లో చూపించారు. 'దేశంలో జరిగే ఎన్నికలకు అయ్యే ఖర్చు రూ.30,000 కోట్లు. 84 కోట్ల ఓటర్లు. 90 లక్షల ఓటింగ్ బూత్‌లు ఉన్నాయి. నేటికీ ఎన్నికల విషయంలో భారతదేశం కొత్త రికార్డులు సృష్టిస్తోంది. పార్లమెంట్‌కి వెళ్లే గూండాలు ఉండొచ్చు. కానీ అలాంటి గూండాలను మనం ఎన్నికల్లో తలదూర్చనివ్వకూడదు. మనుషులు మారకపోతే దేశం మారదు' అన్న డైలాగ్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రాన్ని బెర్లిన్‌లోని 67వ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. ఉత్తర అమెరికాలో త్వరలో జరగబోయే ట్రైబెకా ఫిలిం ఫెస్టివల్‌లోనూ ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.


'న్యూటన్' చిత్రంలో రాజ్ కుమార్ రావ్

అమ్మాయి ప్రేమలో పడితే

అరిగెల ప్రొడక్షన్స్ బేనర్‌పై మనీందర్ స్వీయ దర్శకత్వంలో తెరక్కిస్తూ హీరోగా నటిస్తున్న చిత్రం 'అమ్మాయి ప్రేమలో పడితే'. షాను హీరోయిన్‌గా నటిస్తుంది. హర్షవర్ధన్, రమేష్ నిర్మాతలు. ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేశారు. మనీందర్ మాట్లాడుతూ 'స్వచ్ఛమైన ప్రేమకథలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుంటారు. అలాంటి ప్రేమకథగా మా చిత్రం తెరకెక్కుతోంది. అందరి హృదయాలను టచ్ చేసే సన్నివేశాలతో సినిమాను రూపొందిస్తున్నాం. యాభై శాతం చిత్రీకరణను పూర్తి చేసుకుంద'ని తెలిపారు. మాటలు : సతీష్ బండారి, సినిమాటోగ్రఫీ : నాగిరెడ్డి.


మనీందర్, షాను

ఏదైనా చేస్తేనే చెప్పాలి

యామి గౌతమ్ ఓ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతుందట. తాను ఏదైనా చేస్తేనే అది చేయాలని ఎవరికైనా చెబుతుందట. అందుకే చెప్పే ముందు మనం ఆ పని చేస్తే అందులో ఉన్న సాధక బాధలు అర్థమవుతాయి. అప్పుడే దాన్ని సులువుగా ఇతరులకు వివరించగలుగుతాం అని పేర్కొంటోంది. ఇంతకీ విషయం ఏమిటంటే..మొన్నామధ్య ఈ అమ్మడు 'కాబిల్' చిత్రంలో అంధురాలుగా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఆ సినిమాకు ముందే ఈ కథానాయిక తన కళ్లను డొనేట్ చేసింది. ఈమె మాత్రమే కాదు...తన కుటుంబ సభ్యులంతా తమ నేత్రాలను, ఇతర అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. ఇప్పుడు అవయవదానంపై ప్రత్యేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నడుం బిగించింది. అలా ముందుకు రావాలని కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలసి ప్రతిజ్ఞలు చేయిస్తూ అవయవదానంపై ఉన్న అపోహలను తొలగిస్తుంచే ప్రయత్నం చేస్తుంది. యామి చేస్తున్న ఈ పనిని గొప్పగానే అభివర్ణించాలి మరి.





పెరటిలో మొక్కై.. దోమలకు మందై..

వర్షాకాలం వచ్చేసింది.. ఎక్కడ చూసినా బురద, మురుగు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా ఉత్పత్తి అవుతుంటాయి. దోమకాటు నుంచి బయటపడేందుకు మనం అనేక పద్ధతులను అనుసరిస్తుంటాం. వాటిల్లో ముఖ్యమైనవి జెట్ కాయిల్స్, మస్కిటో రిఫిల్స్, హెర్బల్, అండ్ స్కిన్ లోషన్స్.. తదితర కెమికల్స్‌తో తయారైన నిరోధకాలను వాడుతుంటాం. వాటివల్ల ఎంతో కొంత చెడు ప్రభావం మన ఆరోగ్యంపై పడుతుంది. వాటి నుంచి బయటపడేందుకు సహజసిద్ధమైన పద్ధతులు అవలంబించాలని ఉన్నా అవేంటో తెలియక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. మొక్కల్లో కొన్నిరకాలు దోమలను నిరోధిస్తాయనే విషయం చాలామందికి తెలియదు. మరి ఏ మొక్కలు ఆ రకంగా పనిచేస్తాయి ? ఏ సీజన్‌లో ఎలాంటి మొక్కలు దోమల నిరోధకాలుగా పనిచేస్తాయి ? లాంటి విషయాలు ఈ వారం 'నివాసం'లో..!

సహజంగా వర్షాకాలంలో ఆరుబయట వ్యర్థాలు, శిథిలాల్లో ఉండే దోమలు విసుగును కలిగిస్తాయి. దోమ కుట్టటం వలన విషజ్వరాలు, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. దోమలను నిరోధించేందుకు అనేక క్రిమిసంహారకాలు ఉపయోగిస్తుంటారు. కొంతమందికి ఇవి పడక శ్వాస, చర్మం, గొంతు సంబంధిత సమస్యలు వస్తాయి. దోమలను నియంత్రించడానికి రసాయనాలను ఉపయోగిస్తే ఆరోగ్యం, పర్యావరణం మీద చెడుప్రభావం కలుగుతుంది. సహజ మార్గం ద్వారా దోమలను నియంత్రించవచ్చు. మీ పెరటిలో కొన్ని దోమ వికర్షక మొక్కలను పెంచడం ద్వారా పై సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. ఈ మొక్కలు దోమలను దూరంగా ఉంచడానికి, మీ పెరడు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడతాయి. దోమలను నియంత్రించ డానికి ఇంట్లో ఉండాల్సిన కొన్ని మొక్కల గురించి తెలుసుకుందాం.

బంతి మొక్కలు



బంతిపూలు అనేక కీటకాలు, జంతువులు ఇష్టపడని వాసనతో ఉంటుంది. బంతి మొక్క మూడు అడుగుల ఆరు అంగుళాల వరకూ పెరుగుతుంది. బంతిలో ఆఫ్రికన్, ఫ్రెంచ్ అనే రెండు రకాలున్నాయి. ఈ రెండూ దోమల నివారిణిగా పనిచేస్తాయి. కూరగాయల మొక్కల సమీపంలో బంతి మొక్కలను వేస్తే అఫిడ్స్, ఇతర కీటకాలు దూరంగా పోతాయి. బంతిపువ్వు పసుపు, ముదురు నారింజ, ఎరుపు మొదలైన రంగులలో పూస్తుంది. బంతి మొక్క పెరుగుదలకు ఎండ అవసరం ఉంటుంది. దోమల నియంత్రణకు పెరడు, వాకిలి కుండలు, తోటలలో బంతి మొక్కలను పెంచుకోవచ్చు.



తులసి మొక్క

ఆకులు నలపకుండానే మంచి వాసన వచ్చే మూలికలలో తులసి ఒకటి. పెరటిలో తులసి మొక్కను పెంచడం ద్వారా దోమలను నియంత్రించవచ్చు. . దోమలు దగ్గరకు రాకుండా తులసి ఆకులను పేస్ట్ చేసి చర్మానికి రాసుకోవచ్చు. తులసిని ఆహారంలో వాసన కోసం వాడతారు. దోమలను నియంత్రించ టానికి సిన్నమోన్ తులసి, నిమ్మ తులసి, పెరువియన్ తులసి వంటివి బలమైన వాసన అందిస్తాయి. వీటిని పెరటిలో పెంచుకోవడం ఉత్తమం.



తైలము గడ్డి


ఇది ప్రతి సంవత్సరం రెండు మీటర్ల పొడవు పెరుగుతుంది. అలాగే లావెండర్ రంగు పువ్వులు పూస్తాయి. ఈ తైలము గడ్డి ఆయిల్‌ని కొవ్వొత్తులు, పరిమళ ద్రవ్యాలు, లాంతర్లు, ఇతర హెర్బల్ ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తారు. దోమల వల్ల వచ్చే డెంగ్యూ జ్వరం నివారణకు తైలము గడ్డి సహాయపడుతుంది. కొవ్వొత్తులు, లాంతర్లలో క్రిమిసంహారిక తైలము పోయడం ద్వారా దోమలను నియంత్రించవచ్చు. తైలము గడ్డిలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. తైలము ఆయిల్ చర్మానికి రక్షణని ఇస్తుంది. ఇది సురక్షితం. ఏ కాలంలోనైనా రాసుకోవచ్చు. దీనివల్ల ఎటువంటి నష్టం వాటిల్లదు.

రోజ్‌మేరీ

రోజ్‌మేరీ మూలిక నూనె ఒక సహజమైన దోమల నివారిణిగా వ్యవహరిస్తుంది. రోజ్‌మేరీ మొక్క నాలుగు నుంచి ఐదడుగుల వరకూ పొడవు పెరుగుతుంది. అలాగే వీటికి నీలం రంగు పువ్వులు పూస్తాయి. రోజ్‌మేరీ మొక్క వెచ్చని వాతావరణంలో త్వరగా ఎదుగుతుంది. శీతాకాలంలో ఈ మొక్క తట్టుకోవడానికి వెచ్చని నివాసం ఏర్పాటు చేయాలి. కాబట్టి ఒక కుండలో రోజ్‌మేరీని ఉంచడం ద్వారా శీతాకాలంలో ఇంట్లో పెంచుకునే అవకాశం ఉంటుంది. రోజ్‌మేరీని వంటలలో మసాలా కోసం వాడతారు. వెచ్చని నెలల్లో దోమలను నియంత్రించటానికి పెరటిలో రోజ్‌మేరీ మొక్క ఉంటే చాలు. అరకప్పు ఆలీవ్ ఆయిల్‌లో నాలుగు చుక్కల రోజ్‌మేరీ సుగంధ తైలం కలిపి చల్లని, పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి. దానిని అవసరమైనపుడు ఉపయోగించాలి.



నిమ్మ ఔషధతైలం



నిమ్మ ఔషధతైలం దోమలను దగ్గరకు రాకుండా చేస్తుంది. నిమ్మ ఔషధతైలం మొక్క వేగంగా పెరుగుతుంది. ఇది గదిలో కూడా తొందరగా ఎదుగుతుంది. నిమ్మ ఔషధతైలం ఆకుల్లో సిత్రోనేల్లాల్ మిశ్రమాలు సమృద్ధిగా ఉంటాయి. సిత్రోనేల్లాల్ మిశ్రమాన్ని దోమల నివారిణిలో ఉపయోగిస్తారు. 38 శాతం సిత్రోనేల్లాల్ కలిగిన అనేక రకాల నిమ్మ ఔషధతైలం మొక్కలు ఉన్నాయి. దోమల నియంత్రణకు పెరటిలో నిమ్మ ఔషధతైలం మొక్కను పెంచడం ద్వారా దోమలు దగ్గరకు రాకుండా చేసుకోవచ్చు. అంతే కాకుండా నిమ్మ ఔషధతైలం మొక్క ఆకుల చూర్ణాన్ని రాత్రిపూట పడుకునే ముందు చర్మం పై క్రీమ్‌లాగా రాసుకోవచ్చు.

వేప మొక్క



వేప మొక్క బలమైన దోమల నివారిణి. వేపమొక్క క్రిమి వికర్షణ లక్షణాలను కలిగి ఉంటుంది. మార్కెట్‌లో అనేక వేప ఆధారిత దోమ నిరోధకాలు, బామ్స్ అందుబాటులో ఉన్నాయి. దోమలను నియంత్రించడానికి, కేవలం పెరటిలో వేప మొక్కను వేయవచ్చు. వేప ఆకులను మండించటడం, కిరోసిన్ దీపాలు లేదా క్రిమిసంహారిక తైలము మంటలకు వేప నూనెను జోడించడం ద్వారా దోమలను నివారించవచ్చు. చర్మంపై వేపనూనెను రాసుకుంటే దోమలు దూరంగా పోతాయి. వేప మొక్కలో సహజ దోమల నివారిణి లక్షణాలున్నాయి. అంతేకాకుండా మలేరియాకు ఇది మంచి ఔషధం.

కాత్నిప్



కాత్నిప్ అనేది పుదీనా కుటుంబానికి చెందిన ఒక మూలిక లక్షణాలున్న మొక్క. దీనిని ఇటీవలే దోమల నివారిణిగా ప్రకటించారు. తాజా అధ్యయనం ప్రకారం.. ఇది DEETతో పోలిస్తే పది రెట్లు ఎక్కువ సమర్థవంతంగా పనిచేస్తుంది. ఈ మొక్క ఎండ లేదా పాక్షిక నీడ ప్రాంతంలో నాటితే మూడడుగుల ఎత్తు పెరిగే శాశ్వత వృక్షం. ఈ మొక్కకు తెలుపు లేదా లావెందర్ పుష్పాలు పూస్తాయి. దోమలు, ఇతర కీటకాలను నియంత్రించడానికి, పెరడు లేదా డెక్ సమీపంలో వీటిని పెంచాలి. పిల్లులకు ఈ వాసన అంటే చాలా ఇష్టం. అందువల్ల ఈ మొక్క చుట్టూ కంచె వేయాలి. దీనిని దోమలను నియంత్రించడానికి అనేక రూపాల్లో ఉపయోగించవచ్చు. తాజా ఆకుల చూర్ణం లేదా చర్మంపై ద్రవ రూపంలో ఉపయోగించవచ్చు.

లావెండర్ మొక్క

లావెండర్ మొక్కను అతి తక్కువ రక్షణతో సులభంగా పెంచవచ్చు. ఇది నాలుగడుగుల ఎత్తు పెరుగుతుంది. అలాగే వేడి వాతావరణం అవసరం. అందుకని దీనిని ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఉచిత దోమల ద్రావణం తయారు చేయడానికి, నీటిలో కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ వేసి చర్మానికి రాసుకోవాలి. దోమలను నియంత్రించడానికి, సీటింగ్ ప్రాంతాల్లో లావెండర్ మొక్కల కుండీలను ఉంచాలి. దోమలు దగ్గరకు రాకుండా ఉండటానికి మెడ, మణికట్టు, చీలమండి వంటి ప్రాంతాల్లో లావెందర్ ఆయిల్ రాసుకోవచ్చు.

అగేరతుం

అగేరతుం మొక్క మరొక దోమల నివారిణి. ఈ మొక్కకు కౌమరిన్ సృష్టించే లేత నీలం, తెల్లటి పువ్వులు పూస్తాయి. ఇవి వెదజల్లే భయంకరమైన వాసనకు దోమలు దరిచేరవు. కౌమరిన్‌ను సాధారణంగా కమర్షియల్స్ దోమల నిరోధకాలు, పర్ఫ్యూమ్ పరిశ్రమలో దీనిని ఉపయోగిస్తారు. దీనిని చర్మం మీద రుద్దకూడదు. అగేరతుం వేసవి అంతా లేదా పాక్షిక సూర్యుడు ఉన్న ప్రదేశంలో పెరుగుతుంది.

హార్స్ మింట్

ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం లేని శాశ్వత వృక్షం హార్స్ మింట్. దీని వాసన క్రిమిసంహారిక తైలంలాంటిది. ఇది వేడి వాతావరణం, ఇసుక నేలల్లో బాగా పెరుగుతుంది. కాబట్టి దీన్ని ఇంట్లో పెంచుకోవచ్చు. ఈ మొక్కకు గులాబీరంగు పూలు పూస్తాయి. హార్స్ మెంట్‌లో సహజ శిలీంద్ర నిర్మూలన, బ్యాక్టీరియా లక్షణాలు, క్రియాశీల పదార్థాలు ఉంటాయి. దీనిని ఫ్లూ చికిత్సకు కూడా ఉపయోగిస్తారు.

- సేకరణ : త్రిభువన్ ఆకుల




పొడుపు కథ

ఆకాశన అప్పన్న..
నేలకుప్పన్న బోడినాగన్న..
పిండి పిసకన్న..

జోక్స్ :

టీచర్ : బంటీ..! నీకు మీ అమ్మ పది రూపాయలిచ్చి ? అందులో సగం నీ చెల్లికి ఇవ్వమంటే ఎంతిస్తావ్
బంటి : రెండు రూపాయలు ఇస్తాను టీచర్..
టీచర్ : ఏరా నీకు లెక్కలు రావా..?
బంటి : నాక్కాదు టీచర్ మా చెల్లికే రావు..!
టీచర్ : ఆ..!!??



జతపరచండి!


పిల్లలూ..! పైనున్న చిత్రంలోని బొమ్మలను వాటి ఎదురుగా ఉన్న నీడలతో జతచేయండి!




అదనపు ఉప్పు ప్రమాదం

మామూలుగా మనం ఉప్పును కూరల్లో రుచికోసం వేసుకుంటాం. దీన్నే సోడియం క్లోరైడ్ అంటాం. మన బరువులో కేజీకి మూడు గ్రాముల కన్నా ఎక్కువ మొత్తంలో ఉప్పు వాడితే అది మన దేహానికి అత్యంత హాని కలుగజేస్తుంది. ప్రాణాపాయం కూడా. ఉప్పును అంతకు మించి వాడితే దేహంలో జీవ కణాల వెలుపల ప్రవహించే రక్తంలో కలుస్తుంది. ఆ ఉప్పుకణాల లోపల నుంచి నీటిని పీల్చుకుంటుంది. ద్రవాభిసరణం(ఆస్మాసిస్)తో కూడిన ఈ ప్రక్రియ జీవకణాలకు ఇరువైపులా ఉండే పొరల మధ్య ఉప్పు సాంద్రత సమానంగా లేనప్పుడు జరుగుతుంది. కణ కవచాలు ఉప్పును కణాలలోకి చొరబడటానికి వీలు కల్పించవు. దీంతో ఉప్పు ఎక్కువై రక్తప్రవాహాన్ని పలుచబరచడానికి జీవ కణాలలోని నీటిని పీల్చుకోవాల్సి వస్తుంది. ఆ విధంగా తేమను కోల్పోయిన జీవకణాలు తమ సామర్థ్యాన్ని కోల్పోతాయి. దీంతో దేహం పనిచేయడం మానేసి, ఆ వ్యక్తి ప్రాణాలకే హాని సంభవిస్తుంది. ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండటానికి ఆ వ్యక్తి తినే ఆహార పదార్థాల్లో వేసుకునే ఉప్పు సరిపోతుంది. అలాకాకుండా.. శరీర బరువును బట్టి 50 నుంచి 300 గ్రాముల ఉప్పును అదనంగా తీసుకునే వ్యక్తులకు మాత్రం ఉప్పు ప్రాణహాని కలిగిస్తుంది. ★





నాదల్ నెంబర్ 1



సిన్సినాటి టోర్నీకి ఫెదరర్ దూరం

స్విస్ స్టార్ టెన్నిస్ ఆటగాడు రోజర్ ఫెదరర్ వెన్నెముక నొప్పి కారణంగా సిన్సినాటి ఓపెన్ నుంచి దూరం అయ్యాడు. దీంతో వచ్చే వారం ప్రకటించే ఏటీపి ర్యాంకింగ్స్‌లో స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ నెంబర్ వన్ స్థానాన్ని అధిష్టించనున్నాడు. తాజాగా మాంట్రియల్ టోర్నీ ఫైనల్‌లో జ్వెరెవా(జర్మనీ) చేతిలో ఫెదరర్ పరాజయం చెందిన విషయం తెల్సిందే. ఈ నెలలోనే ప్రారంభమయ్యే యూఎస్ ఓపెన్‌కు ఈ టోర్నీని ఫెదరర్ సన్నాహకంగా ఉపయోగించుకుంటాడని అందరూ భావించారు. నన్ను క్షమించండి.. ఈ టోర్నీలో ఎప్పుడూ పూర్తిగా ఎంజాయ్ చేసే వాడ్ని ఈ సారి ఆడలేకపోతు న్నానంటూ ఫెదరర్ ప్రకటించాడు. ఫెదరర్ నిష్క్రమణతో ఈ నెల 21న ప్రకటించే ఏటీపి ర్యాంకుల్లో నెం:1 స్థానాన్ని నాదల్ అధిష్టించనున్నాడు. 2014 జూలై ఆరో తేదీ తర్వాత మూడేళ్ల తర్వాత తిరిగి నెం:1ను పొందనున్నాడు.

రామ్‌కుమార్ అదుర్స్



తొలిసారి సిన్సిసినాటి రెండో రౌండ్‌కు

ఒహియో(అమెరికా) : భారత రైజింగ్ టెన్నిస్ స్టార్ రామ్‌కుమార్ రామనాథన్ సిన్సిసినాటి మాస్టర్స్ టోర్నీలో అదిరే ఆరంభాన్నిచ్చాడు. ప్రపంచ 180 ర్యాంకర్ రామ్ తొలి రౌండ్ పోరులో 21 ఏళ్ల అమెరికా క్వాలిఫైర్ క్రిస్టోఫర్ ఇంబాక్స్‌పై హోరాహోరిగా తలపడి విజయ దుందుభి మోగించాడు.2 గంటల పాటు సాగిన మ్యాచ్‌లో 6-7, 6-1,6-4తో పైచేయిగా నిలిచి రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. తొలి సెట్‌ను టై బ్రేకర్‌లో కోల్పోయిన రామ్ ఆ తర్వాత వరుసగా రెండు సెట్లలో ప్రత్యర్థిపై ఎదురుదాడితో విజేతగా నిలిచాడు. ఏటిపీ-1000 టోర్నీలో తొలి రౌండ్‌లో విజయం సాధించడం ఇదే ప్రథమం.అనుకోని రీతిలో మెయిన్ డ్రాలో రామ్‌నాథన్ ప్రవేశించాడు. ఫ్రాన్స్‌కు చెందిన గాలె మోనిఫిల్స్ అనారోగ్యంతో టోర్నీ నుంచి వైదొలగడంతో సోమవారం నాడే రామ్‌కు నేరుగా ప్రవేశార్హత లభించింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న రామ్‌కుమార్ రెండో రౌండ్‌లో డోనాల్డ్సన్ లేదా, రోబర్టో బటిస్టా అగట్‌లతో తలపడే అవకాశం ఉంది.ఈ టోర్నీలో సింగిల్స్‌లో తలపడుతున్న ఏకైన భారత టెన్నిస్ ఆటగాడు రామ్‌నాథన్ కావడం గమనార్హం.

ఐసిసి ర్యాంకుల్లో రాహుల్, శిఖర్ ముందుకు



దుబాయ్ : శ్రీలంకపై 3-0 సిరీస్ సాధనలో టీమిండియా తర పున సత్తా చాటిన ఓపెనర్లు కెఎల్ రాహుల్, శిఖర్ ధావన్ ఐసిసి టెస్ట్ ర్యాంకుల్లో తొలిసారి ఉన్నతంగా నిలిచా రు. వరుసగా ఏడో అర్ధ సెంచరీలతో ప్రపంచ రికార్డును సమం చేసిన రాహుల్ టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. అనుహ్యంగా తొమ్మిదో ర్యాంకుతో తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు.ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ ధావన్ సిరీస్‌లో 3 టెస్టుల్లో రెండు సెంచరీలతో టాప్ స్కోరర్‌గా 358 పరుగులను సాధించి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌ను వశం చేసుకున్న విషయం తెల్సిందే. దీంతో ఏకంగా పది స్థానాలు పైకి ఎగబాకి 28 ర్యాంకులో నిలిచాడు. ఈ స్థాయికి చేరుకోవడం గబ్బర్‌కు ఇదే ప్రథమం. మరో ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్య ఓ అర్ధసెంచరీ, సెంచరీతో 45 స్థానాలు పైకి ఎగిసి 68వ ర్యాంకుకు చేరుకున్నాడు. శ్రీలంకతో పల్లెకలె టెస్ట్‌లో సస్పెన్షన్ వేటుకు గురైన జడేజా ఇటీవల సాధించిన ఆల్‌రౌండర్ నెం:1 స్థానాన్ని కోల్పోయాడు. ఈ స్థానాన్ని మళ్లీ బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ చేజిక్కుంచుకున్నాడు.

టోక్యో మస్కట్‌కు పోటెత్తిన దరఖాస్తులు


2,042 మంది ప్రతిపాదనలు అందజేత

జపాన్ : టోక్యో-2020 ఒలింపిక్స్ మస్కట్ డిజైన్ ఎంపిక కోసం నిర్వాహకులు దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో అనుహ్యంగా భారీగా 2,042 మంది దరఖాస్తు దారుల తమ ప్రతిపాదనలు పరిగణనలోకి తీసుకోవాలని పోటెత్తారు. ప్రతిపాదనల్లో 20 ఏళ్ల లోపు వారు సగం వరకు దరఖాస్తు చేసుకున్నట్లు అంచనా. వ్యక్తిగతంగా 1,774 మంది దరఖాస్తులను సమర్పించగా, 268 మంది గ్రూప్ దరఖాస్తులను దాఖలు చేశారు. పెద్ద ఎత్తున స్పందన రావడంపై నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నెల 22 నుంచి దరఖాస్తుల పరిశీలన చేస్తారు. దీనిపై ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకు డిసెంబర్ 11 నుంచి జనవరి 19 వరకు ఓటింగ్ నిర్వహించి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మస్కట్‌ను అధికారంగా ప్రకటించనున్నారు.



భారత్ ఎ ఓటమి

235 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా జయభేరి



జూనియర్ దాలా


ప్రిటోరియా : సొంతగడ్డపై భారత్ ఎతో జరుగుతున్న తొలి అనధికార టెస్ట్‌లో దక్షిణాఫ్రికా ఎ జట్టు 235 పరుగుల తేడాతో ఘనవిజయాన్ని సాధించింది. 447 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన భారత్ ఎ జట్టు 211కు కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో అంకిత్ బాన్వే 46, ఇషన్ కిషన్ 39 పరుగుల చేసిన భారత్ ఓటమిని తప్పించలేకపోయారు. దక్షిణాఫ్రికా బౌలర్ జూనియర్ దాలా తన మాయాజాలంతో 5/36తో రాణించడంతో చివరి రోజే భారత్ పతనాన్ని శాసించాడు. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 346 పరుగులు చేయగా, టీమిండియా 120కే కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో సఫారీ జట్టు 220/ 5 వద్ద డిక్లేర్డ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా ఓపెనర్ స్టీఫెన్ కుక్ 120 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 32 పరుగుల చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించనందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సాధించాడు. ఇరుజట్ల మధ్య చివరది రెండోదైన టెస్ట్ ఈ నెల 19 నుంచి ప్రిటోరియా వేదికగా జరగనుంది.

పుణేరికి భారీ విజయం

అహ్మదాబాద్ : ప్రొ కబడ్డీ(పికెఎల్) ఐదో సీజన్‌లో పుణేరి పల్టన్ భారీ విజయాన్ని నమోదు చేసింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఇంటర్ జోనల్ పోరు సాగింది. ఎ జోన్ జట్టు బి జోన్ జట్లతో పోరును ఘనంగా ప్రారంభించారు. పుణేరి 34-17తో వారియర్స్‌ను మట్టి కరిపించింది. తొలి అర్ధబాగం ముగిసేట ప్పటికే పుణేరి జట్టు బెంగాల్‌పై 17-10 ముందంజ వేసింది. రెండో అర్ధభాగంలోను పుణేరి ఆటగాళ్లు తమ అస్త్రాలకు పదును పెట్టి, రైడ్ , టాకిల్ పాయింట్లతో దుమ్మురేపారు. బెంగాల్ జట్టును రెండు సార్లు ఆలౌట్ చేశారు. దీంతో ఏకపక్షంగా తొలి భారీ విజయాన్ని నమోదు చేసింది. రైడ్ పాయింట్లు 15, టాకిల్ 10, ఆలౌట్ 4, ఎక్స్‌ట్రా పాయింట్ల ఐదుతో జట్టు సత్తా చాటింది. బెంగాల్ జట్టులో రణ్ సింగ్ ఒక్కడే 7పాయింట్లుతో జట్టుకు మంచి ఆరంభాన్నిచ్చాడు.

గుజరాత్‌కు హ్యాట్రిక్


ఐదో సీజన్‌లో కొత్త జట్టు గుజరాత్ హ్యాట్రిక్ విజయంతో సత్తా చాటింది. మంగళవారం నాటి రెండో మ్యాచ్‌లో గుజరాత్ బెంగళూరుపై 27-24తో జయభేరి మోగించింది. తొలి అర్ధ భాగంలో బుల్స్



జెయింట్స్‌పై 14-9తో ముందంజ వేసింది. రెండో అర్ధభాగంలో వేగంగా పుంజుకున్న గుజరాత్ ఒకానొక దశలో విజయం దిశగా దూసుకెళ్లింది. ఇంతలోనే బుల్స్ రైడర్లు దూకుడు పెంచారు. అనుహ్యంగా వరుస పాయింట్లతో 24-24 స్కోర్‌ను సమం చేశారు. 3 నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తున్న తరుణంలో రాజ్‌పుత్ ఓ పాయింట్‌ను ఖాతాలో చేర్చి గుజరాత్‌ను ఆధిక్యంలో నిలిపాడు.

పంద్రాగస్టు వేడుకల్లో విరాట్ సేన

క్యాండీ : శ్రీలంక పర్యటనలో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన విరాట్ సేన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించింది. చివరి టెస్ట్ గెలిచన క్యాండీలోనే బిసిసిఐ జెండా పండుగ ఏర్పాట్లను చేయగా, దీనికి టీమిండియా కెప్టెన్ విరాట్, ఇతర క్రికెటర్లు కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది తెలుపు రంగు దుస్తుల్లో వరుసగా నిలబడి జాతీయ జెండాకు వందనం చేశారు.



విరాట్, టీమిండియా ప్రధాన కోచ్ రవిశాస్త్రి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.

ఐసిడిఎస్‌ను కాపాడేందుకు పోరాటం

సిఐటియు అధ్యక్షులు హేమలత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎస్) కాపాడుకుని, బలోపేతం చేసేందుకు లబ్ధిదారుల సహకారంతో పోరాటం చేయాలని సిఐటియు అధ్యక్షురాలు కె హేమలత పిలుపునిచ్చారు. విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర విస్తృత సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని, కేంద్రం ఏటా ఐసిడిఎస్‌కు కేటాయించే నిధుల్లో కోత విధిస్తోందని హేమలత విమర్శించారు. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రయివేటు పరం చేసే యోచనలో

ఉందన్నారు. రానున్న కాలంలో అన్ని కార్మిక సంఘాల్ని ఏకం చేసి పోరాటాలు చేస్తామన్నారు. నవంబర్ 9 నుంచి 11 వరకు ఢిల్లీలో 'మహా పడావో' కార్యక్రమంలో అన్ని కార్మిక సంఘాలు కలిసి ఆందోళన చేపడతాయని తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కూడా ఆ ఆందోళనలో పాల్గొనాలన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.ఎ. గఫూర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లపై రాజకీయ వేధింపులు అరికట్టాలని, సెంటర్ల విలీనం ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్ వాడీ వర్కర్లకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు, గత 15 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దె బకాయిల బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి వచ్చే రెండు నెలలూ ఆందోళన బాట పడతామన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి. బేబిరాణి సమావేశానికి అధ్యక్షత వహించారు. యూనియన్ గౌరవాధ్యక్షులు పి. రోజా, రాష్ట్ర నాయకులు కె. వీరలక్ష్మి, ఎమ్‌సిహెచ్. సుప్రజ 13 జిల్లాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ డైరెక్టరేట్ వద్ద మహాధర్నా : ఫ్యాప్టో

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని అన్ని నగర పాలక సంస్థలు, పుర పాలక సంఘాల పాఠశాలలు, టీచర్ల సమస్యలు పరిష్కరించాలని గురువారం రాష్ట్ర మున్సిపల్ డైరెక్టరేట్ వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు ఫ్యాప్టో వెల్లడించింది. సమస్యల పరిష్కారం కోసం మొదటి దశగా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించ లేదని ఫ్యాప్టో చైర్మన్ పి బాబురెడ్డి, సెక్రటరీ జనరల్ జి హృదయరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలు తెరచి రెండు నెలలు గడిచినా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇంకా చేరలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియాన్ని బలవంతంగా రుద్దుతుండటంతో విద్యార్థులు డ్రాపవుట్స్ అవుతున్నారని తెలిపారు. పండిట్, పిఇటి పోస్టులు 872 మంజురైనా డిఎంఎ ఉత్తర్వులు లేని కారణంగా మున్సిపల్ టీచర్లకు పదోన్నతులు లేవని తెలిపారు. పిఎఫ్ సౌకర్యం లేనందున కోట్లాది రూపాయల అరియర్స్ ఏ ఖాతాలో ఉన్నాయో తెలియడం లేదని పేర్కొన్నారు. అంతర్ జిల్లాల, మున్సిపాలిటీల బదిలీలు చేపట్టాలని, అన్ని మున్సిపల్ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ టీచర్లంతా మహాధర్నాకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రత్తిపాటి X జవహర్

పోటాపోటీగా జెండా వేడుక

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పశ్చిమగోదావరి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోటాపోటీగా జరిగాయి. జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉత్సవాలకు పోటీగా కొవ్వూరులో మంత్రి జవహర్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సారి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్‌శాఖ మంత్రి జవహర్ తన నియోజకవర్గం కొవ్వూరులో జిల్లా కేంద్రంతో సమానంగా సమాంతర వేడుకలు నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ ప్రచురించిన విధంగా ఆర్‌డిఒ ఆహ్వాన పత్రికలను ముద్రించి పంపిణీ చేశారు. కొవ్వూరులోని సంస్కృత పాఠశాలలో ఈ వేడుకలను పెద్దఎత్తున నిర్వహించారు. నిబంధనల ప్రకారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జెండా ఆవిష్కరణ చేస్తే పోలీసు వందనం ఇవ్వొచ్చు. అయితే కొవ్వూరులోని సంస్కృత పాఠశాలలో ప్రత్యేకంగా మంత్రి నిర్వహించిన వేడుకల్లో జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమం మాదిరిగా పోలీసు గౌరవవందనం, లబ్దిదారులకు ప్రభుత్వ సాయం అందజేత, ఉత్తమ ఉద్యోగులను వారే ఎంపిక చేసి అవార్డులను అందజేయడం, శకటాలను ఊరేగించడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రి తన సొంత డబ్బులతో ఈ వేడుక నిర్వహించుకున్నారని అధికారులు చెబుతున్నారు.

అమరావతిలో జెండా పండగ



జాతీయ జెండాను ఎగరవేసిన స్పీకర్ కోడెల శివప్రసాద్

త్వరలోనే అసెంబ్లీ నూతన భవనాలకు శంకుస్థాపన : స్పీకర్ కోడెల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీ, రాష్ట్ర పరిపాలన కేంద్రమైన సచివాలయం ప్రాంగణాల్లో 71వ స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలో స్పీకర్ కోడెల శివప్రసాదరావు, శాసన మండలి భవనం వద్ద మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్పీకర్ కోడెల మీడియాతో మాట్లాడుతూ తర్వలోనే నూతన శాసనసభ భవనాలకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. శాసనసభ ప్రత్యేక కార్యదర్శి పివికె రామాచార్యులు, పూర్వ కార్యదర్శి కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సచివాలయం బ్లాక్ 1 ముందు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లింగరాజు పాణిగ్రాహి జాతీయ జెండాను ఆవిష్కరించి, మాట్లాడుతూ ఉద్యోగులంతా అంకితభావంతో పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

ఆర్టీసీ హౌస్‌లో..

ఎపిఎస్ ఆర్టీసి ఎండి ఎం మాలకొండయ్య ఆర్టీసి హౌస్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఆర్టీసి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అసిస్టెంట్ డైరెక్టర్ బోస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జయరావు, కోటేశ్వరావు, శశిధర్, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

కాపు కార్పొరేషన్‌లో..

కాపు కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆ కార్పొరేషన్ చైర్మన్ చలమశెట్టి రామానుజయ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా అంతా కలిసి చేసుకునే పండుగ ఆగస్టు 15 అని ఆయన పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎండి అమరేంద్రకుమార్, కార్యాలయ సిబ్బంది, అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నరశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జిఎస్టీ కార్యాలయంలో..

సెంట్రల్ జిఎస్టీ డిప్యూటీ కమిషనర్ వి రామనాథరెడ్డి విజయవాడలోని సెంట్రల్ టాక్స్ జిఎస్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వానికి రావాల్సిన ప్రతి రూపాయి ఖజానాకు జమ చేయించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని ఆయన సూచించారు. దేశాభివృద్ధికి జిఎస్టీ ఆదాయమే ప్రధానమని ఆయన పేర్కొన్నారు.

వైస్రీకన్స్ ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైనా దేశంలో ఇంకా 37 శాతం మంది పేదలున్నారని వారిని ఆదుకోవడానికి ప్రభుత్వాలతో పాటు పారిశ్రామికవేత్తలూ కలిసి రావాలని వై స్రీకన్స్ అధినేత యార్లగడ్డ రత్నకుమార్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ధరణి చిల్డ్రన్స్ హోమ్‌లోని చిన్నారుల చదువు, ఆహారం బాధ్యతలను ఆయన స్వీకరించారు. అనాథ బాలలను విజయవాడలోని వైస్రీకన్స్ కార్యాలయానికి తీసుకొచ్చి వారితో కలిసి జెండా ఎగురవేశారు. యార్లగడ్డ పిలుపు మేరకు వైస్రీకన్స్ ఉద్యోగులు కొందరు అనాథ బాలలకు ఆర్థిక సహాయం చేశారు.

భూములున్నా మళ్లీ బదలాయింపు

- ఎపిఐఐసికి కేటాయిస్తూ సర్కారు నిర్ణయం
- ఇప్పటికే వృథాగా 43 వేల ఎకరాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్(ఎపిఐఐసి) కింద ఇప్పటికే వేల ఎకరాల భూములు వృథాగా ఉన్నప్పటికీ మళ్లీ ఎపిఐఐసికి భూముల్ని బదలాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో ఇందుకు సంబంధించి ఉత్తర్వులు కూడా వెలువడనున్నాయి. ఇప్పటికే ఎపిపిఐఐసి వద్ద 43 వేల ఎకరాల భూమి వృథాగా ఉన్నా వేరే ప్రాంతంలో భూబదలాయింపులు చేయాల్సిన అవసరమేమొచ్చిందన్న విమర్శలొస్తున్నాయి. ఎపిఐఐసికి కేటాయించిన భూముల్లో కొత్త పారిశ్రామిక వాడల్ని ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇప్పటికే సేకరించిన భూముల్ని పక్కకు పెట్టి ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో తాజాగా ఎపిఐఐసికి భూముల్ని బదలాయించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తమకు అనుకూలమైన వారికి వారు కోరుకున్న ప్రాంతంలో భూమిని కట్టబెట్టేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఎపిఐఐసి దగ్గరున్న మొత్తం భూమిలో 43,231 ఎకరాలు వృథాగా పడివుంది. కడప జోన్‌లో 7994.58 ఎకరాలు, కర్నూలు జోన్‌లో 7728 ఎకరాలు ఇంత వరకూ ఎటువంటి పరిశ్రమలకూ కేటాయించలేదు. కేటాయింపులు చేయని భూముల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. వృథాగా ఉన్న భూముల్లో మౌలిక సదుపాయాల కల్పన సాధ్యం కానందునే ఆ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని అధికారులు చెప్పుకొస్తున్నారు.

త్వరలో చేయనున్న బదలాయింపులివే..!

విశాఖపట్నం జిల్లా రాంబిల్లి మండలం పూడి గ్రామంలో సెజ్ కోసం 21.89 ఎకరాలను, పద్మనాభం మండలం పెంట గ్రామంలో పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ పార్క్) కోసం 200 ఎకరాలను ఎపిఐఐసికి బదలాయించాలని నిర్ణయించింది. అలాగే కృష్ణాజిల్లా జి కొండూరులో 43.50 ఎకరాలను కొన్ని షరతులతో ఉచితంగా బదలాయించేందుకు సిద్ధమయ్యింది. కృష్ణాజిల్లా వత్సవాయి మండలం భీమవరంలో 10 ఎకరాలను, చందర్లపాడు మండలం గుడిమెట్లలో 50 ఎకరాల కొండ పోరంబోకు స్థలాన్ని ఇండస్ట్రియల్ పార్క్ కోసం కేటాయించనుంది. నెల్లూరు జిల్లా నాయుడుపేట మండలం ఎల్ఎ సాగరంలో కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చదరపు గజానికి రూ.1000 వంతున కొన్ని షరతులతో ఓ యువకునికి 15 సెంట్ల భూమిని ఇవ్వాలని నిర్ణయించింది. చిత్తూరు జిల్లా వెంకటాపురంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం 98.37 ఎకరాలను ఎపిఐఐసికి బదలాయించేందుకు సిద్ధమయ్యింది. ఈ బదలాయింపు పూర్తయిన వెంటనే టెండర్ల ద్వారా పరిశ్రమలకు భూమిని కేటాయించాన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

జోన్ల వారీగా ఖాళీగా ఉన్న భూములు

క్ర. సం	జోన్	ప్లాట్ల సంఖ్య	ఖాళీ భూమి (ఎకరాల్లో)
1.	అనంతపురం	380	2881.13
2.	కడప	713	7994.58
3.	కాకినాడ	59	859.82
4.	కర్నూలు	12	7728.02
5.	నెల్లూరు	327	5719.85
6.	ప్రకాశం	41	4419.98
7.	ప్రత్యేక ప్రాజెక్ట్ జోన్	185	3570.47
8.	తిరుపతి	98	4605.29
9.	విజయవాడ	100	2488.31
10.	విశాఖపట్నం	134	2963.55
	మొత్తం	2049	43231.04

ఒకే కాన్పులో నలుగురు పిల్లలు

ప్రజాశక్తి - తిరువూరు (కృష్ణా)

కృష్ణాజిల్లా తిరువూరులో ఒకే కాన్పులో నలుగురు బిడ్డలకు ఓ తల్లి జన్మనిచ్చింది. ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం గ్రామానికి చెందిన మల్లిబోయిన రామకృష్ణ భార్య భావనికి ఎనిమిదో నెలకే పురిటి నొప్పులు రావడంతో తిరువూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి రెండురోజుల క్రితం తీసుకొచ్చారు. మంగళవారం ఉదయం ఐదు గంటల సమయంలో ఆపరేషన్ లేకుండానే సాధారణ కాన్పు ద్వారా నలుగురు బిడ్డలకు జన్మనిచ్చింది. పుట్టిన వారిలో ఒక మగ బిడ్డ కాగా, మిగిలిన ముగ్గురు ఆడపిల్లలు. ఎనిమిదో నెలలోనే డెలివరీ కావడంతో మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్ సలహా మేరకు శిశువులను విజయవాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అయితే ముగ్గురు ఆడపిల్లలు మరణించారు. భావని తల్లిదండ్రుల స్వగ్రామం గంపలగూడెం మండలం కనుమూరు. ఆమెకు ఇది తొలికాన్పు.

Published and Printed by Paturu Ramaiah on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governarpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Paturu Ramaiah, Ph : 2577248, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68